నేడు 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం..

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో 5 మెడికల్ కాలేజీల్లో అకడమిక్ తరగతుల ప్రారంభం.. నేడు విజయనగరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రారంభించి, వర్చువల్ విధానంలో రాజమహేంద్రవరం, ఏలూరు, నంద్యాల, మచిలీపట్నం లలో 4 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూడా విజయనగరం మెడికల్ కాలేజీ ప్రాంగణం నుంచి ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వైఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



నేడు 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం..

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మన రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఏర్పాటు కాగా, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో మరో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు.. ఇప్పటికే ఉన్న 2,185 ఎంబీబీఎస్ సీట్లకు అదనంగా మరో 2,550 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో.. మెడికల్ పీజీ సీట్ల సంఖ్య నాలుగేళ్లలో 966 నుంచి 1,767 కు పెంచిన జగనన్న ప్రభుత్వం..



రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 227, పేజీలు : 12 వెల : 6.50


ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ దాదాపు రూ. 8,480 కోట్ల వ్యయంతో
17 నూతన ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం అందులో భాగంగా..

# నేడు 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవం..

వచ్చే విద్యా సంవత్సరంలో మరో ఐదు మెడికల్ కాలేజీలు, ఆ తర్వాత ఏడాదికి మిగతా ఏడు కాలేజీలలో అకడమిక్ తరగతులు ప్రారంభించనున్న జగనన్న ప్రభుత్వం..

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏకకాలంలో 5 మెడికల్ కాలేజీల్లో అకడమిక్ తరగతుల ప్రారంభం..
నేడు విజయనగరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రారంభించి, వర్చువల్ విధానంలో రాజమహేంద్రవరం, ఏలూరు, నంద్యాల, మచిలీపట్నం లలో 4 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూడా విజయనగరం మెడికల్ కాలేజీ ప్రాంగణం నుంచి ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మన రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఏర్పాటు కాగా, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో మరో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు..
ఇప్పటికే ఉన్న 2,185 ఎంబీబీఎస్ సీట్లకు అదనంగా మరో 2,550 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో..
మెడికల్ పీజీ సీట్ల సంఖ్య నాలుగేళ్లలో 966 నుంచి 1,767 కు పెంచిన జగనన్న ప్రభుత్వం..

① గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ - విజయనగరం




② గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, రాజమహేంద్రవరం





③ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్-ఏలూరు



④ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ - మచిలీపట్నం




⑤ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ - నంద్యాల




ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండేలా వేగంగా అడుగులు ముందుకు వేస్తున్న జగనన్న ప్రభుత్వం..

వైద్య, ఆరోగ్య రంగానికి సంబంధించి సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 104 లేదా 1902

మల్టీ/సూపర్ స్పెషాలిటీ అధునాతన వైద్యసేవలను ఉచితంగా అందుబాటులోకి తెస్తూ..
ప్రతి మెడికల్ కాలేజీలో రూ. 500 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నిర్మాణాలు..

- 8.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో టీచింగ్ హాస్పిటల్ ..
- 2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో మెడికల్ కాలేజీ..
- 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హాస్టళ్లు, సిబ్బంది వసతి, క్రీడా ప్రాంగణాలు..
అత్యాధునిక సాంకేతికతతో లాబొరేటరీలు, డిజిటల్ లైబ్రరీ, సీసీ టీవీల ఏర్పాటు..

మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి

శ్రీమతి. విడదల రజిని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 15 సెప్టెంబర్ 2023 ఉదయం 10 గంటలకు విజయనగరం మెడికల్ కాలేజీని ప్రారంభించి మరో 4 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అదే ప్రాంగణం నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# దేశానికే దిక్సూచిగా వైద్య ఆరోగ్య రంగంలో ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు..



## 2024-25 లో ప్రారంభించే 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు


1 పులివెందుల


2 పాడేరు


3 మార్కాపురం


4 ఆదోని


5 మదనపల్లె

## గిరిజన ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు


1 సీతంపేట


2 పార్వతీపురం


3 రంపచోడవరం


4 బుట్టాయిగూడెం


5 దోర్నాల

## 2025-26 లో ప్రారంభించే 7 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు


1 పార్వతీపురం


2 నర్సీపట్నం


3 పాలకొల్లు


4 అమలాపురం


5 బాపట్ల


6 పిడుగురాళ్ల


7 పెనుకొండ

## 3 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు



1 శ్రీపద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్, తిరుపతి


2 మానసిక ఆరోగ్య కేంద్రం, కడప


3 కిడ్నీ రీసెర్చ్ సెంటర్, పలాస

## వైద్య రంగంలో కేవలం సంస్కరణలపై ఈ 50 నెలల్లో జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం..

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|
| డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 46,12,892 | 9,194 |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 19,74,040 | 1,190 |
| డా. వైఎస్సార్ కంటి వెలుగు | 1,13,35,651 | 127 |
| 104 సర్వీసులు | 2,84,81,484 | 619 |
| 108 సర్వీసులు | 35,50,644 | 589 |
| తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ | 3,27,289 | 71 |
| "నాడు-నేడు" లో భాగంగా (అంచనా వ్యయాలు) 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం | | 8,480 |
| ఇప్పటికే ఉన్న 11 మెడికల్ కళాశాలల ఆధునికీకరణకు | | 3,820 |
| మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం (సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయగూడెం, దోర్నాల, కడప) | | 518 |
| డా. వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ (భవన నిర్మాణం, మరమ్మతులకు) | | 1,692 |
| సి.హెచ్.సీలు, ఏరియా ఆసుపత్రుల నిర్మాణం, అభివృద్ధి పనులు | | 1,223 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక (దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు) | 52,426 | 1,415 |
| పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ | | 80 |
| కరోనా సమయంలో ఆస్పత్రుల్లో ఆక్సిజన్ సౌకర్యాలు | | 426 |
| అంగన్‌వాడీలలో గ్రోత్ మోనిటరింగ్ పరికరాలు | | 44 |

**మొత్తం వ్యయం దాదాపు రూ. 29,488 కోట్లు**

## వైద్య ఆరోగ్య రంగంలో జగనన్న ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు..

### డా॥వైఎస్సార్ ఆరోగ్యశ్రీ & ఆరోగ్య ఆసరా

- "డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ" పథకం ద్వారా క్యాన్సర్ తో సహా 3,257 వైద్య ప్రక్రియలకు ఉచితంగా చికిత్సలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం... గతంలో ఇవి కేవలం 1,059 ప్రక్రియలకే పరిమితం..
- వైద్యం ఖర్చు రూ.1,000 దాటిన అన్ని చికిత్సలకు వర్తింపు.. ఆదాయ పరిమితిని 5 లక్షలకు పెంచడంతో రాష్ట్రంలోని దాదాపు 90 శాతం కుటుంబాలు ఇప్పటికే ఆరోగ్యశ్రీ పరిధిలో..
- అన్ని రకాల కాన్సర్ చికిత్సలు, పుట్టుకతో వినికిడి లోపం ఉన్న చిన్నారులకు ఉచితంగా రెండు చెవులకూ కాక్లియర్ పరికరాలు వంటి అనేక సేవలు ఆరోగ్యశ్రీ ద్వారా..
- ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న రోగి పూర్తిగా కోలుకొని తిరిగి పనుల్లోకి వెళ్లే వరకు వారి జీవనోపాధికి ఎలాంటి లోటు లేకుండా రోజుకు రూ. 225 చొప్పున నెలకు రూ. 5,000 వరకు.. డాక్టర్ల సూచన మేరకు ఎన్నిరోజులైనా "వైఎస్సార్ ఆరోగ్య ఆసరా" భృతి..

### 104, 108, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు

- ఆపత్కాలంలో ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేలా 1,704 వాహనాలు 104, 108 సేవల కోసం కొనుగోలు.. తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్‌తో కలిపి 2,204 వైద్య వాహనాలు అందుబాటులో..

### WHO/GMP ప్రమాణాలు కలిగిన మందులు

- అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో WHO/GMP ప్రమాణాలు కలిగిన 562 మందులు అందుబాటులో ఉండేలా చర్యలు..

### ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం - ప్రివెంటివ్ కేర్‌లో నూతన అధ్యాయం

- గతంలోలా వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మీ ఊరిలోనే ఉచిత వైద్యం అందించేలా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం.. ప్రతి మండలానికి ఒక పీహెచ్ సీ, ప్రతి పీహెచ్ సీలో ఇద్దరు డాక్టర్లు ఒక 104 వాహనంతో అనుసంధానం..
- ఒక డాక్టర్ పీహెచ్‌సీలో ఉంటే మరో డాక్టర్ తనకు కేటాయించిన గ్రామాల్లో డా॥ వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌తో అనుసంధానం చేసుకుని వైద్యసేవలు అందిస్తారు..

### వైద్య సిబ్బంది నియామకం

- వైద్య ఆరోగ్య శాఖలో ఏ ఒక్క పోస్టూ ఖాళీగా ఉండకూడదనే లక్ష్యంతో యుద్ధ ప్రాతిపదికన ఖాళీల భర్తీ.. ఇప్పటి వరకు 53,126 మంది వైద్య సిబ్బంది నియామకం.. ఎప్పటికప్పుడు ఖాళీలను భర్తీ చేసేందుకు మెడికల్ రిక్రూట్ మెంట్ బోర్డు ఏర్పాటు..
- జాతీయస్థాయిలో 61 శాతం స్పెషలిస్ట్ డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉంటే మన రాష్ట్రంలో అది కేవలం 3.96% మాత్రమే.. జాతీయస్థాయిలో నర్సుల పోస్టులు 27 శాతం భర్తీ కాకుండా వదిలేస్తే.. మన రాష్ట్రంలో 100% పోస్టుల భర్తీ..

### "నాడు - నేడు" (ఆసుపత్రులు)

- రూ. 16,852 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు సమూలంగా మార్చి, పేదవాడికి కూడా ఆధునిక వైద్య సేవలు..
- ఇప్పటికే ఉన్న 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో - రూ. 3,820 కోట్ల వ్యయంతో NABH & NMC మార్గదర్శకాలకనుగుణంగా అప్‌గ్రేడ్.. అందుబాటులో అత్యాధునిక వైద్య పరికరాలు.. రూ. 756 కోట్లతో వివిధ మల్టీ స్పెషాలిటీ కోర్సుల్లో 630 పీజీ సీట్లు పెంపు..

### వైఎస్సార్ పెన్షన్ కానుక (దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు)

- దీర్ఘకాలిక రోగులకు వ్యాధి తీవ్రతను బట్టి రూ.3,000 నుండి రూ.10 వేల వరకు పెన్షన్లు.. నెలనెలా మొదటి తారీఖున వారి గడప వద్దనే..

### డా.వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ & అర్బన్ హెల్త్ క్లినిక్స్

- 2,500 మంది జనాభాకు ఒకటి చొప్పున రాష్ట్రంలో మొత్తం 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్ లు.. 24 గంటలూ అందుబాటులో ఏఎన్ఎం, ఆశా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్.. 12 రకాల వైద్య సేవలు, 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులు అందుబాటులో.. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేసే సెంటర్స్ గా డా. వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్..
- పట్టణ ప్రాంతాల్లో 542 అర్బన్ పీహెచ్ సీలు..

### ప్రతి ITDA పరిధిలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

- గిరిజనుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రతి ITDA పరిధిలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉండేలా రూ. 246.30 కోట్లతో సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయిగూడెం, దోర్నాలలో 5 గిరిజన మల్టీ స్పెషాలిటీ హాస్పిటళ్ల నిర్మాణం..

### పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ & కడపలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

- ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం పలాసలో రూ. 80 కోట్లతో 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్ల నిర్మాణం దిశగా వేగంగా అడుగులు..
- రూ. 272 కోట్లతో కడపలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, క్యాన్సర్ ఆసుపత్రి, మానసిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం దిశగా వేగంగా అడుగులు..

### క్రిటికల్ కేర్

- హృద్రోగ బాధితుల కోసం విశాఖపట్నం, గుంటూరు, కర్నూలులో 3 వైద్య హబ్ ల ఏర్పాటు.. వచ్చే ఏడాది నుంచి 177 సి హెచ్ సీలు, ఏరియా ఆసుపత్రుల్లో హృద్రోగ బాధితులకు వైద్య సేవలు..
- గుంటూరు, కర్నూలు, విశాఖపట్నం, కడప, కాకినాడ, అనంతపురంలో 6 క్యాన్సర్ కేర్ సెంటర్లు ఏర్పాటు దిశగా అడుగులు..

**శ్రీమతి. విడదల రజిని,** వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 227, పేజీలు : 12 వెల : 6.50



రాష్ట్రవ్యాప్తంగా 'బాబుతో నేను' రిలే నిరాహార దీక్షలు 7లో

కంపించిన టాలీవుడ్: మళ్లీ డ్రగ్స్ ప్రకంపనలు 9లో




## 'అంగళ్లు' ఘటనలో బాబు ముందస్తు బెయిల్ పిటిషన్

# 20వ తేదీకి వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబుపై అంగళ్లు ఘటనలో నమోదైన కేసులో బెయిల్ కోరుతూ ఆయన దాఖలు హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసారు.ఈ పిటిషన్‌పై విచారణను హైకోర్టు ఈ నెల 20వ తేదికి వాయిదా వేసింది.కేసు విచారణ నాటి పోలీసులు పూర్తి వివరాలతో హాజరు కావాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది.నీటి ప్రాజెక్టుల సందర్శనకు వెళ్తున్న సమయంలో అంగళ్లు వద్ద తెలుగుదేశం పార్టీ, వైకాంగ్రెస్ పార్టీ వర్గాల మధ్య ఘర్షణ జరిగింది, అధికార పార్టీ కార్యకర్తలు తమపై రాళ్లు విసిరారని చంద్రబాబు పిటిషన్ వేసారు,తన సెక్యూరిటీ సిబ్బంది కాపాడారని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు.

చంద్రబాబు పర్యటన సందర్భంగా అన్నమయ్య జిల్లా అంగుళ్ళులో చోటు చేసుకున్న అతి సున్నిత పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు 179 మందిపై కేసు నమోదు చేసారు. ఇప్పటికే చంద్రబాబును ఏ-1గా చేర్చారు. హత్నాయత్నంతో పాటు వివిధ సెక్షన్లు కింద అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం ముదివేడు పోలీసులు ఈ కేసులు నమోదు చేసారు.అంగళ్లు వద్ద చంద్రబాబు రెచ్చగొట్టే ప్రసంగాలు చేసి,వైకాంగ్రెస్ పార్టీపైకి తమ పార్టీ కార్యకర్తలను దాడికి పురికొల్పారని అధికారపార్టీ కార్యకర్తల ఆరోపణ.ఇదే సందర్భంలో వైకాంగ్రెస్ కార్యకర్తలే తమ పార్టీ నాయకుని కార్యక్రమానికి భంగం కలిగించేందుకు ఉద్దేశ పూర్వకంగా దాడి చేయించారని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు వేర్వేరు కేసులు నమోదు చేసారు.చంద్రబాబును ఏ-1గా చేర్చారు.హత్నాయత్నంతో పాటు వివిధ సెక్షన్లు కింద అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం ముదివేడు పోలీసులు ఈ కేసులు నమోదు చేసారు.ఈ కేసులో చంద్రబాబును ముందస్తు బెయిల్‌ను హైకోర్టును అభ్యర్థించారు.ఈ పిటిషన్‌ను హైకోర్టు వాయిదా వేసింది.

# కృత్రిమమేధ వృద్ధికి చర్యలు

- మొదటి దశ పాఠశాలల్లో డిసెంబరు నాటికి స్మార్ట్‌టీవీలు
- రాష్ట్రంలో473 మండలాల్లో ప్రభుత్వ బాలికలు, కో-ఎడ్యుకేషన్ కాలేజీలు అందుబాటులోకి
- అమెరికాలో ఎపికి చెందిన విద్యార్థిని కందుల జాహ్నవి మృతిపై కేంద్రానికి లేఖ
- జాహ్నవి కుటుంబానికి అండ,అమెరికన్ ఎంబసీతోను చర్చలు : సిఎం జగన్



**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో కృతిమ మేధో సంపత్తి(ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్)ని వృద్ధి చేసే దిశలో పాఠ్య ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.దీంతో పాటు విద్యార్థులకు ఇతర అత్యాధునిక భవిష్యత్తు టెక్నాలాజీపై అవగాహన పెంచాలన్నారు. అందుకు అనుగుణంగా బడిపిల్లలకు శిక్షణను ఇవ్వాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మన బడులు ఉండాలన్నారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మన పిల్లలు రాణించాలన్నారు.అమెరికాలో ఎపికి చెందిన విద్యార్థిని కందుల జాహ్నవి మృతిపై కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్‌కు లేఖ రాసినట్లు సిఎం జగన్ తెలిపారు.ఆమె కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేసారు. జాహ్నవి కుటుంబానికి సంబంధించి అమెరికన్ ఎంబసీతోను చర్చలు జరుపుతామని తెలిపారు. గురువారం సిఎం జగన్ తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు. విద్యాశాఖలో చేపడుతున్న సంస్కరణలు,అందుకు అనుగుణంగా అమలు చేస్తున్న కార్యక్రమాల ప్రగతిని ఈ సమీక్షా సమావేశంలో అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా తాము చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం విజయవంతంగా కొన సాగుతుందని ఆయనకు వివరించారు.

ప్రాథమిక విద్యలో నూటికి నూరు శాతం బడిఈడు పిల్లలున్నట్లు సిఎం జగన్‌కు అధికారులు వివరించి తెలిపరు.తాజాగా నిర్వహించిన డ్రైవ్‌లో భాగంగా ప్రతి పాఠశాల ఈడు బాలుడు/బాలిక బడిలో ఉండే విధంగా చర్యలు తీసుకున్నాయని అధికారులు తెలిపారు.అధికారులు అందించిన నివేదికలపై సిఎం జగన్ సంతృప్తిని వ్యక్తం చేసారు. సీనియర్ సెకండరీ విభాగంలో 96.94శాతం మంది బడిలో ఉండటం,హయ్యర్ సెకండరీ విభాగంలో 75శాతం వరకు విద్యార్థులు బడిలో ఉండటం మంచి పరిణామని సిఎం జగన్ అధికారులను, ఉపాధ్యాయవర్గాలను అభినందించారు.

అమ్మ ఒడి,10,12 తరగతులు పెయిల్ అయిన వారికి,రీ అడ్మిషన్,స్కిల్ సెంటర్లులో చేర్పించి వారికి ఓపెన్ పాఠశాల అడ్మిషన్, వాలంటీర్లు, గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా చేసిన ప్రచారం వల్ల సత్ఫలితాలు వచ్చాయన్న అధికారులను సిఎం జగన్ అభినందించారు.ఏ కార్యక్రమైనా పక్కా ప్రణాళికతో జరిగితే మంచి ఫలితాలుంటాయన్నారు. రాష్ట్రంలోమొత్తంగా 83,52, 738 మంది 1వ తరగతి నుంచి 12వ ≫9

# టిడిపి, జనసేన పొత్తుకు సై



గురువారం రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడుతున్న పవన్. చిత్రంలో బాలకృష్ణ, లోకేష్

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నా..

## జగన్‌కు ఇక ఆరునెలలే..

## వైఎస్సార్సీతో యుద్ధం తప్పదు..

## జనసేన అధినేత పవన్ కల్యాణ్

## చంద్రబాబుతో పవన్, బాలకృష్ణ, లోకేష్ ములాఖత్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నాలుగున్నరేళ్లుగా అరాచక పాలన చూస్తున్నామని,అందులో బాగంగా మాజీ సిఎం చంద్రబాబునాయుడుపై అక్రమంగా కేసులుపెట్టి, అన్యాయంగా రిమాండ్‌కు పంపారని, ఈ దుర్మార్గానికి నిరసనగానే నేను చంద్రబాబుకి సంఘీబావం ప్రకటించడానికే వచ్చానని జనసేనాని పవన్‌కల్యాణ్ అన్నారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌లో రిమాండ్‌లో ఉన్న టిడిపి జాతీయ అధ్యక్షులు,ఏపీ మాజీ సిఎం చంద్రబాబుతో జనసేనాని పవన్‌కల్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ములాఖత్ అనంతరం మీడియాతో పవన్‌కల్యాణ్ మాట్లాడారు.2019 ఎన్నికల్లో చంద్రబాబు,నాకు విధానాలపరంగా భిన్నమైన ఆలోచనలు ఉండబట్టే విడిగా పోటీ చేసామని,అడ్డగోలుగా రాష్ట్ర విభజన జరగడంతో అప్పుడు ఏమీ తెచ్చుకోలేకపోయామని,రాష్ట్రానికి కాంగ్రెస్‌పార్టీ కూడా న్యాయం చచలేకపోయిందని, సగటు మనిషి వేదననే నేను గతంలో మాట్లాడానన్నారు. నా విధానాలు కొందరికి ఇబ్బంది కలగవచ్చు. దక్షిణ భారతదేశంలో నేను మొదటిగా దేశానికి బలమైన నాయకుడు కావాలని మోడీకి మద్దతు తెలపానన్నారు.నా తండ్రి అస్థికలు గంగానదిలో కలిపే సమయంలో ముంబైలో బాంబుదాడి జరిగిందని, తర్వాత పార్లమెంటు భవనంపైనా బాంబు దాడి జరిగిందని, అందుకే బలమైన నాయకుడు కావాలని మోడీకి మద్దతు తెలిపానని పవన్ వివరించారు.నేను మోడీకి మద్దతు తెలిపితే కొందరు నన్ను తిట్టారు.ఆనాటి నుండి ఈనాటి వరకు మోడీ పిలిస్తేనే ఆయన వద్దకు వెళ్లాను.దేశ సమగ్రత, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మాట్లాడానని,అప్పుడు టిడిపికి మద్దతు తెలపడానికి కూడా కారణం ఎపి విభజన కష్టాల్లో ఉందని,చంద్రబాబు అనుభవాన్ని, శక్తి సామర్థ్యాలను నేను ఎప్పుడూ తక్కువ చేయలేదని,చంద్రబాబుతో గత ఎన్నికల సమయంలో నేను విభేదించింది కేవలం ప్రత్యేక హోదా విషయంలోనే. పాలసీ పరమైన విభేదాలతోనే విడిపోయాయన్నారు.

చంద్రబాబు వ్యక్తిగతాన్ని నేను ఏనాడూ విమర్శించలేదని, ఒక బ్యాంక్‌లో క్రిందస్థాయి సిబ్బంది చేసిన తప్పుకు చైర్మన్‌ను కారణం చేస్తామాని ప్రశ్నించారు.ఇలా అకారణంగా అరెస్టులు చేస్తే ఏ సిఎం కూడా ఫైళ్లపై సంతకాలు చేయరు.

గతంలో కొన్ని రాష్ట్రాల్లో పాలసీ అమలు ≫9



# కవితకు మళ్లీ ఇడి నోటీసు

## నేడు విచారణకు హాజరుకావాలని ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు14:** సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణంకేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మరోసారి నోటీసులు జారీచేశారు. సెప్టెంబర్ 15(శుక్రవారం)న విచారణకురావాల్సిందిగా ఆనోటీసుల్లో పేర్కొన్నారు. ఈ కేసులో దినేశ్ అరోరా, రామచంద్రన్ పిళ్లై,శరత్ చంద్రారెడ్డి,మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, మాగుంట రాఘవ తదితర నిందితులు ఇప్పటికే అప్రూవర్లుగా మారారు. ఈ నేపథ్యంలో ఇడి కవితకు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో కవిత విచారణ కీలకంగా మారనుంది. చల్లబడినట్లు కనిపించిన కేసు ≫9

# 'స్కిల్ స్కాం'లో చంద్రబాబే కీలకం

## ఆయన నేరాలకు అన్ని ఆధారాలు ఉన్నాయి

## చట్టంపై అవగాహనలేని పవన్: సిఐడి చీఫ్ సంజయ్

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయ ప్రయోజనాల కోసం పవన్ కల్యాణ్ చట్టం గురించి అవగాహన లేకుండా మాట్లాడుతూ సిఐడి ప్రత్యేక డిజి సంజయ్ స్పష్టం చేసారు. చంద్రబాబు అరెస్ట్‌కు పక్కా సాక్ష్యాలున్నాయి. ఆయనపై నేరం నిరూపించేందుకు స్కామ్‌లో 10 కీలకాంశాలున్నాయి. నేరానికి సంబంధించి 13చోట్ల చంద్రబాబు సంతకాలున్నాయని పునరుద్ఘాటించారు. సిఐడికి నేరాలలో సత్యశోధన చేస్తుందన్నారు. ఆధారాలు చూపిస్తుందన్నారు. తమపై రాజకీయ ప్రభావాలుండవన్నారు. నేరస్తులు తప్పించుకోలేరన్నారు.వారిపై అన్యాయంగా కేసులు నమోదు చేసారనుకుంటే న్యాయస్థానం పరంగా పోరాటం చేయవచ్చునన్నారు. ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డితో కలిసి సిఐడి ప్రత్యేక డిజి సంజయ్ గురువారం మీడియాతో మాట్లాడతూ చంద్రబాబు కేసులో అన్ని తప్పించుకోలేని అక్రమాలే ఉన్నాయన్నారు.అగ్రిమెంటుల్లో జీవో నెంబర్‌కు చాలా తేడాలున్నాయన్నారు. సీమెన్స్ కంపెనీ ట్రైనింగ్ మాడ్యుల్ డిస్కౌంట్ ఇస్తామని చెప్పారు. ఎక్కడా



డిజి సంజయ్, ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి

కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ పెడతామని చెప్పలేదన్నారు.బాబు సంతకాలు,ఆధారాలు మీడియా విడుదల చేస్తామన్నారు.

ఎఎజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కేసులో నిందితునిగా నిరూపించడానికి పక్కా సాక్ష్యాలు ఉన్నాయన్నారు.ఈ కేసు నుంచి చంద్రబాబు తప్పించుకోలేరన్నారు.తాను కేసులో పక్కా నేరస్తుడని గ్రహించినందునే కేసులో వాదించడానికి ఆయన పెద్దపెద్ద న్యాయవాదులను తీసుకుని వచ్చారన్నారు.నేరం ఎప్పటికి దాగదన్నారు.కేసులో చంద్రబాబును నేరస్తుడుగా చూపించే ఆధారాలున్నాయన్నారు.

# టిడిపితో ఇప్పటికీ బిజెపి పొత్తు లేదు..

## బిజెపి రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి



**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పొత్తులకు సంబంధించి తమ పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయమే కీలకమని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేసారు.ఇప్పటికైతే జనసేనతో తమ పార్టీ కలిసి ప్రయాణం చేస్తుందన్నారు. టిడిపితో ఎటువంటి ఎన్నికల పొత్తులేదన్నారు.గురువారం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించే కీలక నిర్ణయం ప్రకటించారు. టిడిపితో తమ పార్టీ పొత్తు కొనసాగుతుందని, తమ నిర్ణయం తక్షణం అమలులోకి వస్తుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక ప్రకటన చేసారు.తమతో పాటు బిజెపి కలిసి వస్తుందనే ఆశాభావం చేసారు.ఎన్నికల్లో తాము సిఎం జగన్‌తో యుద్ధం చేయమంటే చేస్తామన్నారు. ఎలాగైనా ఆయనను గద్దెదించుతామన్నారు. దీనిపై భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి స్పష్టతను ఇచ్చారు. తమ పార్టీ జాతీయ పార్టీ అన్నారు. కొన్ని విధి, విధానాలుంటాయన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జనసేనతో కలిసి పోరాటం చేస్తున్నామన్నారు. ఇప్పటికి ఆ పార్టీతో కలిసి నడుస్తున్నామన్నారు. టిడిపితో పొత్తుకు వెళ్తున్నట్లు ఆ పార్టీ ప్రకటించిందన్నారు.ఈ విషయంలో జనసేన పవన్ నిర్ణయం వాళ్ల ఆలోచనా విధానాల పరిధిలోనిదన్నారు. టిడిపి,జనసేనలతో బిజెపి పొత్తులో ఉంటుందనే అంశాన్ని పవన్ చెప్పలేరన్నారు. ఆయన ఒక సూచన చేసారంతే అన్నారు.రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బిజెపి రాష్ట్రంలో ఏలా వ్యవహరించాలన్నది తమ అధిష్టానం నిర్ణయమన్నారు. రాష్ట్రంలోని పరిస్దితులపై బిజెపి అధిష్టానానికి అవగాహన స్పష్టత ఉందన్నారు.చంద్రబాబును ఎటువంటి నోటీసు లేకుండా,నేరాభియోగానికి సంబంధించి సాక్ష్యాలు లేకుండా అరెస్ట్ చేయడాన్ని తమ పార్టీ నాయకత్వం ఖండిస్తుందన్నారు.ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విషయంలో ఇటువంటి వైఖరి సరికాదన్నారు.అవినీతి జరిగి ఉంటే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చునన్నారు.కక్ష సాధింపు కోసం అనవసర అభియోగాలు సరికాదన్నదే తమ పార్టీ అభిప్రాయమన్నారు.



# రుజువైన జనసేన 'ప్యాకేజి'

- ప్రభుత్వ సలహాదారు సజ్జల
- పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పలువురు మంత్రులు, ఎంఎల్‌ఎలు, వైకాంగ్రెస్ నేతల ఎదురుదాడి

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి - జనసేనల పార్టీ పొత్తుపై పవన్ కల్యాణ్ చేసిన ప్రకటన ఏ మాత్రం ఆశ్చర్యంలేని అంశమని ఎపి ప్రభుత్వ సలహాదారులు సజ్జలరామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.పవన్ ప్రకటనతో ప్యాకేజీ బండారం బయటపడిందన్నారు.పొత్తు ఖాయం చేసుకోవడానికే వెళ్లారన్నారు, రాజమండ్రి సెంట్రల్ జైలులో పవన్ కల్యాణ్,సహా కథానాయకుడు, ఎంఎల్‌ఏ నందమూరి బాలకృష్ణ, టిడిపి జాతీయ నేత నారాలోకేష్‌తో కలిసి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబుతో ములాఖతయ్యారు.ఈ సందర్భంలో ఆయన కీలక ప్రకటన చేసారు.విడిగా వెళ్తే జగన్‌ను,వైకాంగ్రెస్‌ను అరాచకాలను ఎదుర్కోలేమన్నారు.ఆయన పార్టీని గద్దె దించాలంటే అన్ని విపక్షాలు కలిసి పోటీ చేయాలన్నారు.తమపార్టీ జగన్ ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు టిడిపితో కలిసి శుక్రవారం నుంచి ముందుకు అడుగులు వేస్తోందన్నారు. బిజెపికూడా తమతో కలుస్తుందనే నమ్మకం ఉందన్నారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సిఎం జగన్‌పై పలు ఘాటైన వ్యాఖ్యలు చేసారు.ఇందుకు సజ్జల తీవ్రంగానే స్పందించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుతో మిలాఖత్‌కు కేవలం పొత్తు ఖరారు చేసుకునేందుకు పవన్ వెళ్లాడన్నారు. సైబర్‌బాద్‌ను నిర్మించిన ఘనత చంద్రబాబు ఆపాదించడం.,హైదరాబాద్ అభివృద్ధిని చంద్రబాబు చేసాడనడం పవన్ కల్యాణ్ అవగాహనా రాహిత్యానికి నిదర్శనమన్నారు.చంద్రబాబు పక్కా ఆర్థిక నేరస్తుడు.న్యాయస్థానం ఆయనను శిక్షించడం ఖాయమన్నారు.జనసేన,తెలుగుదేశం పొత్తుపై పవన్ కల్యాణ్ చేసిన ప్రకటనను రాష్ట్ర మంత్రులు అంబటి రాంబాబు,కారుమూరి నాగేశ్వరరావు, మెరుగు నాగార్జున, విడదల రజనీ, చెల్లుబోయిన శ్రీనివాస్ వేణు గోపాలకృష్ణ, జోగిరమేష్, ఆర్కేరోజా మాజీ మంత్రులు వెల్లంపల్లి ≫9

## విజయవాడలో 'తెలుగుమహిళ'ల ఆందోళన 9లో

# 18న తిరుమలకు సిఎం జగన్

## తిరుపతిలో గంగమ్మ ఆలయం సందర్శన

**తిరుమల, సెప్టెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రెండురోజుల తిరుమల, తిరుపతి పర్యటనకు 18వతేదీ సాయంత్రం తిరుపతికి విచ్చేస్తున్నారు. తిరుమల వేంకటేశ్వరస్వామికి నిర్వహించే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవరోజు మలయప్పస్వామికి అలంకరింపజేసే పట్టువస్త్రాలను తొలిరోజే ఆయన సమర్పించనున్నారు. ఇందుకు తిరుమలకు విచ్చేస్తున్న సిఎం 18న సాయంత్రం తిరుపతిలో నిర్మితమైన శ్రీనివాససేతు వారధిని ప్రారంభిస్తారు. అనంతరం టిటిడి ఉద్యోగులకు కేటాయించిన ఇళ్లపట్టాలను లాంఛనంగా అందజేసే కార్యక్రమం చేపడతారు. చివరగా తిరుపతిలోసంప్రదాయంప్రకారం తాతయ్య గుంట గంగమ్మ ఆలయానికి చేరుకుంటారు. గంగమ్మను దర్శించు కుని తిరుమలకుచేరుకుంటారు. ఆ రాత్రి 6.30-7 గంటలకు బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దనుండి పట్టువస్త్రాలు తలపై పెట్టుకుని ఆలయంకు చేరుకుంటారు. స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి, శ్రీవారిని దర్శించుకుంటారు. తొలివాహనంగా పెద్దశేష వాహనసేవలో పాల్గొని రాత్రికి తిరుమలలోనే బసచేస్తారు. 19వతేదీ ఉదయం తిరుమల నుండి బయలుదేరి తాడేపల్లికి వెళతారు. ముఖ్యమంత్రి రాకసందర్భంగా జిల్లా యంత్రాంగం కలెక్టర్ వెంకటరమణారెడ్డి, సంయుక్తకలెక్టర్ డికె బాలాజీ, తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి భద్రతపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పర్యటన ఏర్పా ట్లును సమీక్షించారు. గురువారం ఉదయం తాతయ్యగుంట గంగమ్మఆలయాన్ని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సందర్శించి, ఆలయంలో జరుగుతున్న పనులను, ముఖ్యమంత్రి పర్యటనపై ఆలయ వర్గాలతో సమీక్షించారు.

వార్త

మనలో లోపాలే లేవనుకోవడానికి మించిన తప్పిదం మరొకటి లేదు.

-కార్లైల్

# పెరుగుతున్న పేదరికం!

ధనిక, పేదలమధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం నిరుపేద అభ్యున్నతికి స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదే పదే చెప్పుకుంటున్నా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతుంటే ధనికులు మరింత లక్ష్మిపుత్రులుగా ఎదిగిపోతున్నారు. భారతదేశం మొత్తం సంపద గుప్పెడు మంది చేతుల్లో చిక్కుకుపోయిందనే విమర్శలను తోసిపుచ్చలేం. దేశజనాభాలో డెబ్బైశాతం మందివద్ద ఎంతసంపద ఉందో అంత కేవలం యాభై, అరవై మంది కుబేరుల చేతుల్లో చిక్కుకుపోయిందని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి.గత రెండు,మూడు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది.1998 నుంచి 2011 వరకు నిరుపేదల ఆదాయం పదిశాతం పెరిగితే ఈ లక్ష్మిపుత్రుల ఆదాయం మాత్రం 180 రెట్లకుపైగా పెరిగినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఆర్థిక అసమానత్వం సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని ప్రపంచస్థాయిలో జరిగిన అనేక సదస్సులు తీర్మానించడమే కాక హెచ్చరించాయి కూడా. ఏదిఏమైనా ఒకవైపు సంపన్నుల సంపద మరింత పెరిగిపోతుండడం, పేదల సంపాదన దారుణంగా పడిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. కరోనా రక్కసి మానవాళిపై దాడి చేసిన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. ఎందరో మధ్యతరగతి, పేదల పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. జీవనోపాధి కోల్పోయి, స్వగ్రామాలకు చేరిన లక్షలాదిమంది వలస కూలీలు నేటికీ సరైన పనిదొరకక అర్థాకలితో అల్లాడిపోతున్నారు. దేశంలో ఆర్థికంగా అట్టడుగునున్న పది నుండి పదిహేను శాతంఉన్న జనాభా సంపాదన దాదాపు పదిహేను శాతానికిపైగా పడిపోయింది. దీనికితోడు ఎప్పటినుంచో మహిళా కార్మికుల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉన్నది. కూలీల చెల్లింపుల విషయంలో ఆసియా దేశాల్లో మహిళలపై వివక్ష తీవ్రంగానే ఉంది. ఒకే పని చేస్తున్న పురుషులకు ఇచ్చే కూలి అదే పనిచేస్తున్న మహిళలకు ఇవ్వడం లేదు. వేతనాల చెల్లింపులో భారత్‌లోని ఈ వ్యత్యాసం అత్యధికంగా ఉన్నదని అనేక సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. భారత్‌లోని కాటన్ స్పిన్నింగ్ మిల్లుల్లో కానీ ఇతర వ్యాపార సంస్థల్లో కూడా బాలికలను తక్కువ వేతనాలతో పనిచేయిస్తున్నారు. ఏదిఏమైనా భారతదేశంలో సంపద అసమానత పెచ్చుమీరుతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని నిర్మూలించే దిశగా ఆయా దేశాలు అడుగులు వేస్తుంటే బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు చేసినా త్రికరణశుద్ధిగా అమలు చేయలేని దురదృష్టపు పరిస్థితుల్లో భారత్ ఉన్నది. బాలకార్మిక వ్యవస్థ కొనసాగడానికి అంతకంతకు విస్తరించడానికి పేదరికమే మూలమనేది కాదనలేని వాస్తవం. పేదరికాన్ని తొలగించనంతవరకు బాలకార్మిక వ్యవస్థను నియంత్రించలేమనే వాస్తవాన్ని పాలకులు నేటికీ గ్రహించకపోవడం దురదృష్టకరం. ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని2030నాటికి మూడుశాతం కంటే దిగువకు తగ్గించాలని ప్రపంచ బ్యాంకు లక్ష్యంగా నిర్దేశించినా ఆ సమయానికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఐక్యరాజ్యసమితి లక్ష్యంగా నిర్ణయించినా ఆ మేరకు అడుగులు పడడంలేదని చెప్పొచ్చు. మొన్న కరోనాతో పరిస్థితి మరింత దిగజారిపోయింది.ఇక దక్షిణాసియా,కొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు అధికంగా ఉన్నాయి. ప్రపంచంలో పేదలు అత్యధికంగా దక్షిణాసియా, మరికొన్ని ఆఫ్రికా దేశాల్లో ఈ పేదరికం ఛాయలు బాగా కన్పిస్తున్నాయి.ఆదేశాల్లో 1990తో పోలిస్తే జనాభా ఎంత పెరిగిందో పేదల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నది. అయితే భారతదేశానికి సంబంధించినంత వరకు అలాంటి పరిస్థితులు లేకపోయినా పేదరికంపై దశాబ్దాల తరబడి పోరాటం చేస్తున్నా నియంత్రించలేకపోతున్నారు. లక్షలాది కోట్ల రూపాయలతో పెద్దఎత్తున వివిధ రకాల పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారు. కానీ వాటి ఫలితాలు ఆశించిన మేరకు కన్పించడం లేదు. స్వల్పవృద్ధి సాధించడం తప్పిస్తే పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. కనీసం రెండుపూటలా పేదల ఆకలితీర్చే లక్ష్యంతో ఎన్నో సబ్సిడీపథకాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది.ప్రజాపంపిణీ వ్యవస్థ అందులో అతిపెద్దదిగా పేర్కొనవచ్చు. దేశంలో సగానికిపైగా ప్రజలు ఈ పథకం కింద లబ్ధిపొందుతున్నారు. కానీ లబ్ధిపొందేవారి సంఖ్య యేడాది యేడాదికి పెరుగుతుండడం పేదల సంఖ్య పెరుగుతుందనే సంకేతాలు ఇస్తున్నది.కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులుమరోలా ఉన్నాయి. గ్రామీణాభివృద్ధిసంస్థ లెక్కలకు, ప్రజాపంపిణీ వ్యవస్థ లెక్కలకు పొంతనలేకుండాపోతున్నది. ఆ లెక్కల ప్రకారం పేదలసంఖ్య తగ్గిపోతుంటే ప్రజాపంపిణీ సంస్థ లెక్కల్లో ఊహించనిరీతిలో పెరిగిపోతున్నది.రెండూ ప్రభుత్వ సంస్థలే.ఇక 1995లో ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం కింద దాదాపు పదికోట్ల మందికిపైగా పిల్లలకు పాఠశాలల్లో మధ్యాహ్నభోజన వసతి కల్పిస్తున్నారు. యేడాదికి పది,పదిహేను వేలకోట్ల రూపాయలు దేశవ్యాప్తంగా ఖర్చు చేస్తున్నారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు ఇటీవల కాలంలో ఉచిత పథకాలను కూడా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దఎత్తున ప్రవేశపెడుతున్నాయి. ఎన్ని పథకాలు రూపొందించినా మరెన్నినిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్రపోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెబుతున్నది. ప్రభుత్వ విధానాలు అందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్యసేవల విస్తరణ, విద్య తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించాలి.

# ప్రజాస్వామ్యంలో సమభావం అత్యావశ్యకం!

**బుద్ధుడు ప్రారంభించిన ప్రజాస్వామ్య పోరాటం, బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు కొనసాగి భారతీయ ప్రజలకు రాజ్యాంగం అనే ప్రజాస్వామ్య ఆయుధాన్ని అందించింది. అయితే ఇంకా ఆ పోరాటం పరిపూర్తికాలేదు. అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యం విలువ దాని అమలుపైనే ఆధారపడి ఉంటుంది తప్ప కేవలం రాజ్యాంగం ప్రతిపై కాదు. అందుకే నిజమైన ప్రజాస్వామ్యవ్యవస్థను సాధించుకోవడానికి విశాలప్రాతిపదికపై మరింత శక్తిమంతమైన ఐక్య పోరాటాలు అవసరం. ప్రజలు వాస్తవానికి దగ్గరగా జీవించాలి. లేక పోతే 'లెనిన్' చెప్పినట్లు ఏ మాట వెనుక ఏ భావం దాగి ఉందో తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు.**

**రావుశ్రీ**

ప్రపంచంలోనే అతిపెద్ద అభివృద్ధి చెందిన దేశంగా, ప్రజాస్వామ్య దేశంగా ఉన్న అమెరికాలో గత ఎన్నికల సందర్భంగా ట్రంప్ ఓడిపోయిన సమయంలో నేటి అధ్యక్షుడు జోబైడెన్‌కు అధికారం బదలాయింపు చేసే క్రమంలో ఎన్ని వికృత పరిణామాలు సంభవించాయో మన అందరికి తెలుసు. అదే విధంగా బ్రెజిల్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన నేటి అధ్యక్షుడు లూలాకు అధికారం బదలాయింపు జరిగే సమయంలోఎన్ని అవాంతరాలు ఎదురైనాయో జగమెరిగిన సత్యం. అనగా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉన్నా ఆచరణలో నియంత ధోరణులు పెచ్చరిల్లిపోతున్నాయి. కావున ఓటర్ల చైతన్యంతో ఓటు వేయడమేకాదు. ప్రజాస్వామ్యవ్యవస్థను రక్షించుకునేందుకు ప్రతిపౌరుడు బాధ్యతతో మెలగవలసిన అవశ్యకతను గుర్తిస్తూ మనదేశంలో ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి అందరూ కలిసి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా పరిగణిస్తున్న మన దేశంలో నిజంగా ప్రజాస్వామ్యం అన్నింటా అమలు జరుగుతుందా అంటే అందరూ పెదవులు విరిచే పరిస్థితి. దీనికి ప్రధాన కారణం రాజ్యాంగ ఆశయాలకు, లక్ష్యాలకు విరుద్ధంగా పాలన సాగించడమే. ఇటీవల 'ఇయు డెమోక్రసీ ఇండెక్స్'లో మనదేశం 53వ స్థానంలో నిలుచుటయే నిదర్శనం. పౌర స్వేచ్ఛ సూచీలో భారత్ 150వస్థానంలో నిలుచుట బాధాకరమైన విషయం. దేశంలో ఏ ప్రాంతంలోనైనా సమస్యలు సంభవించిన సందర్భంగా దేశప్రధాని ఆ ప్రాంతాన్ని సందర్శించి లోటుపాట్లు సరిదిద్దే చర్యలు చేపట్టాలి. కానీ నేటి మన ప్రధానమంత్రి గత ఆరు నెలలుగా మణిపూర్ మంటల్లో కాలుతున్నా అనేక హింసాత్మక సంఘటనలు చోటుచేసుకుంటున్నా కనీసం నేటివరకూ ఒకసారైనా ఆ రాష్ట్రాన్ని సందర్శించకపోవడం శోచనీయం. దేశంలో పలుచోట్ల మతపరమైన అలజడులు, భాషా,ప్రాంతీయ అసమానతలు, కుల ఘర్షణలు తరచూ జరుగుతున్నవేళ దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం సరికదా ప్రభుత్వాలు అండదండలతో కొన్ని శక్తులు బడుగు బలహీన వర్గాల ప్రజలపై ముఖ్యంగా మహిళలపై దాడులు చేస్తూ కాలర్ ఎగరేసుకుంటూ బాహాటంగా తిరగడం దేనికి సంకేతం. ప్రజాస్వామ్యమా నీవెక్కడ అనే ప్రశ్న తలెత్తుతోంది. రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటనా స్వేచ్ఛను కూడా హరిస్తున్నారు. తరచూ 'ఇంటర్నెట్ షడ్‌డౌన్'లో కూడా మనదేశం ముందున్నది. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే గొంతులను అక్రమ నిర్బంధాలతో అణిచివేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన నేటి ప్రజాప్రతినిధులు నియంతలుగా మారుతూ పాలన సాగిస్తున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావాలి. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాసే పాలకులను తమ ఓటు ద్వారా ఇంటికి పంపాలి. కుల,మత, వర్గ ప్రాంతీయ భాషా వంటి వాటికి అతీతంగా దేశంలో అందరికీ రాజ్యాంగం ప్రకారం పాలించే వారికి, సమసమాజం కోసం పరితపించే పార్టీలకు, నాయకులకు తమ సహాయ సహకారాలు అందించాలి. తద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన, ఆశించిన రాజ్యాంగ ఆశయాల సాధనకు మనం అందరం కలిసి కృషి చేసినవారమవుతాం. మనుషులందరికీ సమాన హక్కులు,సమాన అవకాశాలు,సమాన భాగస్వామ్యం, పాలనలో పారదర్శకత, గౌరవప్రదమైన జీవితం, వివక్షకు తావు





లేని మానవ సంబంధాలు అన్నీకలిస్తే ప్రజాస్వామ్యం. ఆ పేరు ఎత్తగానే మనకు గ్రీకుతత్వవేత్తలు అరిస్టాటిల్, ప్లేటో వంటిఆనాటి పాలనా వ్యవస్థలు గుర్తొస్తాయి. ప్రజాస్వామ్య పునాదులు అక్కడే ఉన్నట్టు చరిత్రకారులు ఇప్పటివరకు చెప్పుకుంటూ వస్తున్నారు. గ్రీకు రాజ్యంలో సమానత్వం అనే మాట వేళ్లానుకొనకముందే భారతదేశం అని ఇప్పుడు మనం పిలుచుకుంటున్న ఈ గడ్డమీద సమానత్వం, స్వేచ్ఛ, సోదరత్వ భావనలు పరిఢవిల్లాయి అని తెలుస్తోంది. గౌతమ బుద్ధుడు,తదుపరి అశోకుడు మనదేశంలో సమానత్వ సమాజస్థాపనకు కృషిచేశారు. వేమన, కబీర్,రవిదాస్, జ్యోతిరావుపూలే వంటి వారు అనేక సామాజిక వివక్షతలపై పోరుబాట పట్టారు. నేటి ఈ భారతదేశ నిర్మాణానికి దిశానిర్దేశం చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి మరువలేనిది. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని యేటా సెప్టెంబర్ 15వ తేదీన నిర్వహించాలని 1997 సెప్టెంబరు 16న ఈజిప్టు రాజధాని కైరోలో జరిగిన సమావేశం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో మొదటి భాగంలో మొట్టమొదటి పేరాలో 'సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక తేడాలు లేకుండా ప్రపంచంలోని ప్రజలందరూ ఒకే విధమైన విలువలపైన ఆధారపడి జీవితాలను గడిపే హక్కు ప్రజాస్వామిక విలువలలో అత్యంత ముఖ్యమైన అంశం' అంటూ దిశానిర్దేశనం చేశారు. ప్రజాస్వామ్యం వివిధ దేశాల్లో రకరకాల రూపాల్లో అమలు జరుగుతున్నది.కొన్నిదేశాలు చిత్తశుద్ధితో ప్రజాస్వామ్య విలువలను పాటిస్తుంటే మరికొన్ని ఆ పేరును వల్లెవేస్తున్నాయి. భారత ప్రజాస్వామ్యం కూడా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాకు మెజారిటీ ఉందనే భావనతో, నిరంకుశ పద్ధతిలో పాలన సాగిస్తున్నారు. వివాదాస్పదమైన చట్టాలు చేస్తున్నారు.తరచూ న్యాయస్థానాలు చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడింది. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన సంస్థల్లో అధికారపక్షం జోక్యం ఎక్కువైంది. తాజాగా ఎన్నికల సంఘం నిర్మాణంలో సిజెఐని తప్పించే ప్రయత్నం, కొలీజియంలో కూడా తలదూర్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజాచైతన్యం ద్వారానే మన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించగలం. మన ప్రజాస్వామ్యం యూరప్, అమెరికా నమూనాల నుంచి కొన్ని అంశాలను తీసుకొని చట్టాలలో పొందుపరుచుకొని ఉండవచ్చు. కానీ గత రెండున్నర వేల సంవత్సరాల ప్రజల బలమైన సమానత్వ కోరికలు, సంఘర్షణలు, త్యాగాలు ఈ ప్రజాస్వామ్య భావజాలం వెనుక ఉన్నాయి.ప్రజాస్వామ్యం అనగానే 'ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల ప్రభుత్వం' అన్న అబ్రహం లింకన్ మాటలను ఉటంకిస్తుంటాం.కానీ ఇది పాక్షిక సత్యం. ప్రజాస్వామ్య భావనను భారతదేశానికి అన్వయించే విధంగా వ్యాఖ్యానించిన వారు బాబాసాహెబ్ అంబేద్కర్. భారతదేశంలో స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వంతో కూడిన సమాజం కావాలని ఆయన ప్రకటించారు. అందులో సోదరత్వం అత్యంత అవశ్యకమని కూడా ఉద్ఘాటించారు. సోదరత్వానికి మరో రూపమే ప్రజాస్వామ్యమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యమంటే ప్రభుత్వాలు అనుసరించే విధానం మాత్రమే కాదని, ప్రజల జీవన విధానంలో ప్రతిబింబించే సోదరత్వమే ప్రజాస్వామ్యమని స్పష్టం చేశారు. అందుకే భారతదేశ ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ప్రజాస్వామ్యాన్ని సోదరత్వ భావనగా చూడాలి. అటువంటి సమానత్వ విలువల కోసం, జీవితాల కోసం సాగిన మహాసంగ్రామమే రెండున్నరవేల సంవత్సరాల మన ప్రజాస్వామ్య ఉద్యమం. వీటన్నింటితోపాటు బాబాసాహెబ్ అంబేద్కర్ తన నలభై సంవత్సరాల రాజకీయ జీవితంలో నిరంతరంగా అధ్యయనం-పోరాటం అనేవిధానంతో సాగించిన సంఘర్షణభారత రాజ్యాంగంలో ప్రజాస్వామ్య విలువలకు స్థానం కల్పించింది. బుద్ధుడు ప్రారంభించిన ప్రజాస్వామ్య పోరాటం, బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు కొనసాగి భారతీయ ప్రజలకు రాజ్యాంగం అనే ప్రజాస్వామ్య ఆయుధాన్ని అందించింది. అయితే ఇంకా ఆ పోరాటం పరిపూర్తికాలేదు. అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యం విలువ దాని అమలుపైనే ఆధారపడి ఉంటుంది తప్ప కేవలం రాజ్యాంగం ప్రతిపై కాదు. అందుకే నిజమైన ప్రజాస్వామ్యవ్యవస్థను సాధించుకోవడానికి విశాలప్రాతిపదికపై మరింత శక్తిమంతమైన ఐక్య పోరాటాలు అవసరం. ప్రజలు వాస్తవానికి దగ్గరగా జీవించాలి. లేక పోతే 'లెనిన్' చెప్పినట్లు ఏ మాట వెనుక ఏ భావం దాగి ఉందో తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు. ●



మానవుని నడక నవగ్రహాల మీదకాక, రాగద్వేషాలనే రెండు గ్రహాల మీద ఆధారపడి ఉంది.

మాతృశ్రీ అనసూయాదేవి



గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవశ్యకం.


రోష్ ఫోకాల్డ్

# అంతరించిపోతున్న వన్యప్రాణులు

**మోటె చిరంజీవి**

దేశంలో రక్షిత ప్రాంతాలు మానవాళి అభివృద్ధి వేగానికి వేలైన్లుగా భూగోళంపై నివసిస్తూ ప్రకృతి సమతుల్యతను కాపాడుతూ వస్తున్నటువంటి అనేక జీవజాతులు క్రమక్రమంగా అంతరించిపోతున్నాయి. ఎన్నోజీవులు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇటువంటి పరిస్థితి ఎదురుకాకుండా కొంతలో కొంతైనా నివారించేందుకుగాను ప్రతి దేశం తన భూభాగం పరిధిలో ఉన్నటువంటి ప్రమాదాన్ని గుర్తించి ఉన్నజీవుల రక్షణకు కట్టుదిట్టమైనటువంటి చర్యలను చేపట్టింది. స్వాతంత్య్రం సాధించిన తర్వాత భారత ప్రభుత్వం అనేక ప్రాంతాలను వన్య ప్రాణి రిజర్వులుగా ప్రకటించి పర్యావరణ మార్పులను సమస్యలపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతున్నటువంటి ప్రస్తుత తరుణంలో దేశంలోని వన్యప్రాణి సంరక్షణ కేంద్రాల గురించి ఆలోచించి వాటికి సంరక్షణ అధికారులను కేటాయించి వన్యప్రాణులను కాపాడుతుంది ప్రభుత్వం. 1898లో జంతు సంపాదన పరిరక్షించడానికి మొదట పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడులో వేదాంతంగాల్ ఏర్పాటు చేసింది. 1935లో మొదటి పార్కుగా ఉత్తరప్రదేశ్‌లోని హేలి జాతీయ పార్కులో ఏర్పాటు చేసింది. దీన్ని ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్క్‌గా పిలుస్తున్నారు.ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితుల్లో 42,100జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందని అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సమితి అంచనా వేసింది. ఈ సమస్యను పరిష్కరించడానికి భూమిపైన ఉన్న వన్యప్రణాలను సంరక్షించడానికి జాతీయ, అంతర్జాతీయ ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. వన్యప్రాణుల సంరక్షణ చట్టాలను చూసినట్లయితే భారతదేశ వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972, అటవీపక్షుల, జంతువుల భద్రతా చట్టం-1912, భారతీయ ఏనుగుల భద్రతా చట్టం-1879, బెంగాల్ ఖడ్గమృగ చట్టం 1932, మద్రాసు అటవీ ఏనుగుల చట్టం 1873, అసోం ఖడ్గమృగ భద్రతాచట్టం 1954,అంతేకాకుడా ఆదేశిక సూత్రాల్లో ని 48వ ప్రకరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొంది. అదేవిధంగా 51ఏ ప్రకారం వన్యప్రాణుల సంరక్షణ పౌరుల ప్రాథమిక విధిగా పేర్కొంది. 42వ సవరణ ద్వారా వన్యప్రాణుల సంరక్షణ రాష్ట్ర జాబితా నుంచి ఉమ్మడి జాబితాలోకి మార్చారు. జాతీయ పార్కులు 2014 ఏప్రిల్ నాటికి 166 జాతీయ పార్కులు ఆమోదించబడి ఉంటే వాటిలో 102 జాతీయ పార్కులు ఏర్పాటయ్యాయి. వీటిలో కూడా వన్యప్రాణులకు, వీటితోపాటు పశుసంపదకూ రక్షణ లభిస్తుంది. జాతీయహోదా ఇవ్వబడిన వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలే జాతీయ పార్కులు. అంతరించిపోతున్న జంతుజాలం వృక్షజాతులు జీవవైవిధ్యంపైన ప్రభుత్వం, ఇతర స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి. వన్యప్రాణులకు అవసరమైనటువంటి వసతుల్లో భాగంగా నివాసం, మైదానాలు, నీటి వసతి ఉండేలా చర్యలు తీసుకోవడమే కాకుండా నిబంధనల మేరకు జంతువులకుఆరోగ్య పరీక్షలు కూడా చేయించి అవసరమైన టీకాలను ఎప్పటికప్పుడు వేయించి, ఆరోగ్యరీత్యా కూడా చూసుకుంటున్నారు. ఇలా చేస్తే వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమవుతుంది. అటవీ ప్రాంతాల్లో జీవించే వన్యప్రాణులు వేసవిలో నీటి కొరతతో ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో అటవీశాఖ చర్యలు చేపట్టింది. సహజ నీటి వనరులు లేనిచోట నీటిని అందుబాటులో ఉంచేవిధంగా చెక్ డ్యాంలు,ససార్ పిట్లు, నీటికుంటలు, చెక్‌వాల్స్ సోలార్ బోర్లను ఏర్పాటు చేశారు.అటవీప్రాంతంలో వేటగాళ్ల ఉచ్చుకు వన్యప్రాణులు బలవుతున్నాయి.వేటగాళ్ల ఆటకట్టించేందుకు, అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు. వేటగాళ్లపైనిరంతర నిఘాపెట్టి వారి కదలికను నియంత్రిస్తున్నారు. అభయారణ్యంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు గూడేలలో గార్డుల నిఘాతోపాటు కొరియర్ వ్యవస్థను పటిష్టం చేస్తున్నారు. ●

# ప్రజావాక్కు



## కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రస్తుతం చాలా మంది యువతతోపాటుగా సామాన్య ప్రజలు కూడా సామాజిక మాధ్యమాలకు బాగా అలవాటుపడుతున్నారు. దీనివల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకంటే పదిరెట్లు నష్టాలే ఎక్కువగా ఉంటున్నాయి.మనకి ఏదైనా ఒక విషయం గురించి తెలియకపోతే దానికోసం పుస్తకాల్లో చూసి చదవడం మానేసి చేతిలో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి అని అందులో ఉన్నయూట్యూబ్, ఇతరయాప్‌లలో చూసి నేర్చుకుంటున్నారు. చిన్న జ్వరం వచ్చినా లేదా ఇంకేదైనా వ్యాధులు రాగానే ఆస్పత్రులకు వెళ్లడం మానేసి వాటిని ఎలా తగ్గించుకోవచ్చు అని యూట్యూబ్‌లో కొంతమంది డాక్టర్స్,వ్యాధుల నివారణ గురించి ఇంట్లో చేసుకునే వైద్యం గురించి వారు వీడియోస్ చేసి అన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వల్ల వాటిని చూసి సొంతంగా చికిత్స చేసుకుంటున్నారు. ఇలా చేయడం వలన కొన్నిసార్లు వ్యాధి తగ్గినా దానికి సంబంధించిన సైడ్ ఎఫెక్ట్ రావడం లాంటివి జరుగుతున్నాయి. అప్పుడు మళ్లీ హాస్పిటల్స్‌కి వెళ్లవలసి వస్తోంది. అలాగే కొన్నిసార్లు అలా స్వయంగా వైద్యం చేసుకోవడం వల్ల అది వికటించి చనిపోతున్నారు. సొంత వైద్యం చేసుకునే వీడియోలు ఎవరూ పెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.

-ఆకెళ్ళ నాగశ్రీనివాస శర్మ, హైదరాబాద్

## అందరూ స్వార్థపరులే

నేను చెప్పినట్టే అందరూ నడుచుకోవాలి. దేశమంతా నా చేతుల మీదనే నడవాలి. నాస్థానంలో మరెవరూ రాకూడదు. దేశాన్ని నేనే పాలించాలి. అందరూ నా గురించే చర్చించుకోవాలి. ప్రతీచోటా నా పేరే వినిపించాలి. ఎంత స్వార్థం ఇలాంటి స్వార్థపరులు ఒకప్పుడు దేశాన్ని పాలించారు. ఇప్పుడు వారిని మించిన స్వార్థపరులు పాలిస్తున్నారు. ఇలాంటి వారి వల్ల మనిషి సంఘజీవే కాదు స్వార్థజీవి కూడా అని తెలుస్తోంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అధ్వాన్నంగా మారిన రహదారులు

రాష్ట్రంలో వివిధప్రాంతాల్లో రహదారులు అధ్వాన్నంగా మారాయి. వర్షాలతో రోడ్ల పరిస్థితి మరీ అస్తవ్యస్తంగా మారుతోంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని పలు మార్గాల్లో ప్రయాణానికి వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ గుంతలు రోడ్లపై ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆవేదనచెందుతున్నారు.అనేక ప్రాంతాల్లో రహదారి విస్తరణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి.

-ఆర్.వీరస్వామి, వరంగల్‌జిల్లా

## అంతా చంద్రబాబు మంచికే

ప్రత్యర్థులు అరెస్టయితే చట్టం తనపని తాను చేసుకుపోతుందని అనటం,అదే తమదాకా వస్తే మాత్రం ఓర్వలేక అల్లర్లు, అలజడులు, ఆందోళనలు చేస్తూ హింసకు పాల్పడటం రాజకీయ పార్టీలకి మామూలైపోయింది. అభియోగాలు రావడంతో అవి నిజమో కాదో తెలుసుకొనడానికి చంద్రబాబుని సిఐడి పోలీసు అరెస్టు చేశారు.చంద్రబాబు నాయుడు ఏ తప్పుచేయలేదని తేలితే ఆయన జైలు నుంచి విడుదల అవుతారు. గతంలో ఇలాంటి అరెస్టులు ఎన్ని జరగలేదు.మాజీముఖ్యమంత్రులు, మంత్రులు, సాక్షాత్తు మాజీ ప్రధాన మంత్రిపై సైతం నిందారోపణలు వచ్చి అరెస్టయిన సందర్భాలున్నాయి. అరెస్టయి జైలుకి వెళ్లిన వారంతా బయటకు వచ్చి ప్రజాభిమానంతో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి మంత్రులు అయ్యారు.జగన్ జైలునుంచి విడుదలై వచ్చిన తర్వాతముఖ్యమంత్రి అయ్యారు. అలానే చంద్రబాబు కూడా ప్రజల సానుభూతితో మరోసారి ముఖ్యమంత్రి అవుతారేమో!

-మిథునం, హైదరాబాద్

## దళితబంధు నిబంధనలు?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటివిడత దళితబంధు పథకంలో ప్రతి నియోజకవర్గానికి 100 యూనిట్లు. ఒక్కొక్కటికి 10 లక్షల రూపాయలు ఇచ్చింది.రెండవ విడత ప్రతి నియోజకవర్గానికి 1100 యూనిట్లు. ప్రతి యూనిట్‌కు పది లక్షలు కేటాయించి ఐదుగురికి పంపిణీ చేస్తుంది. ఒక్కరి పేరు మీదనే పది లక్షలు సాంక్షన్ అయ్యి అకౌంట్‌లో ఐదుగురికి రెండు లక్షల చొప్పున పంచడం జరుగుతుంది. మొదటి విడత ఒక విధంగా, రెండవ విడత ఒకవిధంగా ఉంటుంది.దరఖాస్తుదారులు నష్టపోతున్నారు. ముఖ్యమంత్రి తగిన చర్యలు తీసుకోవాలి. దరఖాస్తుదారులకు పది లక్షలు తప్పక ఇవ్వాలి.

-రాపాక రవీందర్, జనగాం

## అడవులను సంరక్షించుకోవాలి

మనదేశంలో చాలా మంది ఆదివాసులు నివసిస్తూ ఉండటం వలన వారికి అడవులు జీవనాధారంగా ఉన్నాయి. అలాగే ఎన్నో వన్యప్రాణులు పక్షులకు ఆవాసయోగ్యంగా ఉన్నాయి. కానీ నేడు అభివృద్ధి పేరుతో బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, హైవేలు, రైలు మార్గాలు నిర్మించడం వలన మైనింగ్, చమురు, గ్యాస్ నిక్షేపాల కొరకు ఏకో టూరిజం అని చెప్పి అడవులను ధ్వంసం చేస్తున్నారు. అడవులు ఉనికి కోల్పోడం వలన ఆదివాసులతోపాటు వన్యప్రాణుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా ఉంది. కనుక అడవులను సంరక్షించుకోవాలి.

-ఎ. వేణు మాధవ్, హైదరాబాద్

# ఇంజినీరింగ్ ప్రతిభకు నిలువుటద్దం విశ్వేశ్వరయ్య



సుంకవల్లి సత్తిరాజు

నిజమైన ప్రతిభ మరుగున పడిపోతే జాతి జవసత్వాలు అడుగంటి, అభివృద్ధి నశించి భావితరాలకు తీరిన ద్రోహం జరుగుతుంది. కాబట్టి ప్రతిభకు అగ్రతాంబూలమివ్వాలి. విదేశాలకు తరలిపోతున్న వివిధ రంగాలకు చెందిన అత్యుత్తమ ప్రతిభావంతులకు విదేశాలు కల్పిస్తున్న అవకాశాలను, వేతనాలను, మనదేశంలో కూడా కల్పించి 'బ్రెయిన్ డ్రెయిన్'కు అడ్డుకట్ట వేయాలి. విదేశాల్లోని భారతీయ మేధాశక్తిని స్వదేశీ అవసరాలకు వినియోగించాలి. ఇంజినీరింగ్ రంగంలో ప్రస్తుతం ఎన్నో శాఖలు ఏర్పడ్డాయి. మనదేశంలో అత్యధిక శాతంమంది ఇంజినీరింగ్ రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారు. వర్తమానంలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగానికి విశేష ప్రాధాన్యత ఉంది.ఇదే సందర్భంలో దేశాభివృద్ధిలో సివిల్ ఇంజినీర్లపాత్ర మరువరాదు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో సాంకేతిక నైపుణ్యం ఇంజినీరింగ్ రంగానికి కీలకంగా మారింది. భవన నిర్మాణాలు,రోడ్లు, వంతెనలు, నీటిపారుదల ప్రాజెక్టుల వంటి విషయంలో ఉత్తమ సాంకేతిక నైపుణ్యత ప్రదర్శించాలి. పల్లెల నుండి నగరాలకు భారీగా వలస పెరుగుతున్నది. విద్యకోసం, ఉపాధి కోసం యువత నగరబాట పడుతున్నది.ఈ కారణాల వలన నగరాలు అధిక జనాభతో కిటకిటలాడుతున్నాయి. రోడ్లన్నీ రద్దీగా మారుతున్నాయి. ఆకాశహర్మ్యాలు పెరిగిపోతున్నాయి. నగర శివార్లు కూడా నగరాల్లో కలిసిపోతున్నాయి. భవన నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. జనారణ్యంలోని కాంక్రీటు నిర్మాణాల వలన చెరువులు, కుంటలు, చెట్లు అంతరించిపోతున్నాయి. నీరు ఇంకే మార్గం కనబడడం లేదు.ట్రాఫిక్ సమస్యను నివారించడానికి వినూత్నమైన ఫ్లైఓవర్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ప్రజల అవసరాల్లో ఇంజినీరింగ్ రంగం తలమానికం కాబోతున్నది. ముఖ్యంగా సివిల్ ఇంజినీర్ల అవసరం ఎంతైనా ఉంది. మనదేశంలో గతంలోనే అనేక మంది ఇంజినీర్లు తమ ప్రతిభతో జనజీవితాల్లో పెనుమార్పులు తీసుకువచ్చారు. నదులకు ఆనకట్టలు కట్టడం,వరదల వలన ప్రాణనష్టం కలగకుండా అనేక వరద నివారణ ప్రణాళికలను రచించడం, డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా రూపొందించి, నగరవాసులను అధికవర్షాల వలన కలిగే ఇబ్బందుల నుండి కాపాడడం వంటి చర్యల వలన ఎంతో మంది ఇంజినీర్లు ఈనాటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయారు. వర్షాధారమైన భారతదేశంలో వ్యవసాయం బోరు బావులపై ఆధారపడి ఉంది. నిరంతరం నీటిని భూగర్భం నుండి వందలాది అడుగులలోతులో నుండి వెలికితీయడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. వేసవిలో సాగునీటికే కాకుండా తాగునీటికి కూడా కష్టాలు పడవలసి వస్తున్నది.పైగా అధిక హార్స్ పవర్ మోటార్లను వాడడం వలన అధిక విద్యుత్ వినియోగించవలసి వస్తున్నది. విద్యుత్ అవసరాలకు బొగ్గును వినియోగించడం వలన అధిక వ్యయంతోపాటు బొగ్గునిల్వలు కూడా తగ్గిపోతున్నాయి. కేవలం వాతావరణ పరిస్థితులపై, వర్షాలపై ఆధారపడడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.మనదేశంలో ఎన్నోనదులున్నాయి. అధిక వర్షాలు, వరదలు సంభవించినప్పుడు నదులు నీటితో నిండుగా కనబడుతున్నా నదుల్లోని నీరు సక్రమంగా వినియోగించలేకపోతున్నాం. ఇలాంటి పరిస్థితులను



నేడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి

సరిదిద్ది నీటి సద్వినియోగానికి భారతదేశంలోని పలు ప్రాంతాల్లో ఆనకట్టలు నిర్మించడంలో స్వదేశీ, విదేశీ ఇంజినీర్లు విశేష కృషి చేశారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య,సర్ఆర్థర్ కాటన్ వంటి ఇంజినీర్లు నీటి పారుదల రంగంలో అనితర సాధ్యమైన కృషి చేశారు. అలాంటి వారిలో నభూతో నభవిష్యతి అనేరీతిలో యావత్ ప్రపంచం అబ్బురపడేలా తన ఇంజినీరింగ్ నైపుణ్యత ప్రదర్శించి పలు నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాలకు, వరద నివారణకుపలు ప్రణాళికలు రచించి కేవలం భారతదేశానికే కాకుండా ఇతర దేశాలకు కూడా తన ఇంజినీరింగ్ ప్రతిభను అందించిన విశ్వవిఖ్యాతి గాంచిన భారతీయ ఇంజినీరింగ్ శిఖరం మోక్షగుండంవిశ్వేశ్వరయ్య గురించి ఇంజినీరింగ్ విద్యనభ్యసించే విద్యార్థులు,యువ ఇంజినీర్లు తెలుసుకోవాలి. విశ్వేశ్వరయ్య పూర్వీకులు ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లాలోని 'మోక్షగుండం' అనే గ్రామానికి చెందినవారు. ఈ కారణంగానే విశ్వేశ్వరయ్య ఇంటిపేరు 'మోక్షగుండం'గా స్థిరపడిపోయింది. విశ్వేశ్వరయ్య ఇప్పటి కర్ణాటక రాష్ట్రంలోని ముద్దెనహళ్లి అనే గ్రామంలో జన్మించారు. చిక్కబళ్లాపూర్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం చేసి, బెంగళూరులో ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసుకుని పూనెలో ఇంజినీరింగ్ విద్యనభ్యసించి, ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. ముంబైలోని పబ్లిక్ వర్క్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేశారు. అనేక కష్టాలను అనుభవించి అత్యంత ప్రతిభతో ఇంజినీర్‌పట్టా సంపాదించిన విశ్వేశ్వరయ్య దేశంలోని పలు ప్రాంతాలకు చేపట్టిన నీటిపారుదల వ్యవస్థలను నిర్మించి ఇరిగేషన్ రంగంలో అత్యంత ప్రతిభావంతమైన భూమిక పోషించారు. ప్రస్తుత కర్ణాటకలోని కృష్ణరాజ సాగర్‌డ్యామ్ నిర్మాణ సారథ్యబాధ్యతను స్వీకరించి, అనేకమంది దాహార్తినితీర్చాడు. పలుప్రాంతాలకు సాగునీరు అందించాడు. కావేరీ నదిపై నిర్మించబడిన కృష్ణరాజ సాగర్ డ్యామ్ ఆసియాలో అతిపెద్ద డ్యామ్. దీనికి ఆటోమేటిక్ గేట్లను అమర్చి విశ్వేశ్వరయ్య తన ప్రతిభను చాటిచెప్పాడు. హైదరాబాద్, ముంబై నగరాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ఆయన చేసిన కృషి మరువలేనిది. 1908వ సంవత్సరం సెప్టెంబర్ 28వ తేదీన హైదరాబాద్ నగరాన్ని మూసీనదీ వరద ప్రవాహం ముంచెత్తింది. 'తుగ్యానీ సితంబర్'గాపిలవబడే నాటివిపత్తు భాగ్యనగరానికి తీరని నష్టం కలిగించింది. 15వేల మందికిపైగా ప్రజలు చనిపోయారు. రెండు లక్షల మందికిపైగా ప్రజలు నిరాశ్రయులైనారు. ఇంతటి ఘోరవిపత్తు భవిష్యత్తులో పునరావృతం కాకూడదన్న ధ్యేయంతో అప్పటి నిజాం నవాబు మీర్ మహబూబ్ ఆలీఖాన్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు మూసీనది వరదల నుండి భాగ్యనగర ప్రజలను రక్షించే బాధ్యతను అప్పగించడం జరిగింది. గ్వాలియర్‌లోని టిగ్రా డామ్ విషయంలోను, బీహార్‌లోని గంగానదిపై నిర్మించిన మొకామా బ్రిడ్జి విషయంలోను విశ్వేశ్వరయ్య కృషి, సాంకేతిక సహాయం ఎంతగానో దోహదపడ్డాయి. విశాఖపోర్టు రక్షణ కోసం, తిరుమల ఘాట్ రోడ్‌నిర్మాణం కోసం విశ్వేశ్వరయ్య విశేషకృషిచేశారు. భారతదేశం లోనే కాకుండా విదేశాల్లో కూడా చెక్కుచెదరని నిర్మాణాలకు ఆయన ఊపిరిపోశాడు.విశ్వేశ్వరయ్య సేవలకు గుర్తింపుగా బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను వివిధ అవార్డులతో ఘనంగా సత్కరించింది. భారతదేశంలోని ఎనిమిది విశ్వవిద్యాలయాలు ఆయనకు గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయడం విశేషం. మోక్షగుండం విశ్వేశ్వరయ్య సాధించిన విజయాలు, ఆయన ప్రతిభా సామర్థ్యాలను నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి. నైపుణ్యం కొరవడిన చదువుల వలన ఫలితం శూన్యం. ప్రతిభ లేని పట్టాల వలన ప్రయోజనం శూన్యం. ఏ రంగంలోనైనా రాణించాలన్నా ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్యకావాలి. దేశానికి తమవంతు సేవ చేయడంద్వారా జీవితానికి సార్థకత చేకూరుతుంది. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒక్క అంగుళం భూమిని కూడా చైనా ఆక్రమించలేదు!

## లడఖ్ ఎల్జీ బ్రిగేడియర్ బిడిమిశ్రా



లేహ్, సెప్టెంబరు 14: లడక్ సరిహద్దుల్లో ఒక్క అంగుళం భూమిని కూడా చైనా ఆక్రమించుకోలేదని వాస్తవాధీన రేఖ యధాతథ స్థితితోనే ఉందని కేంద్రపాలితప్రాంతం లడక్ లెఫ్టినెంట్ గవర్నర్ బ్రిగేడియర్ బిడిమిశ్రా పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్‌లోని నగ్రోటా సమీపంలోని ఐఐటిజమ్ములో జరిగిన సింపోజియంలో మాట్లాడిన గవర్నర్ మీడియాతో కూడా ముచ్చటించారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ చైనా లడక్ భూమిని చాలాభాగం ఆక్రమించిందన్న వాదనపై మిశ్రా స్పందించారు. రాహుల్ ఏవిధంగా అలా మాట్లాడారో తాను స్పందించబోనని అయితే నాకళ్లతోనేను స్వయంగా చూసానని, క్షేత్రస్థాయిలోపరిశీలించానని, తమ భూభాగంలో ఒక్క అంగుళం కూడా చైనా ఆక్రమించలేదని ఎల్జీ చెప్పారు. 1962లో ఏంజరిగిందన్నది ఇపుడు అప్రస్తుతమని ప్రస్తుతం మనం మన భూమిని చివరి అంగుళం వరకూ కాపాడుకుంటున్నామని తెలిపారు. మన సాయుధ బలగాలు ఎలాంటిపరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. మన దళాల నైతికస్థైర్యం అత్యుతన్నతస్థాయిలో ఉందని, ప్రతి అంగుళం భారత భూభాగాన్ని పరిరక్షించుకోవాలన్న పట్టుదల వారిలో ఉందని, ఎవ్వరూ ధైర్యంచేసి భారత్‌వైపునకు రాలేరని ఈ ఘనత అంతా కూడా ప్రధాని మోడీ నాయకత్వ పటిమకే దక్కుతుందని అన్నారు. ఎల్జీతోపాటే ఉత్తర ఆర్మీకమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ తూర్పులడక్‌ప్రాంతంలో మన భూభాగం పూర్తి రక్షణతో ఉందని, మేం ఆప్రాంతం మొత్తం మా అధీనంలోనే ఉంచుకున్నట్లు తెలిపారు. భారత్‌భూమిపైకి అక్రమంగా ఎవ్వరినీ అనుమతించేదిలేదన్నారు. ఉత్తరమాండ ప్రాంతంలో దళాలు ఏనిమిషంలో యుద్ధం వచ్చినా సిద్ధంగా ఉన్నాయన్నారు. సుమారుగా 200 మంది ఉగ్రవాదులు వాస్తవాధీనరేఖవద్ద చొరబాట్లకోసం నక్కిఉన్నారన్నారు. అయితే సరిహద్దులోనంలని మనదళాలు ఇప్పటికే వారిని తరిమికొట్టాయన్నారు. రాష్ట్రీయ రైఫిల్స్ దళాలు సాహసోపేతమైన విధినిర్వహణచేస్తునానయని అన్నారు. అందువల్లనే సాధారణ స్థితి నెలకొన్నదన్నారు. రాజౌరి, పూంఛ్ జిల్లాల్లోను, పీర్‌పంజాల్ దక్షిణభాగంలో కూడా కట్టుదిట్టమైన పహారాకాస్తోందన్నారు. పాకిస్తాన్‌కు ఇపుడు ఆర్థికపరంగాను, ఇతర సమస్యలతో సతమతం అవుతోందని, సరిహద్దుల్లోతనకు అనుకూలమైన ప్రతి ప్రాంతంలోను అశాంతిని రేకెత్తించేకుట్రలుచేస్తోందన్నారు.

# రూ.50,700 కోట్లతో మధ్యప్రదేశ్‌లో అభివృద్ధి ప్రాజెక్టులు



## రాష్ట్రాల అభివృద్ధికి ప్రాజెక్టులే ముఖ్యం: ప్రధాని మోడీ

భోపాల్, సెప్టెంబరు 14: ఎన్నికలకు వస్తున్న మధ్యప్రదేశ్‌లోప్రధానిమోడీ భారీ అభివృద్ధిపథకాలను ప్రకటించారు. ప్రధాని తన పర్యటనలో గురువారం సుమారు 50,700 కోట్ల రూపాయలవిలువైన ప్రాజెక్టులకు బీనాలో శంకుస్థాపనచేసారు. రిఫైనరీ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌కు ప్రధాని శంకుస్థాపనచేసారు. నర్మదాపురంలో విద్యుత్తు, పునరుత్పత్తి విద్యుత్ ఉత్పత్తిజోన్, రత్లాంలో మెగా పారిశ్రామిక పార్కుకు కూడా శంకుస్థాపనచేసారు. ఇండోర్‌లో రెండు ఐటి పార్లుతోపాటు రాష్ట్రమంతటా వివిధ ప్రాంతాలలో ఆరు కొత్త ఇండస్ట్రియల్‌పార్కులకు శంకుస్థాపనచేసారు. ఈసందర్భంగా మోడీ మాట్లాడుతూ ఏదేశం, రాష్ట్రం అయినా అభివృద్ధి చెందాలంటే పారదర్శకత పాలన ఉండాలని, అవినీతిని నిర్మూలించాలని అన్నారు. భానిసమనస్తత్వం వీడి స్వతంత్ర విశ్వాసంతో ఇపుడు భారత్‌ముందకు పోతున్నదన్నారు. ప్రపంచాన్ని ఒకే చోటకు తీసుకురావడంలో భారత్ తన నేర్పును ప్రదర్శించడంతోపాటు విశ్వమిత్రగా ఉనికిలోకి వస్తోందని, ఆదరణకు నోచుకోకుండా ఉన్న వర్గాలకు పెద్ద పీటవేయడం అనేది ప్రభుత్వ మూలమంత్రంగా ఉందని మోడీ అన్నారు. రాణి దుర్గావతి 500వ జయంతిని వచ్చేనెల ఐదో తేదీ ఘనంగా పాటిస్తామన్నారు. సబ్‌కాసాథ్, సబ్‌కా వికాస్ నమూనామంత్రం ప్రస్తుతం ప్రపంచానికి మార్గదర్శకత్వం వహిస్తోందని ప్రజలు గుర్తుంచుకోవాలని ప్రధాని సూచించారు. బుందేల్‌ఖండ్‌యోధుల భూమి అని నెల రోజుల లోపే మధ్యప్రదేశ్‌లోని సాగర్‌ను సందర్శించిన సంగతిని ఆయన ప్రస్తావించారు. ఆత్మనిర్భర్ భారత్‌కు ఉన్న ప్రాధాన్యతనుప్రధాని నొక్కి చెపుతూ దిగుమతులను తగ్గించుకోవాలని, అదే సందర్భంలో పెట్రోలుకోసం, డీజిల్‌కోసం పెట్రో రసాయనిక ఉత్పత్తులకోసం భారత్ విదేశాలపై ఇప్పటికీ ఆధారపడుతోందని అన్నారు. బీనా రిఫైనరీలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ గురించి మాట్లాడుతూ పెట్రో రసాయనాల సంబంధిత పరిశ్రమలో ఆత్మనిర్భర్‌దిశగావేస్తున్న ఒక ముందడుగు అన్నారు. బీనా రిఫైనరీ కాంప్లెక్స్‌లో చిన్నరైతులకు, నవ పారిశ్రామికవేత్తలకు కూడా అవకాశాలిసుప్తుందన్నారు. మయువతకు వేలకొద్దీ ఉపాధి అవకాశాలు కూడా అందిస్తుందన్నారు. తయారీరంగం ప్రాధాన్యతను వివరిస్తూ ఈరోజు పదికొత్తప్రాజెక్టులు పనులు ప్రారంభం అయ్యాయన్నారు. నర్మదాపురం, ఇండోర్, రత్లామ్, బీనాల్లో ప్రాజెక్టులు మన పారిశ్రామిక సామర్థ్యానికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు. ఈకార్యక్రమంలో గవర్నర్ మంగూభాయ్‌పటేల్, సిఎం శివరాజ్‌సింగ్‌చౌహాన్, పెట్రోలియం గ్యాస్‌మంత్రి హార్దీప్‌సింగ్‌పూరీ తదితరప్రముఖులు ప్రధాని పర్యటనలో పాల్గొన్నారు.

# నేషనల్ జ్యుడిషియల్‌డేటాగ్రిడ్‌లోకి సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: దేశ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసుల ట్రాకింగ్‌కు తోడ్పాటును అందిం చేందుకు ఉపకరించే నేషనల్ జ్యుడి షియల్ డేటా గ్రిట్‌ప్లాట్‌ఫామ్ పరిధి లోకి సుప్రీంకోర్టుచేరిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రధాన న్యాయమూర్తిచేసిన ప్రకటనను ప్రధానిమోడీ స్వాగతించారు. దీనివల్ల కేసుల విచా రణలో పారదర్శకత పెరుగుతుం దని, మనదేశంలో న్యాయ వ్యవస్థలో సత్వర వృద్ధి నమోదవుతుందని ప్రధానిపేర్కొన్నారు. సర్వోన్నత న్యాయస్థానం, భారత దేశ ప్రధాన న్యాయమూర్తి డా.డివై చంద్రచూడ్ తీసుకున్న ఈ ప్రశంసనీయమైన నిర్ణయం ఇది అని కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ విధంగా ఉపయోగించుకోవడం వల్ల పార దర్శకత పెరుగుతుందని, దేశంలో న్యాయాన్ని అందచేసే వ్యవస్థల్లో గణ నీయమైన వృద్ధి నమోదవు తుందని ప్రధానిమోడీ సోషల్ మీడియాలో ట్వీట్‌చేసారు.

# ఎన్సీనాగలి గుర్తుపై లడఖ్ ఎల్జీయంత్రాంగానికి సుప్రీం చురకలు

## లడక్ కార్గిల్ మండలి ఎన్నికల్లో నాగలి గుర్తుపై పోటీకి అనుమతి




లేహ్:సెప్టెంబరు 14: లడక్‌పరిధిలోని లడక్ స్వతంత్రప్రతిపత్తి కొండప్రాంత అభివృద్ధిమండలి కార్గిల్ కేంద్రానికిఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్‌కు నాగలి గుర్తును తిరస్కరించడంపై సుప్రీంకోర్టు లెఫ్టినెంట్ గవర్నర్‌పాలనా యంత్రాంగానికి చురకలు వేసింది. ఎన్సీ టికెట్‌పై పోటీచేస్తున్న అభ్యర్థులకు ఆ పార్టీ నాగలి గుర్తును కేటాయించింది. అయితే ఈ గుర్తును లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం స్తంభింపచేయడంపై ఎన్సీ సుప్రీంలో దాఖలుచేసినపిటిషన్‌పై విచారణజరిపిన బెంచ్ ఎల్జీ కార్యాలయానికి చురకలు అంటించింది. లడక్ అంతకుముంద నిర్దేశించిన పోలింగ్ తేదీ ఈనెల పదవ తేదీని పక్కనపెట్టి కొత్తగా మళ్లీఎన్నికల తేదీని నిర్ణయించాలని ఆదేశించింది. అంతేకాకుండా ఎన్సీ పార్టీకి నాగలి గుర్తును సాధించుకునే ప్రాథమిక హక్కు ఉందని అభిప్రాయపడింది. లడక్ పాలనాయంత్రంగా అప్పీలును డిస్మిస్‌చేస్తూ కోర్టు కాలాన్ని వృధా చేసారని లక్ష రూపాయలు జరిమినా కూడా విధించింది. ఇందుకు సంబంధించి లడక్ పాలనా యంత్రాంగం కొత్తగా అక్టోబరు నాల్గవ తేదీని కొత్త పోలింగ్ తేదీగా ప్రకటించింది. జమ్ముకాశ్మీర్, లడక్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలుచేయడంలో ఎల్జీ కార్యాలయం విఫలం అయిందని, గతంలోనే జారీచేసిన రెండు ఉత్తర్వులు ఎందుకు పాటించలేదని ఆగ్రహం వ్యక్తంచేసింది. మొదటి ఉత్తర్వులు ఆగస్టు9న సింగిల్‌బెంచ్ జారీచేస్తే రెండో ఉత్తర్వులను గతనెల 14వ తేదీ ఇద్దరుసభ్యుల బెంచ్ జారీచేసింది. ఈ రెండు ఉత్తర్వుల్లోను ఎన్సీకి నాగలిగుర్తును పొందే హక్కు ఉందని, లడక్‌లోఈగుర్తుపై పోటీచేసేందుకు అర్హత ఉందని వెల్లడించింది. ఎన్నికల సంఘం వద్ద నాగలిగుర్తును అప్పటికే ఎన్సీ పార్టీ రిజిష్టరుచేసుకుంది. అయితే ఇందుకు సంబంధించి పాలనాయంత్రాంగం సుదీర్ఘకాలం జాప్యంచేయాల్సి వచ్చిందో తెలియజేయాలన్నారు.

# జ్ఞానవాపి సర్వేలో గుర్తించిన వస్తువులు భద్రపరచండి

## పురావస్తుశాఖకు వారణాసి కోర్టు ఆదేశం

వారణాసి, సెప్టెంబరు 14: జ్ఞానవాపి మసీదు సర్వేలో పురావస్తుశాఖ గుర్తించిన అన్ని అంశాలు, అన్ని చిహ్నాలను భద్రంగా నిక్షిప్తంచేయాలని అలాగే వారికి లభించిన గుర్తులు, చిహ్నాలను జాబితా రూపొందించి కాపీలు కోర్టుకు అందించాలని, అలాగే జిల్లాకోర్టుకుసైతం అందించాలని వారణాసి కోర్టు మేజిస్ట్రేట్ గురువారం ఉత్తర్వులు జారీచేసారు. ఈఉత్తర్వులను జిల్లా జడ్జి ఎకె విశ్వేశ జారీచేసారు. హిందు సంఘాలనుంచి దాఖలయిన పిటిషన్లు విచారించిన జడ్జి మొత్తం ఆవరణలో సర్వేచేసిన పురావస్తుశాఖ తమకు లభించిన అన్ని వస్తువులను భద్రపరచాలని సూచించారు. ఈకేసుకు సంబంధం ఉన్న అన్ని అంశాలు, వస్తువులను హిందూ మతానికి సంబంధించినవిగా గుర్తించిన వాటిని భద్రపరచాలనిసూచించారు. అంతేకాకుండా తమకు లభించిన అన్ని వస్తువుల వివరాలను జాబితాచేసి కాపీలు కోర్టుకు అందించాలని సూచించారు. ఈనెల 8వ తేదీ జిల్లాకోర్టు పురావస్తుశాఖకు అదనంగా నాలుగు వారాలు గడువు ఇచ్చి కోర్టు ఆదేశించిన శాస్త్రీయసర్వేను పూర్తిచేయాలని ఆదేశించింది. ఉత్తరప్రదేశ్‌లోని ఈ జ్ఞానవాపి మసీదు సర్వే ఇపుడు కొనసాగుతోంది. హిందు సంఘాలనుంచి దాఖలయిన పిటిషన్లలో ఒక పిటిషనర్ రాఖీసింగ్ అంజుమన్ ఇత్తెజామియా మసీదు కమిటీ జ్ఞానవాపి మసీదును నిత్యం పర్యవేక్షిస్తోందని, సాక్ష్యాలు చెరిపేసే కుట్రలు కూడా చేయవచ్చని పేర్కొన్నారు. హిందూ మతానికి సంబంధించిన సాక్ష్యాలను తారుమారుచేస్తే కేసు విచారణకు కష్టం అవుతుందని, అందువల్ల కోర్టు ఇందుకు సంబంధించి మొత్తం జ్ఞానవాపి స్థలంపై ఉత్తర్వులు జారీ చేయాలని అభ్యర్థించారు. అంతేకాకుండా హిందూ గుర్తులను చెరిపేసేందుకు జ్ఞానవాపి మసీదుకమిటీ ప్రయత్ని స్తోందని, సర్వేలో వీటిని కనపడకుండాచేయాలనిచూస్తోందని ఆయన కోరారు. సాక్ష్యాలు చెరిపేసామనడం వాస్తవ దూరమని, ముస్లింలు ప్రార్థనలకు ఈసర్వే వల్ల ఆటంకాలు ఏర్పడుతున్నాయని మసీదుకమిటీ వాదించింది. ప్లాట్‌నంబర్ 9130లో ఉన్న మసీదు స్థలం వక్ఫ్‌భూమి అనివారణాసి ముస్లింలు ప్రార్థనలు చేసుకుంటారని కమిటీ ఆరోపించింది. అయితేసర్వేలో భాగంగా వాజుఖానాప్రాంతాన్ని సుప్రీంకోర్టు మినహాయించింది.



# సనాతన ధర్మంపై ఇక మాట్లాడకండి

## డిఎంకె శ్రేణులకు స్టాలిన్ సూచన

చెన్నై, సెప్టెంబరు 14: సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ దూషణగా మాట్లాడుతూ వ్యాఖ్యలు చేసిన ఇన్ని రోజుల తర్వాత దీనిపై ఆ రాష్ట్ర సిఎం, ఉదయనిధి తండ్రి ఎంకెస్టాలిన్ స్పందించారు. హిందువులు అనుసరించే సనాతన ధర్మాన్ని డెంగీ, మలేరియా, ఎయిడ్స్ వ్యాధులతో పోలుస్తూ, దీన్ని సమాజం నుంచి నిర్మూలించాలంటూ ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యానించడం తెలిసిందే. దీనిపై కేంద్ర మంత్రుల నుంచి, ఎంతో మంది తీవ్రంగా స్పందించారు. తన వ్యాఖ్యల ద్వారా ఉదయనిధి దేశవ్యాప్త చర్చకు తెరతీశారు. దీనిపై తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్ స్పందిస్తూ సనాతన ధర్మంపై చర్చకు దూరంగా ఉండాలంటూ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సనాతన ధర్మానికి మద్దతుగా స్పందించాలంటూ ప్రధాని మోడీ తన కేబినెట్ మంత్రులకు కొన్ని రోజుల క్రితం సూచించారు. దీనిపై రాజకీయ ప్రయోజనం పొందేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పడానికి ఇది స్పష్టమైన ఉదాహరణ. ఒక కేంద్రమంత్రి ప్రతి రోజూ సనాతనధర్మంపై మాట్లాడుతూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. బిజెపి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు చేస్తున్న ట్రాప్‌లో మనం పడిపోకూడదు అని స్టాలిన్ వివరించారు. బిజెపి అవినీతిని ప్రధానంగా ప్రస్తావించాలంటూ సూచించారు. కళంకిత, మతతత్వ, నిరంకుశ బిజెపి ప్రభుత్వం నుంచి దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కష్టపడి పనిచేయాలని కోరారు.

# మీడియా పై ఇండియా కూటమి ఆంక్షలు

## టివి ఛానళ్లు, యాంకర్లు, షోల బహిష్కరణ



న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఎ కూటమిపై పోరాటాన్ని మరింత ముమ్మరం చేసిన ప్రతిపక్ష ఇండియా కూటమి భవిష్యత్ కార్యాచరణపై వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా కులగణనచేపట్టాలని కొత్త అంశాన్ని తెరపైకి తీసుకువచ్చిన ఇండియా కూటమి తమకు వ్యతిరేకంగా ప్రచారం చేసే మీడియాపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది. ఇందులో భాగంగానే ప్రతిపక్ష పార్టీలకు వ్యతిరేకంగా వార్తలు ప్రసారం చేసే టివి ఛానళ్లు, యాంకర్లు, టివిషోలపై బహిష్కరణ వేటు వేయాలని నిర్ణయం తీసుకున్నాయి. ఈ క్రమంలోనే ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన అధికార ప్రతినిధులు ఎవరూ కొన్ని మీడియా సంస్థల్లో డిబేట్లు, చర్చల్లో పాల్గొనకూడదని నిర్ణయం తీసుకున్నారు. ఇండియా కూటమికి వ్యతిరేకంగా ప్రచారం చేసే మీడియా సంస్థలు, వ్యక్తులపై నిషేధం విధించేందుకు ఇండియా కూటమి సమన్వయ కమిటీకి చెందిన ఒక సబ్ కమిటీ చర్యలు చేపడుతుందని ఢిల్లీలోని శరద్‌పవార్ నివాసంలో నిర్వహించిన భేటీ తర్వాత ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ వెల్లడించారు. ఈ కో ఆర్డినేషన్ కమిటీలోని సబ్ కమిటీ దేశంలోని ఏఏ ఛానళ్లు, యాంకర్లు, షోలపై నిషేధం విధించాలనే జాబితాను త్వరలోనే సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మీడియాలోని ఒక వర్గం దేశంలోని విపక్ష పార్టీలపై పదే పదే అబద్ధపు ప్రచారాలు, వార్తలు ప్రసారంచేస్తున్నాయని ఇండియా కూటమి నేతలు ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన భారత్ జోడో యాత్రకు కొన్ని మీడియా సంస్థలు తక్కువ కవరేజీ ఇచ్చినట్లు కాంగ్రెస్ విమర్శలు చేసింది. కొన్ని మీడియా ఛానళ్ల కవరేజీ లేకున్నా ప్రజలు, సోషల్ మీడియాలో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు విశేష స్పందన లభించిందని కాంగ్రెస్ వెల్లడించింది. దేశంలోని పలు ప్రధాన మీడియా సంస్థలు కావాలనే భారత్ జోడో యాత్రను పట్టించుకోలేదని రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్ తీవ్ర విమర్శలు చేశారు. నరేంద్రమోడీకి, బిజెపికి మద్దతు తెలుపుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర వార్తలను ప్రసారం చేయలేదని ఆరోపించారు. ఒక నెల రోజుల పాటు మీడియా సంస్థల్లోని టివి షోల్లో జరిగే డిబేట్లకు తమ అధికార ప్రతినిధులను పంపకూడదని నిర్ణయించినట్లు కాంగ్రెస్ సీనియర్ నేత రణ్‌దీప్ సూర్జేవాలా వెల్లడించారు.

# లైవ్ రిపోర్టింగ్ చేస్తున్న విలేకరిపట్ల అసభ్య ప్రవర్తన - యువకుడి అరెస్టు!



మాడ్రిడ్, సెప్టెంబరు 14: లైవ్ రిపోర్టింగ్ చేస్తున్న విలేకరితో ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఆమెను అసభ్యంగా తాకుతూ అనుచితంగా ప్రవర్తించాడు. స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర దుమారం రేపింది. మాడ్రిడ్‌లోని ఓ దుకాణంలో ఇటీవల చోరీ జరిగింది. ఆ ఘటనపై రిపోర్టింగ్ చేసేందుకు స్థానిక క్యూట్రో ఛానల్‌కు చెందిన ఓ మహిళా జర్నలిస్ట్ అక్కడకు వెళ్లారు. దొంగతనం జరిగిన స్టోర్ ముందు నిలుచుని తన టివి చానల్‌కు లైవ్ రిపోర్టింగ్ చేస్తుండగా ఓ వ్యక్తి ఆమె వద్దకు వచ్చాడు. వెనుక నుంచి ఆమెను అసభ్యంగా తాకి వేధింపులకు పాల్పడ్డాడు. ఆమె వాటిని పట్టించుకోకుండా తన రిపోర్టింగ్ కొనసాగించినా ఆ వ్యక్తి మాత్రం అక్కడి నుంచి వెళ్లలేదు. అంతలో ఛానల్‌లో ఉన్న ప్రోగ్రామ్ హోస్ట్ దీని గురించి ఆ విలేకరిని అడగ్గా అప్పుడు ఆమె ఇబ్బంది పడుతూ జరిగిన విషయం చెప్పారు. కానీ, ఆ వ్యక్తి మాత్రం తానేమీ చేయలేదంటూ బుకాయించాడు. అంతటితో ఆగకుండా ఆమెను మళ్లీ తాకే ప్రయత్నం చేశాడు. ఆమె గట్టిగా వ్యతిరేకించడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడంతో ఈ ఘటనపై తీవ్ర దుమారం రేగింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు రెండు రోజుల తర్వాత నిందితుడిని అరెస్టు చేశారు. కాగా ఇటీవల స్పెయిన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు లూయిస్ రుబియాలెస్ ఓ ఫుట్‌బాల్ క్రీడాకారిణిని పెదవులపై ముద్దాడిన ఘటన తీవ్ర వివాదాస్పదమైన వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.



# స్కూల్‌కెళ్తున్న విద్యార్థుల పడవ బోల్తా

## 14 మంది చిన్నారులు గల్లంతు

ముజఫర్‌పూర్, సెప్టెంబరు 14: బీహార్‌లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ముజఫర్‌పూర్ జిల్లాలో విద్యార్థులు ప్రయాణిస్తున్న ఓ పడవ గురువారం ఉదయం భాగమతి నదిలో బోల్తాపడింది. ఈ ఘటనలో 14మందికిపైగా చిన్నారులు గల్లంతయ్యారు. పొరుగు గ్రామంలో ఉన్న పాఠశాలకు విద్యార్థులు పడవలో వెళ్తుండగా, ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో పడవలో 32 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రమాదం విషయం తెలియగానే స్థానికులు నాటు పడవలతో సహాయక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.

ఇప్పటి వరకు మొత్తంగా 18 మంది విద్యార్థులను కాపాడగా, మరో 14 మంది ఆచూకీ గల్లంతైంది. వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ముజఫర్‌పూర్ పర్యటనలోనే ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తంచేశారు.

# ఢిల్లీ పిసిసి చీఫ్‌గా అర్వీందర్‌సింగ్ లవ్లీ బాధ్యతలస్వీకరణ




న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొత్తగా నియమితుడయిన అర్వీందర్‌సింగ్ లవ్లీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అస్థిరపాలననుంచి దేశాన్ని విముక్తిచేసేందుకు పార్టీని ఢిల్లీపరిధిలో మరింత పటిష్ఠంచేసేందుకు శక్తివంచన లేకుండాపనిచేస్తానని లవ్లీ ఈసందర్భంగా వెల్లడించారు. గతంలో 2015లో ఒకపర్యాయం అర్వీందర్‌సింగ్ లవ్లీని డిపిసిసి అధ్యక్షుడిగా తప్పుకోమని చెప్పడంతో ఆయన పార్టీని వీడి బిజెపిలో చేరారు. అయితే కేవలం తొమ్మిది నెలల్లోనే మళ్లీ కాంగ్రెస్ పార్టీలోచేరారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూప్రాంతంలో ఏర్పాటుచేసిన పార్టీ కార్యక్రమంలో లవ్లీ లాంఛనంగా బాధ్యతలుచేపట్టారు. ఈసందర్భంగా లవ్లీ మాట్లాడుతూ హైకమాండ్ తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తానని, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయబోనని ఆయన అన్నారు. పార్టీని పటిష్ఠంచేయడంతోపాటు దేశాన్ని బిజెపి అందిస్తున్న అస్థిరపాలననుంచి విముక్తిచేసేందుకు పార్టీ ఆదేశాలు శిరసావహిస్తానని చెప్పారు. దేశాన్ని రక్షించుకునేందుకు ప్రజలందరూ ముందుకురావాలని, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడోయాత్ర స్ఫూర్తిగా సమిష్టికృషి చేయాలని అన్నారు. షీలా దీక్షిత్ ఆధ్వర్యంలోని ఢిల్లీప్రభుత్వంలో 1998 నుంచి 2013 వరకూ ఆయన కేబినెట్‌మంత్రిగా మూడు పర్యాయాలు పనిచేసారు. తూర్పు ఢిల్లీలోని గాంధీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఎన్నికవుతూ వస్తున్న లవ్లీసింగ్ రాజకీయ వర్గాల్లో అత్యంత శక్తివంతమైన సిక్కునేతగా పేరుపొందారు. రవాణా, విద్యాశాఖ, రెవెన్యూ, పట్టణాభివృద్ధి వంటి కీలక మంత్రిత్వశాఖల బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం హైకమాండ్ ఆదేశాలతో ఆయన ఢిల్లీ పిసిసి అధ్యక్షుడి బాధ్యతలను చేపట్టారు.

# 75% ఉద్యోగులను తొలగిస్తా.. ఎఫ్‌బిఐని మూసేస్తా!: వివేక్



వాషింగ్టన్, సెప్టెంబరు 14: రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న భారత సంతతి వ్యక్తి వివేక్ రామస్వామి (38) ప్రైమరీ పోటీలో పలు కీలక ప్రతిపాదనలు చేశారు. 2024 ఎన్నికల్లో తాను గెలిస్తే కేంద్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న వారిలో 75శాతం మందిని తొలగిస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎఫ్‌బిఐ వంటి అనేక సంస్థలను మూసివేస్తానని అన్నారు. ఓ అమెరికన్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన వివేక్, విద్యాశాఖ, ఎఫ్‌బిఐ వంటి విభాగాలే తన లక్ష్యమన్నారు. విద్యాశాఖ, ఎఫ్‌బిఐ, బ్యూరో ఆఫ్ ఆల్కహాల్, పొగాకు, ఆయుధాలు పేలుడు పదార్థాలు, అణు నియంత్రన కమిషన్, ఐఆర్‌ఎస్, కామర్స్ డిపార్ట్‌మెంట్స్ లక్ష్యంగా తాను పనిచేస్తానని వివేక్ రామస్వామి పేర్కొన్నారు. ‘అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే పని మొదలుపెడతాం. యేడాది చివరి నాటికి 50 శాతం మంది ఉద్యోగులను తొలగించాలని భావిస్తున్నాం. అయితే ఈ ఉద్యోగుల్లో 30శాతం మంది వచ్చే ఐదేళ్లలో పదవీ విరమణ పొందనున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి’ అని వివేక్ రామస్వామి అన్నారు. సంఖ్య పెద్దగా కనిపిస్తున్నప్పటికీ, అందులో ఎటువంటి సందేహం లేదన్నారు. వచ్చే నాలుగేళ్లలో ప్రస్తుతమున్న 22 లక్షల మంది ఉద్యోగుల్లో 75శాతం మందిని తగ్గించడమే తమ లక్ష్యమని వివేక్ రామస్వామి పేర్కొన్నారు.‘ ఈ పని పూర్తి చేయాలంటే, సలహాదారులు, ఉన్నతాధికారుల్లో పాతుకుపోయిన ఎన్నో అపోహాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇదో కంపెనీలో పనిచేయడంతో సమానం. సిఇఒకు చెప్పకుండా హెచ్‌ఆర్ విభాగం ఎటువంటి నిబంధనలు రూపొందించదు. ఫెడరల్ ప్రభుత్వం కూడా ఇదేవిధంగా పనిచేసుతనంది. అధ్యక్షులుగా పనిచేసిన రొనాల్డ్ రీగన్ నుంచి డొనాల్డ్ ట్రంప్ వరకు ఇదే ఆలోచన చేశారు. ఈ క్రమంలో విస్తృత చర్యలు తీసుకున్న డొనాల్డ్ ట్రంప్‌నకు నేను క్రెడిట్ ఇస్తాను’ అని వివేక్ రామస్వామి పేర్కొన్నారు. అమెరికా ఫెడరల్ విభాగంలో ప్రస్తుతం 22.5 లక్షల మంది ఉద్యోగులున్నారు. వారిలో 75శాతం మంది తొలగించడమంటే 16 లక్షల మందికి ఉద్వాసన పలకాల్సి వస్తుంది.

# కొట్టుకొస్తున్న వేలాది శవాలు - లిబియా విలయంలో 20వేల మంది మృతి!



డెర్నా, సెప్టెంబరు 14: ఆఫ్రికా దేశం లిబియా డేనియల్ తుపాను సృష్టించిన జల విలయం పెను విషాదాన్ని మిగిల్చింది. మెరుపు వరదల ధాటికి వేల మంది కొట్టుకుపోగా, ఇప్పుడు ఆ మృతదేహాలు తీరానికి కొట్టుకొస్తున్నాయి. ఈ ప్రళయంలో మొతనంగా 20వేల మంది వరకు మృతి చెంది ఉంటారని అధికారలు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే దొరికిన మృతదేహాల సంఖ్య 50వేలు దాటేసిన విషయం విదితమే. వరదల ధాటికి రెండు డ్యామ్‌లు కొట్టుకుపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. వరద కారణంగా వేల సంఖ్యలో ఇళ్లు తుడిచిపెట్టుకుపోయాయి. దీంతో ఎటు చూసినా శవాల దిబ్బలే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా తూర్పు లిబియాలోని డెర్నా నగరంలో వీధుల్లో మృతదేహాలు గుట్టలుగా పడి ఉన్నాయి. ఇక ఈ వరద వేలాది మందిని సముద్రంలోకి ఈడ్చుకెళ్లింది. ఇప్పుడా మృతదేహాలు తిరిగి తీరానికి కొట్టుకొస్తున్నాయని స్థానిక మంత్రి ఒకరు తెలిపారు. దీంతో సముద్ర తీరం శవాల కుప్పగా మారింది. ఇప్పటికే ఈ విపత్తులో 5,300లకుపైగా మృతదేహాలను అధికారులు గుర్తించారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారు. మొత్తంగా ఈ ప్రళయంలో 18 వేల నుంచి 20వేల వరకు మృతి చెంది ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు డెర్నా మేయర్ అబ్దుల్‌మేనమ్ అల్ ఘైతి మీడియాకు తెలిపారు. డెర్నాలో మృతదేహాలను భద్రపరిచే పరిస్థితి లేకపోవడంతో ఇతర నగరాల్లోని మార్చురీలకు తరలిస్తున్నారు.





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




## 16న నిడదవోలుకు సిఎం జగన్ రాక

### -వైఎస్ఆర్ కాపు నేస్తం లబ్దిదారుల అకౌంటుకు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఈ నెల 16 వ తేదీ నిడదవోలు పట్టణంలో నిర్వహించు రాష్ట్ర స్థాయి "వైఎస్సార్ కాపు నేస్తం" లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో నగదు బదలీ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

**ముందస్తు పర్యటన వివరాలు :**

ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఈనెల 16 వ తేదీ శనివారం ఉ. 9.30 గం.లకు తాడేపల్లి గుంటూరు జిల్లా లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి ఉ. 9.35 గం.లకు తాడేపల్లి హెలిప్యాడ్ చేరుకుంటారు.ఉ.9.40 గం.లకు తాడేపల్లి నుంచి హెలీకాప్టర్ లో బయలుదేరి ఉ. 10.10 గం.లకు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు చేరుకుంటారు. అనంతరం ఉ.10.10 నుంచి 10.20 గం. వరకు ప్రజా ప్రతినిధులతో కలవడం జరుగుతుంది. అనంతరం ఉ.10.20 గం.లకు రోడ్డు మార్గాన (రోడ్ షో) బయలుదేరి ఉ.10.30 గం.లకు సెయింట్ ఆంబ్రోస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సభా వేదికకు చేరుకుంటారు.అనంతరం ఉ. 10.35 నుంచి ఉ.12.05 గం.ల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం మ.12.10 గం.లకు తిరిగి రోడ్డు మార్గాన హెలీప్యాడ్ చేరుకొని మ.12.40 గంటల వరకు స్థానిక నాయకులతో మాట్లాడతారు. అనంతరం మ. 12.45 గం.లకు హెలీకాప్టర్ లో బయలుదేరి మ. 1.25 గం.లకు తాడేపల్లి లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారని సమాచారశాఖ కార్యాలయం నుండి తెలిపారు.

## ఏఎంసీ స్థలం కోసం అన్వేషణ

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త):**



అమలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన భవన నిర్మాణం కోసం ఇటు పాలకవర్గం, అటు అధికారులు అన్వేషణ ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ గా దంగేటి డోలమణి బాధ్యతలు స్వీకరించిన రోజునుండే ఏఎంసీ భవన నిర్మాణ స్థలం కోసం పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తున్నారు. ప్రమాణస్వీకారం రోజునే ఏఎంసీ కోసం స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలంటూ వేదికపైనే జిల్లా ఇంచార్జ్ మంత్రి జోగి రమేష్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ లను కోరారు. అంతటితో కాకుండా రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ ను ఏఎంసీ చైర్మన్ డోలమణి రుద్ర దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కెట్ కమిటీ భవనం నిర్మించుకునేందుకు స్థలం కేటాయించడమే కాకుండా అందుకు సంబంధించి నిధులు కూడా మంజూరు చేయాలని కోరారు. అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఎట్టకేలకు వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన రైతు బజార్ లో ఖాళీగా ఉన్న స్థలాన్ని చైర్మన్ డోలమణి రుద్ర దంపతులు, మార్కెటింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఏడిఎం విశాలాక్షి, మార్కెట్ కమిటీ సెక్రటరీ వి రామకృష్ణలు గురువారం పరిశీలించారు. ఏదేమైనా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తొలి నాళ్లలోనే ఏఎంసీకి పక్కా భవనం నిర్మించేందుకు చైర్మన్ దంపతులు చేస్తున్న కృషిని ప్రతీ ఒక్కరు కొనియాడుతున్నారు.

## 'జగన్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయ్'

**గోపాలపురం సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త):**



సీఎం జగన్ అరాచక పాలన అంతమొందించడానికి రోజులు దగ్గర పడ్డాయని నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. అరెస్టై రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉన్న చంద్రబాబును కలిసేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ, నారా లోకేష్ వెళ్లిన సందర్భంలో టీడీపీ, జనసేన కలిసి పని చేస్తుందని వచ్చే ఎన్నికల్లో కూడా కలిసి పోటి చెస్తుందని పవన్ ప్రకటించారు. దింతో నియోజకవర్గ ఇంచార్ సువర్ణరాజు, జనసేనానిలు గోపాలపురంలో టీడీపీ శ్రేణులు చేస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరానికి వచ్చి తమ సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు. గురువారం మండలంలోని వెళ్లచింతలగూడెం, పెద్దాపురం గ్రామ టీడీపీ కార్యకర్తలు దీక్షలో గురువారం కూర్చున్నారు. ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన 22 మంది ముఖ్యమంత్రుల్లో ఎవరు కూడా ఇంత దారుణమైన పరిపాలన చెయ్యలేదని ఎద్దేవ చెసారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అందలంపై కూర్చుంటే సరికాదని, ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఎంతో చరిత్ర కలిగిన కాంగ్రెస్ నే ఈ రాష్ట్ర ప్రజలు డిపాజిట్లు లేకుండా ఓడించారని ఈ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని అన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు కలవడం రాష్ట్రానికి శుభ సూచికమని వచ్చే ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీతో విజయం సాధిస్తామని సువర్ణరాజు ధీమా వ్యక్తం చేశారు. ఆయనతో పాటు పోసిన గణపతి, వడ్డీ రాంలీలాధర్, సత్యానారయణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ దీక్షా శిబిరాన్ని టీడీపీ ఇంచార్జ్ మద్దిపాటి వెంకట్రాజు కూడా సందర్శించారు. కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

# వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపి

# కలిసి పోటీచేస్తాం..

### -చంద్రబాబు అరెస్టు రాజకీయ కుట్ర..
### -జగన్ నీకు ఇక ఆరు నెలలే..యుద్ధమే..
### - చంద్రబాబుతో పవన్ కళ్యాణ్, లోకేష్, బాలకృష్ణ ములాఖత్
### -జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):**

నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో అరాచక పాలన చూస్తున్నామని అందులో భాగంగానే మాజీ సీఎం చంద్రబాబుపై అక్రమంగా కేసులు పెట్టి అన్యాయంగా రిమాండ్ కు పంపారని ఈ దుర్మార్గానికి నిరసనగానే నేను చంద్రబాబు గారికి సంఘీభావాన్ని ప్రకటించడానికే వచ్చానని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు.రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తో పవన్ కళ్యాణ్, నారా లోకేష్, నందమూరి బాలకృష్ణ ములాఖాత్ అనంతరం మీడియాతో మాట్లాడుతూగత ఎన్నికల్లో చంద్రబాబుకు నాకు విధానాల పరంగా భిన్నమైన ఆలోచనలు ఉండబట్టే విడిగా పోటీ చేశామని అడ్డగోలుగా రాష్ట్ర విభజన జరగడంతో అప్పుడు ఏమీ తెచ్చుకోలేకపోయామని, రాష్ట్రానికి కాంగ్రెస్ న్యాయం చేయలేకపోయిందని సగటు మనిషివేదననే నేను గతంలో మాట్లాడానన్నారు. నా విధానాలు కొందరికి ఇబ్బంది కలగవచ్చు. దక్షిణ భారతంలో నేను మొదటగా మోడీకి మద్ధతు తెలిపానని దేశానికి బలమైన నాయకుడు కావాలని అందుకే మోడీకి మద్ధతు తెలిపా నన్నారు. మా నాన్న అస్తికలు గంగానదిలో కలిపే సమయంలో ముంబైలో బాంబు దాడి జరిగిందని. తర్వాత పార్లమెంట్ పైనా దాడి జరిగిందని అందుకే బలమైన నాయకుడు మోడీ అనుకుని మద్ధతు తెలిపారని పవన్ వివరించారు. నేను మోడీకి మద్ధతు తెలిపితే నన్ను కొందరు తిట్టారు. ఆనాటి నుండి ఈనాటి వరకూ మోడీ పిలిస్తేనే ఆయన వద్దకు వెళ్లాను. దేశ సమగ్రత, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మాట్లాడానని ఆనాడు టీడీపీకి మద్ధతు తెలపడానికి కూడా కారణం ఏపి విభజన కష్టాల్లో ఉందని. చంద్రబాబు అనుభవాన్ని,శక్తి, సామర్థ్యాలను నేను ఎప్పుడూ తక్కువ చేయలేదని చంద్రబాబుతో గత ఎన్నికల సమయంలో నేను విభేదించింది కేవలం హెూదా విషయంలోనే పాలసీ పరమైన విభేదాలతోనే మేము విడిపోయామన్నారు. చంద్రబాబు వ్యక్తిగతాన్ని నేను ఏనాడూ విమర్శించలేదని ఒక బ్యాంకులో కింద స్థాయి వ్యక్తి చేసిన తప్పుకు బ్యాంక్ చైర్మన్ ను కారణం చేస్తామా అని ప్రశ్నించారు.ఇలా అకారణంగా అరెస్టులు చేస్తే ఏ సీఎం కూడా ఫైళ్లపై సంతకాలు చేయరు గతంలో కొన్ని రాష్ట్రాల్లో పాలసీ అమలు చేశారు, వాటి మన రాష్ట్రం లోనూ ప్రాతిపదికనే అమలు చేశారు. తప్పులు జరిగితే సంబంధిత వ్యక్తులను విచారించాలి. కోట్లాది రూపాయల ఆదాయం వచ్చే సైబరాబాద్ నిర్మించిన వ్యక్తికి రూ.371 కోట్లతో అక్రమాలు జరిగాయని అభియోగం మోపి జైల్లో పెట్టడం సమంజసం కాదని, అక్రమాలు జరిగితే ఈడీ కదా విచారించాలి.ప్రభుత్వం ఇలా ఎందుకు చేస్తోంది. ఈ కేసులు పెట్టిస్తున్న జగన్ పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని విమర్శించారు.చంద్రబాబుతో గతంలో నాకు విభేధాలున్నది కేవలం విధానం పరంగానే ఈరోజు చంద్రబాబుపై అభియోగాలు మోపిన వ్యక్తి లాల్ బహదూర్ శాస్త్రినా లేక వాజ్ పేయ్ నా అన్నారు.జగన్ పై ఈడీ అభియోగాలు మోపింది.దేశం దాటి పోవాలంటే కోర్టు అనుమతి కావాలి. జగన్ రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని. వలంటీర్ల ద్వారా డేటా చోరీ చేస్తున్నాడంటే రాజ్యాంగ ఉల్లంఘనే అన్నారు. రాష్ట్రంలో ఉపాధి కల్పన, అభివృద్ధి ఉందా, సీపీఎస్ రద్దు, మద్యాన్ని నిషేధించా,డా2.3 లక్షల ఉద్యోగాలిస్తానని ఎన్నికల ముందు చెప్పాడు..ఇచ్చాడా.ఏ హామీ నిలబెట్టుకోని వ్యక్తి ఇప్పుడు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని మద్యంలో 3వ వంతు లాభం వారికే వెళ్తోందని విమర్శించారు. శాంతిభద్రతల గురించి ఎవరూ ప్రశ్నించ కూడదా ప్రజలకు సంబంధించి అందరితో విభేదిస్తా.. నన్ను రాష్ట్ర సరిహద్దుల్లో ఆపేశారు, రోడ్ల మీద తిరగకూడదా ఇంట్లో కూర్చోవాలని కండీషన్లు పెడుతున్నారని అధికారులు కూడా ఆలోచించుకోవాలని పవన్ సూచించారు. వైసీపీ పాలన భరించలేకే వైసీపీ వ్యతిరేక ఓటును చీలనివ్వనని 2021 లో చెప్పా పరిపాలన సరిగా చేస్తే నేను లోకేష్, బాలకృష్ణ మధ్య ఇలా నిలబడాల్సిన పనిలేదు, నేను ఇలా నిలబడేలా వైసీపీనే పరిస్థితులను క్రియేట్ చేసిందన్నారు.

మిగతా 8 లో

# మా తీరాలు..

# అందమైన ప్రకృతి దృశ్యాలు

### 16 న ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీన్-అప్ డే
### -ఐసిజి అసిస్టెంట్ కమిషనర్ మధు
### ఇండియన్ కోస్ట్ గార్డ్ ఎకోలాస్టిక్ మల్టీ-సిటీ బీచ్ క్లీనప్ డ్రైవ్
### చెన్నై, కాకినాడ, వైజాగ్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**

ఇండియన్ కోస్ట్ గార్డ్ ఎకోలాస్టిక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ కు చెందిన బయోప్లాస్టిక్స్ తయారీ బ్రాండ్ లిమిటెడ్ ఎడిషన్ సెప్టెంబరు 16న బీచ్ క్లీన్-అప్ డ్రైవ్ ను మూడు నగరాల్లో ఒకేసారి అమలు చేయనున్నట్లు చెన్నై, కాకినాడ వైజాగ్. ఈ చొరవ మన సహజ పర్యావరణాన్ని పరిరక్షించడానికి మన ఒడ్డున సమాజ నిశ్చితార్థాన్ని పెంపొందించడానికి ఎకోలాస్టిక్ యొక్క నిబద్ధతకు నిదర్శనమని ఐసిజి అసిస్టెంట్ కమిషనర్ ఎం.మధు అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూబీచ్ క్లీన్-అప్ డ్రైవ్ అనేది సముద్ర కాలుష్యం యొక్క క్లిష్టమైన సమస్యను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తో మన తీరప్రాంత పర్యావరణ వ్యవస్థలపై దాని ప్రతికూల ప్రభావాలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుందని, పర్యావరణ పరిరక్షకులుగా, ఎకోలాస్టిక్ మన అందమైన బీచ్లపై అవగాహన కల్పించడం, చర్య తీసుకోవడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలు ఇతర కాలుష్య కారకాల ప్రభావాన్ని తగ్గించాల్సిన తక్షణ అవసరాన్ని గుర్తించిందన్నారు.ఇండియన్ కోస్ట్ గార్డ్ (%×జ+%), థెమారిటైమ్ లా ఎన్ఫోర్స్మెంట్, సెర్చ్ %ఱ% రెస్క్యూ ఏజెన్సీ ఆఫ్ ఇండియా, ప్రాదేశిక జలాల భద్రత, భద్రతకు బాధ్యత వహిస్తుందన్నారు. భారతదేశం యొక్క అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అత్యంత విశ్వసనీయ బయోప్లాస్టిక్స్ తయారీదారు ఎకోలాస్టిక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్తో కలిసి పని చేస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్లను భర్తీ చేయాలనే లక్ష్యంతో ఉన్న బ్రాండ్ వంద శాతం కంపోస్టబుల్, పర్యావరణ అనుకూలమైన మొక్కజొన్న పిండితో తయారు చేయబడిన ఉత్పత్తుల పోర్ట్ఫోలియోను కలిగి ఉందన్నారు. "మా తీరాలు బీచ్లు కేవలం అందమైన ప్రకృతి దృశ్యాల కంటే ఎక్కువబీ అవి జీవితంతో కూడిన పర్యావరణ వ్యవస్థలు వాటిని రక్షించడం మన సమిష్టి బాధ్యత. ఈ అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా, మేము అవగాహన కల్పించాలని ఈ తీరాలు కలుషితం కాకుండా లేదా చెత్తాచెదారం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని భావిస్తున్నామని తెలిపారు. ఈ సహజ సంపదను భవిష్యత్తు తరాలకు సంరక్షించాలనే మన నిబద్ధతకు ఈ సంఘటన ప్రతీక. ఎకోలాస్టిక్ ఉత్పత్తులు తమ వంద శాతం కంపోస్టబుల్ ఎకో-ఫ్రెండ్లీ గార్బేజ్ బ్యాగ్లను ఉపయోగించడం ద్వారా ఈ ప్రయత్నానికి మద్దతు ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు మేము చాలా సంతోషిస్తున్నామని. ఎకీలాస్టిక్తో మా సహకారం ఒక చట్టబద్ధమైన సంస్థ. పరిశ్రమ భాగస్వామి, ప్రజల మద్దతుతో పాటు, మన పర్యావరణాన్ని పరిరక్షించడానికి సంయుక్తంగా ఏమి చేయగలదో దానికి చక్కని ఉదాహరణ అన్నారు. ఎకోలాస్టిక్ ప్రొడక్ట్స్ డైరెక్టర్,సి.ఇ.ఓ నిమ్మగడ్డ జితేంద్ర మాట్లాడుతూ "ఇటీవల ముగిసిన జి20 సమ్మిట్ 2023 యొక్క అధికారిక సస్టైనబిలిటీ పార్టనర్, ఎకోలాస్టిక్ మన బీచ్లను శుభ్రం చేయడానికి ఇండియన్ కోస్ట్ గార్డ్ సహకరించడం గర్వంగా ఉందన్నారు. కంపోస్టబుల్ చెత్త సంచులలో ప్లాస్టిక్ చెత్తను తీయడం ద్వారా, మేము బీచ్లను శుభ్రం చేయడం మాత్రమే కాదు, చెత్త సంచుల వంటి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులకు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలు ఉన్నాయని సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఒక సమయంలో ఒక ప్లాస్టిక్ చెత్తను తీయడం ద్వారా మేము ఒక ముఖ్యమైన మార్పు కోసం ప్రయత్నిస్తున్నందున ఈ పరివర్తనాత్మక ప్రయాణంలో మరింత మంది పరిశ్రమ భాగస్వాములు మాతో చేరవచ్చు. మనమందరం ఒక్కసారి . ఉపయోగించే ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించడానికి/ నివారిస్తామని ప్రతిజ్ఞ చేస్తే వాటిని పర్యావరణ అనుకూలమైన కంపోస్టబుల్ ఉత్పత్తులతో భర్తీ చేయండి. మేము ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా, మన తీరప్రాంత పరిసరాలలోని ప్రశాంతత జీవశక్తిని కూడా కాపాడుతున్నామని తెలిపారు.



## జగ్గంపేటలో కదం తొక్కిన మహిళలు

## చంద్రబాబుకు మద్దతుగా బోనాలు సమర్పణ

**జగ్గంపేట సెప్టెంబర్ 14 ప్రభాతవార్త...**



జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలం నుంచి వందలాదిగా మహిళలు జగ్గంపేట రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం చేరుకుని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో బోనాలు, నల్లజెండాలు, టిడిపి జెండాలు, బాబుతో నేను ప్లే కార్డులు పట్టుకుని నిరసన ర్యాలీ చేపట్టారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జగ్గంపేట దేవి సెంటర్లో దుర్గామాతకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రిలే నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొని చంద్రబాబుకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ చదువుకున్న చదువుకు వృత్తి విద్య కోర్సులు నేర్పిస్తే వారికి ఉన్నతమైన ఉద్యోగాలు వస్తాయని గుజరాత్ రాష్ట్రంలో అమలవుతున్న స్కిల్ డెవలప్మెంట్ తీసుకుని 90% బయట వ్యక్తులు పెట్టుబడితో 10% ప్రభుత్వ పెట్టుబడితో అనేకమంది యువతకు వృత్తి విద్య కోర్సులు నేర్పించి అనేకమంది భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తే దానిని అడ్డుపెట్టుకుని తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబుని ఇరికించడం చాలా దారుణమని అన్నారు. ఈ నాలుగు సంవత్సరాలలో ఎక్కడైనా వృత్తి విద్యా శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయలేదని ఆయన ప్రశ్నించారు. వ్యవస్థలను మేనేజ్ చేసి ఈ తప్పుడు కేసులో ఇరికించి జైల్లో పెట్టడం జరిగిందని కడిగిన ముత్యముల తొందర్లోనే ఆయన బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, మహాశక్తి మహిళా కమిటీ, కోట సత్యవతి, పోలినాటి ధర్మానందకుమారి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, ఎల్లాటి అమ్మాజీ, రాపాక లక్ష్మి, గొల్లవిల్లి శ్రీదేవి, తిప్పన సత్యవతి, గెద్దాడ సత్యవేణి, చెక్క మరియ, గుండుపల్లి సుజాత, కడారి లక్ష్మి,, గొల్లవిల్లి వరలక్ష్మి, సలాపు గంగాభవాని, గుడాల శ్రీలత, క్లస్టర్ ఇన్చార్జులు, నాలుగు మండలాల్లోని మహిళా ప్రజాప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టు, కేసులపై దేశ వ్యాప్తంగా నిరసనలు..



**ఎమ్మెల్యే రామానాయుడు.. పి.గన్నవరంలో మామిడికుదురు మండల టీడీపీశ్రేణులు రిలేదీక్షలు..**

**పి.గన్నవరం (అంబాజీపేట), సెప్టెంబరు 14, ప్రభాత వార్త..**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, కేసులపై దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. స్కిల్ డవలప్మెంట్ ప్రాజెక్టు కేసులో చంద్రబాబునుఅక్రమంగా అరెస్టు చేయడంతో టీడీపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేసారు.పి.గన్నవరం పోలీస్ స్టేషన్ సమీపంలోని షాపింగ్ కాంప్లెక్స్ వద్దమామిడికుదురు మండల టీడీపీ శ్రేణులు గురువారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షా శిబిరంను సందర్శించిన ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ వ్యవ స్థాపకులు ఎన్టీఆర్ తెలుగు జాతికి దేశీయంగా గుర్తింపు తీసుకువస్తే, చంద్రబాబు నాయుడు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చా రన్నారు. స్కిల్ డవలప్మెంట్ ప్రాజెక్టు ద్వారా ఉద్యోగవకాశాలు పొందిన తెలుగువారు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారని, చంద్రబాబు అక్రమ అరెస్టు, కేసులు విషయం తెలిసి నిరసనలు వ్యక్తం చేస్తున్నారన్నారు. సైబరాబాద్లో వంద లాది మంది ఐటీఉద్యోగులు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలియజేయడం చంద్ర బాబు నిజాయితీకి నిదర్శనమన్నారు. 1978లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన చంద్ర బాబు నాయుడు 1995లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొమ్మిదేళ్ళు, ఏపీ ముఖ్య మంత్రిగా ఐదేళ్ళుపని చేసి మచ్చలేని నాయ కుడిగా పేరుతెచ్చుకున్నారని రామా నాయుడు అన్నారు. 14 ఏళ్ళు ముఖ్య మంత్రిగా, 14 ఏళ్ళు ప్రతిపక్ష నాయకుడిగా 45 ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడం దారుణ మన్నారు. చంద్రబాబుపైరాజకీయ కక్షతో గతంలో ఎన్నో అక్రమ కేసులు పెట్టారని, 26 హౌజ్ కమిటీల ద్వారా విచారణ జరిపించి ఏమీ తేల్చలేక పోయారన్నారు. టీడీపీ చేపడు తున్న బాదుడే బాదుడు, రాష్ట్రానికి ఇదేం ఖర్మ, బాబు ష్యూరిటీ, గ్యారెంటీ హామీ, నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలతోటీడీపీ గ్రాఫ్ అమాంతం పెరగడంతో ఖంగుతిన్న వైసీపీ చంద్రబాబుపై అక్రమ కేసులకు పూనుకుందన్నారు. ఐప్యాక్, ఇంటిలిజెన్స్ సర్వేలలో వైసీపీకి 25 ఎమ్మెల్యే సీట్లు మించి రావని తేలడంతో చంద్రబాబుపై రాజకీయ ప్రేరేపి తంగా కక్ష సాధింపు చర్యలకు దిగారని ఆరోపించారు. ఏపీ, తెలంగాణా, గుజ రాత్ రాష్ట్రాలతో పాటు ఎనిమిది రాష్ట్రాలలో ఒకే విధానంతో అమలవుతున్న స్కిల్ డవలప్మెంట ప్రాజెక్టుకు ఏపీలోనే వివా దాలు సృష్టిస్తున్నా రన్నారు. స్టీల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించిన ఏపీకి 2019 నవంబర్లో మొదటి స్థానం లభిం చిందని, ఆ అవార్డును సీఎం జగన్ మోహన్ రెడ్డి అందకున్నారని అప్పుడు లేని ఇబ్బందులు ఇప్పుడు ఎలా వచ్చాయని ప్రశ్నించారు.టిడిపిని ఇబ్బందులు పెట్టాలని వైసిపి ఎన్ని కుట్రలు చేసినా ఏమీ చేయలేదని రామానాయుడు స్పష్టం చేశారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్ వైసిపి ప్రభుత్వానికి మంచి బుద్ధి కలగాలని, సీఎం జగన్ మోహన్ రెడ్డికి కనువిప్పు కలగాలని దీక్ష శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులకు పాద పూజ చేసి, నూతన వస్త్రాలు దానం చేశారు. అనంతరం ఉదయం నుండి దీక్షలో పాల్గొన్న వారు నియోజవర్గ కో-కన్వీనర్ నామన రాంబాబుతో పాటు పార్టీ శ్రేణులకు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు పానీయం అందించి రెండవ రోజు దీక్షను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గంలో నాలుగు మండలాల నుండి టిడిపి శ్రేణులు, తెలుగు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మామిడికుదురు పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, నాయకులు సూదా బాబ్జి,జాలెం సుబ్బారావు, చిట్టుగుళ్ళ కిషోర్, బోనం బాబు, మట్టపర్తి రామకృష్ణ, వర్ధినేని వెంకటరామయ్య. ఎం. హుస్సేన్, మద్దుల రాజేశ్వరి బొండాడ నాగమణి, కోలా రాంబాబు, కదలి నూకరాజు బొంతు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు.

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త):**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీరును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెటల్ రమణబాబు స్వగృహం వద్ద టీడీపీ శ్రేణులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం కూడా కొనసాగాయి. అమలాపురం రూరల్ మండలానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ దీక్షలో పాల్గొన్నారు. మెట్ల రమణబాబు, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు సత్యనారాయణ, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి అధికారి జయ వెంకటలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, తెలుగు రైతు విభాగం జిల్లా అధ్యక్షులు మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షులు మల్లుల పోలయ్య, మండల ప్రధాన కార్యదర్శి మందా గెద్దయ్య, పరమట శరత్ బాబు, పొలమూరి ధర్మపాల్, నంద్యాల దొరబాబు, పెద్దిరెడ్డి రాము, కాట్రు కృష్ణ తదితరులు దీక్షల్లో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడారు. అవినీతి మచ్చలేని టీడీపీ అధినేత చంద్రబాబుకు వైకాపా ప్రభుత్వం అవినీతి మచ్చ వేసి అన్యాయంగా ఇరికించిందని మండిపడ్డారు. తమ నాయకుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారంటూ చెప్పారు. టిడిపి, జనసేన పార్టీలు కలిసి పోటీ చేయడమే కాకుండా రానున్న రోజుల్లో జగన్ కు తగిన గుణపాఠం చెపుతారని ఆనందరావు హెచ్చరించారు.



## ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ లో హిందీ దినోత్సవం

**గండేపల్లి సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ నందు హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ డా. సంజయ్ కుమార్ జ్యోతి ప్రజ్వలనం అనంతరం మాట్లాడుతూ మన జాతీయ భాష(నేషనల్ లాంగ్వేజ్)గా పేరుగాంచిన "హిందీ" భాషకు ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 14 ను "హిందీ దివస్" (హిందీ దినోత్సవంగా) జరుపుకుంటారు. ఇందుకు గల కారణం 1949 వ సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన హిందీ భాషను అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుండి ఈ తేదీను హిందీ దివస్గా జరుపుకోవడం ఆనవాయితీ అని తెలిపారు. విభాగాధిపతి గోవర్ధన్ మాట్లాడుతూ అధికారిక భాష హిందీ దేవనాగరి లిపి నుండి రూపొందించబడింది. ఈ భాష ఇండో యూరోపియన్ భాష సంతతికి సంబంధించిన ఇండో-ఆర్యన్ శాఖకు చెందినది . హిందీ అంటే "పర్షియన్ కానుక" అని అర్థం. హిందీ భాష చాలావరకూ సంస్కృతం నుండి గ్రహించ బడినట్లు వివరించారు. హిందీ ఉపాధ్యాయులు లక్ష్మణ ప్రసాద్,సుధారాణి హిందీ యొక్క ప్రాముఖ్యతను, ఉపయోగం గురించి విద్యార్థులకు ఎంతో చక్కగా వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసి హిందీ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.



## ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**కొత్తపేట, సెప్టెంబరు 14 (ప్రభాతవార్త) :**



కొత్తపేట భాష్యం స్కూలులో గురువారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు హిందీ భాషపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు తాము సొంతంగా తయారుచేసిన క్రాఫ్ట్ వర్కులు, చార్జీలు ప్రదర్శించారు.హిందీ భాష ప్రాముఖ్యత, హిందీ అవసరం గురించి ప్రిన్సిపాల్ ఎం. లోకేశ్వరరావు వివరించారు. అనంతరం పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.రమాజ్యోతి, జ్యోతి , స్రవంతి , స్వాతి, నల్లా గోపి, పద్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పశుదాణా షాపులను తనిఖీ.

**అమలాపురం,సెప్టెంబరు14,ప్రభాతవార్త.**



అమలాపురం ఏరియా పశు వైద్యశాల పరిధిలో పశుదాణా విక్రయ కేంద్రాలను అమలాపురం సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్ విజియారెడ్డి తమ సిబ్బందితో తనిఖీ చేశారు.వెట్ ఫార్మా,దేవి ట్రేడర్స్,శ్రీదేవి మెడికల్ జనరల్ స్టోర్స్,వెంకటేశ్వర ట్రేడర్స్ అల్లవరం మండలంలో శ్రీ వీరభద్ర ఆంజనేయ రైస్ జనరల్ స్టోర్స్ ను తనిఖీ చేసారు.వారి వద్ద నుండి పశుదాణా నాణ్యత పరీక్షించుటకు నమూనాలను సేకరించారు.ఈ నమూనాలను పరీక్షలు నిమిత్తం వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూషన్ విజయవాడ వారికి పంపిస్తామని ఈ సందర్భంగా డాక్టర్ విజియారెడ్డి తెలిపారు.అదేవిధంగా పశుదాణా ఆదాయపు లావాదేవీలను కూడా ఈ బృందం తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన పశుదాణా, పశు పెంపకం దారులకు అందించాలని ఉద్దేశంతోనే ప్రతి నాలుగు నెలలకు ఒకసారి పశుదాణా తనిఖీలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఎక్కడైనా నాణ్యతలో తేడా ఉన్నట్లు గమనించినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీ లలో డాక్టర్ జి శ్రీనివాస్, డాక్టర్ నారాయణ,డాక్టర్ పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలి: సీఐ ఉమామహేశ్వరరావు

**గోకవరం సెప్టెంబర్ 14ప్రభాత వార్త**



గోకవరం మండలంలో నిబంధనల ప్రకారం భక్తి భావంతో వినాయక చవితిని నిర్వహించుకోవాలని కోరుకొండ పోలీస్ సిఐ ఉమామహేశ్వరావు అన్నారు. గురువారం గోకవరం పోలీస్ స్టేషన్లో వినాయక చవితి ఏర్పాట్లపై మండలంలో ఉన్న వినాయక చవితి నిర్వాహకులతో పోలీసులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీఐ ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ వినాయక చవితి నియమ నిబంధనల ప్రకారం ఎటువంటి ఆటంకాలు లేకుండా వినాయక చవితి నిర్వహించుకోవాలన్నారు చవితి . సందర్భంగా గ్రామంలో ఎటువంటి ఫ్లెక్సీలు కట్టరాదన్నారు. వినాయక విగ్రహం ఏర్పాటుకు స్థానిక పంచాయతీ అనుమతి తీసుకుని పోలీసుశాఖకు తెలియజేయలని తెలిపారు. తర్వాత విద్యుత్ శాఖ నుండి అనుమతి పొందాలని తెలిపారు. వినాయక విగ్రహం కాపలాకు పగలు రాత్రి ఎవరు చూస్తున్నారన్నది పోలీసులుకు సమాచారం ఇవ్వాలన్నారు. విగ్రహ నిమగ్నం చేసేటప్పుడు అన్ని అనుమతులు పొందాలని అనుమతులు పొందిన తర్వాతే వినాయకుని విగ్రహం నిమజ్జనం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం పోలీస్ ఎస్ఐ శివ నాగబాబు మరియు వినాయక చవితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దేవరపల్లి ఈవోపీఆర్ డి గా పి. ప్రభాకర్

**దేవరపల్లి సెప్టెంబరు 14 (ప్రభాతవార్త):**

దేవరపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఈవో పి ఆర్ డి గా పి. ప్రభాకర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కృష్ణాజిల్లా లో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం ఈ ఓ పి ఆర్ డి గా ప్రమోషన్ పై వచ్చారు. ఈ సందర్భంగా దేవరపల్లి మండలంలోని వివిధ పంచాయతీలకు చెందిన కార్యదర్శులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నిట్టా రవి కిషోర్, ,జీవన్ , ప్రతాప్, సమీనా బేగం, జానకి ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ గేమ్స్ లో సత్తా చాటిన భాష్యం

**దేవరపల్లి సెప్టెంబరు 14 (ప్రభాతవార్త):**



దేవరపల్లి భాష్యం స్కూల్ విద్యార్థులు మండల స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా భాష్యం జోనల్ ఇంచార్జ్ జి. సత్య నారాయణ,ప్రిన్సిపాల్ పి. పేరయ్య నాయుడు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. మండల స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 14 బాలురు ఖోఖోలో పి. యశ్వంత్ ఏ. బిశ్వంత్, అండర్ 14 బాలికల విభాగంలో సి.హెచ్ మోహన, తేజస్విని. తనుశ్రీ ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్ 14 బాలురు కబడ్డీలో రెనోబి, అండర్ 14 బాలికలలో కుందన, పూజ శ్రీవల్లి ఎంపికయ్యారు అలాగే కబడ్డీ అండర్ 17 బాలురులో హేమంత్, అండర్ 17 బాలికలలో జి వినతి, అండర్ 17 ఖో- ఖోలో ఏ. గౌతమ్, సందీప్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పేరయ్య నాయుడు తెలిపారు.

## సుంకర రమణ సావిత్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చదువులు నేర్పిన గురువులకు ఘన సత్కారం

**గోకవరం సెప్టెంబర్ 14ప్రభాత వార్త**



గోకవరం ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన సభలో ఉత్తమ ఉపాధ్యాయగ్రహీత పురస్కారం అందిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు ముందుగా గురువులుసర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఐ, వెంకటేశ్వరరావు జడ్పిటిసి దాసరి, శ్రీరంగ రమేష్ %శ్రీ%ముఖ్య అతిథులుగా విచ్చేశారు వారితో పాటు మండల స్థాయి నాయకులు పాల్గొని వారి అభిప్రాయాలు వెల్లడించారు ఈ సందర్భంగా సుంకర రమణ సావిత్రమ్మ ట్రస్ట్ వ్యవస్థాపకులు సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా సావిత్రమ్మ ట్రస్ట్ ద్వారా అనేక సేవకార్యక్రమాలునిర్వహిస్తూ వస్తున్నామనిఈ సేవా కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించాలని ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టామని చెప్పారు ఉపాధ్యాయులు విద్యా బోధనలుతమ ప్రతిభను కనబరిచి విద్యార్థులు ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడంలో గొప్ప పాత్ర పోషించేది ఉపాధ్యాయులని వారిని ఘనంగా సన్మానించి సత్కరించడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని చెప్పారు మునుముందు ఇంకా మరెన్నో మంచి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు తల్లిదండ్రులతో సామానులైన గురువులు అందించిన విద్య ద్వారా ప్రతి ఒక్కరూ అత్యున్నత స్థాయికి చేరుకుని ప్రజలకు దేశానికి రాష్ట్రానికికూడాసేవలందిస్తున్నారని అటువంటి గురువులను గౌరవించి గుర్తు చేసుకోవాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుంకర రమణ చేతులమీదుగా.ఉపాధ్యాయులకు మెమొంటోలు అందజేసి అభినందనలు తెలియజేశారు సన్మానించిన వారిలో వరుసగా జిల్లాస్థాయిగ్రహీత పురస్కారం ఉమామహేశ్వరరావు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా బిపిటి దొర, ఏ జోగిరాజు, జీ స్వర్ణలత పి పి,లచ్చిరెడ్డి, బి మహేశ్వరాలను మరియు ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు .ఎంఈఓ లు గౌరమ్మ చిన్నమ్మ రాజు దొర వీరిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి, శ్రీరంగ రమేష్ , తమ్మన్నదొర,బడిరెడ్డి రాజబాబు,చినబాబు,వైస్ ఎంపీపీ ఎం, మైనర్ బాబు ,పాటి రాంబాబు ,కర్రీ సురరెడ్డి , వరసాల ప్రసాద్ ,గుల్లా ఏడు కొండలు,పులపర్తి బుజ్జి, ఎంపీటీసీ తోలేటి రమేష్ ప్రసాద్, యుటిఎఫ్ అధ్యక్షులు ఎస్, అనిల్ కుమార్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కుమార్, నాగభూషణం,అప్పారావు ప్రసాద్, అబ్రహం పాల్, త్రిమూర్తులు, హరనాథ్,సన్నీ శ్రీనివాస్, యుటిఎఫ్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు ఎండి, షరీఫ్ మరియు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలి..

**అంబాజీపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త..**

ప్రతీ విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావులు అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఏపీ సహకారంతో అంబాజీపేట జెడ్పీహైస్కూల్లో ఎంఈఓ మోకా ప్రకాష్, హెచ్ఎం కడలి సాయిరామ్ ల ఆధ్వర్యంలోక్రీడా పోటీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూక్రీడలు మానసికొల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచినాగాబత్తుల శాంతకుమారి, మైలా ఆనందరావు, ఆశ్వా కమిటీ చైర్మన్ కామిశెట్టిమధుబాబులు, ఉపాధ్యాయులు వెన్నపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.తొలుత జడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పీడీలు కె.ఆదిలక్ష్మి, అందె సూర్యనారాయణ, పీఈటీల పర్యవేక్షణలో ఆటలపోటీలు జరిగాయి. బాలుర విభాగం అండర్ -17 ఖోఖోలో పుల్లేటికుర్రు, తొండవరం, బాల్ బ్యాట్మెంటన్ పుల్లేటికుర్రు, తొండవరం, వాలీబాల్ లో ముక్కామల, అంబాజీపేట, కబడ్డీలో కె. పెదపూడి, గంగలకుర్రు, టెన్నీకాయిట్లో ముక్కామల, ఇసుకపూడి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అలాగే అండర్-14 విభాగంలోఖోఖోలో పుల్లేటికుర్రు, తొండవరం, బ్యాట్మెంటన్ పుల్లేటికుర్రు, తొండవరం, వాలీబాల్లో ఇరుసుమండ, అంబాజీపేట, కబడ్డీలో ఇరుసుమండ, గంగలకుర్రు,టెన్నీకాయిట్లో ఇసుకపూడి, ముక్కామల ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసంచేసుకున్నాయని హెచ్ఎం తెలిపారు. వీరు నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనున్నారన్నారు.



## ప్రజలే బుద్ధి చెబుతారు

### జడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు

**దేవరపల్లి సెప్టెంబరు 14 (ప్రభాతవార్త):**

వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే చరమగీతం పడతారని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు అన్నారు. గురువారం దేవరపల్లిలో చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా బాపిరాజు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రతిపక్షాలను హింసిస్తూ పైశాచిక ఆనంద పాలన కొనసాగిస్తున్నారని రాబోయే ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను సాంకేతిక పరిజ్ఞానం లో పరుగులు పెట్టించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు. జనసేన పార్టీ నాయకులు దొడ్డిగర్ల సువర్ణ రాజు మాట్లాడుతూ టిడిపి జనసేన పొత్తుతో వైసిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు కొయ్యలమూడి సుధారాణి, కొట్టూరు అనంతలక్ష్మి, కొయ్యలమూడి చిన్న బాబు, ఓరుగంటి లక్ష్మీపతి రాజు, సుంకర దుర్గారావు, యాగంటి సాయిబాబు, కరటూరి శ్రీనివాస్, గద్దె సుబ్రహ్మణ్యం, కె రవికుమార్, చదలవాడ ప్రసాద్, పాముల భూదేవి బాదంపూడి ఇందిరా జనసేన నాయకులు కాట్నం గణేష్, తదితరులు పాల్గొన్నారు



## చంద్రబాబు విడుదల కావాలని పూజలు -మాజీ మేయర్ సుంకర పావని

**కాకినాడ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మాజీ మేయర్ కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో తెలుగు మహిళల తో కలిసీ కాకినాడ సంతచెరువు సెంటర్ వద్ద షిరిడి సాయిబాబా గుడి నందు చంద్రబాబు త్వరగా విడుదల కావాలని, ఆరోగ్యం బావుండాలని, చంద్రబాబు కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని, 108 కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. అనంతరం సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో తెలుగు మహిళల తో కలిసీ నల్ల జెండాలు, బాబు తో నేను అనే నినాదం తో ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ పాదయాత్ర చేశారు.



# మహాలక్ష్మీ సాధన మంత్ర పారాయణ.

**అమలాపురం,సెప్టెంబరు14,ప్రభాతవార్త**



స్థానిక ఎర్రవంతెన వద్ద బ్యాంకు కాలనీలో శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చతుర్థివస పూజా, హెూమ మహెూత్సవాలలో భాగంగా గురువారం శ్రీ విద్యారణ్య ప్రోక్త బీజమంత్ర సంపుటిత శ్రీసూక్త సహిత శ్రీ మహాలక్ష్మీ సాధన మంత్ర పారాయణ నిర్వహించారు. సామూహిక వారాహిమంత్ర జపం, కలశ పూజ, గురుస్తుతి, పృధ్వీ పూజనం, కలశ, దీపపూజ, దేవావాహనం,సర్వదేవవాహనం, షోడశోపచార పూజ చేశారు. స్వస్తివాచనం, రక్షా విధానం, అగ్ని స్థాపన, సముధాధానం, జల ప్రసేచనం, స్విష్టకృతి హెూమం, ప్రధాన దేవత శ్రీ మహాలక్ష్మీ దేవికి సహస్రాధిక మూలమంత్ర ఆహుతుల తో హెూమాన్ని పూర్ణాహుతిని మోపిదేవి విశ్వేశ్వర రావు, సత్య గీత దంపతులు నిర్వ హించారు. యజ్ఞకుండం నుండి ఎగసిన ధూమవాయువులు స్వర్గం నుండి పరమాత్ముని కృపావృష్టిని వర్షిస్తాయని, సనాతన ధర్మంలో ఋషులు హెూమాలకు అత్యంత ప్రాధాన్యతను కల్పించారని అక్షయపాత్ర వ్యవస్థాపకురాలు పోతురాజు నాగ కనకదుర్గాదేవి అన్నారు.కార్యక్రమంలో సలాది సాయిరాం,సుంకర ప్రసాద్,శ్రీవాణి, లింగోలు విస్సు, శిరీష, చాగంటి ప్రసాద్,నందు పంజాస్వామి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న టీడీపీ రిలే దీక్షలు.

**అమలాపురం,సెప్టెంబరు14,ప్రభాతవార్త.**

టీడీపీ అధినేత చంద్రబాబుఅరెస్టు ను నిరశిస్తూ, నీతోనే నేనంటూ టీడీపీ కార్యకర్తలు చేపట్టిన రిలే నిరహారదీక్షలు గురువారం యధావిధిగా కొనసాగాయి. మెట్ల స్వగృహం చేపట్టిన ఈ దీక్షకు అమలాపురం రూరల్ మండలంకి చెందిన పార్టీ కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు మల్లుల పోలయ్య ఆద్వర్యంలో తరలివచ్చారు.మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు ఆద్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షలో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి,రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ మాకిరెడ్డి పూర్ణిమ,జిల్లా తెలుగు మహిళాధ్యక్ష,కార్యదర్శు లు పెచ్చెట్టి విజయలక్ష్మి,అదికారి జయ వెంకటలక్ష్మీ,రాష్ట్ర ఎస్సీ సెల్ నేత పొలమూరి ధర్మపాల్, పరమట శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ని పరమర్శించి మద్దత్తు పలికిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి మాజీ ఎమ్మెల్యే ఆనందరావు, మెట్ల రమణబాబు కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# నియంతపై పోరాటం కోసం
# బాబుకు తోడుగా మేము సైతం

**-ప్రజా సమస్యలపై ప్రజా పక్షాన పోరాటం చేస్తే అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న జగన్ రెడ్డి**

**-మాజీ మంత్రిలిజవహర్, వనమాడి**

**కాకినాడ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**

ప్రజా సమస్యలపై ప్రజా పక్షాన పోరాటం చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు పై జగన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నాడని మాజీ మంత్రి కే.ఎస్. జవహర్ విమ ర్శించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు రిమాండ్ ను నిరసిస్తూ కాకినాడ సిటీ నియోజకవర్గం ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ నగర తెలుగు మహిళలు బాలాజీ చెరువు సెంటర్ నందు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు కే.ఎస్. జవహర్, వనమాడి కొండబాబు, నియోజకవర్గ పరిశీలకులు నాగిడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాలాజీ చెరువు సెంటర్ లో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న నిరాహార దీక్ష కార్యక్రమానికి అఖిలపక్ష పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు నేను సైతం బాబు కోసం కార్యక్రమంలో పాల్గొని సైకో ప్రభుత్వ అరాచక విధానాలపై అభిప్రాయాలు తెలిపి సంతకాలు పెట్టారు.ఈ సందర్భంగా కే.ఎస్ జవహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక సైకో పాలన సాగుతుందని, వైసీపీ ప్రభుత్వంపై ప్రజా సమస్యలపై గలమెత్తి మాట్లాడితే వారిపై అక్రమ కేసులు పెట్టి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి వారిన అరెస్ట్ చేసి జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో రాక్షస ఆనందాన్ని పొందుతున్నాడని, చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రాష్ట్రంలో రెండు లక్షల మంది పైగా విద్యార్థులకు స్కిల్స్ నేర్పించి వారికి ఉపాధి అవకాశాలు కలిగేలా చేశారని, నేడు రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి వ్యవస్థలను మేనేజ్ చేస్తూ అక్రమ కేసులు అరెస్టులతో పాలన కొనసాగిస్తు న్నాడని, ఈ పరిణామాలపై రాబోయే కాలంలో జగన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించక తప్పదని పేర్కొన్నారు. వనమాడి కొండబాబు మాట్లాడుతూ జగన్ రెడ్డికి ఆంధ్ర రాష్ట్ర విద్యార్థులకు ఉద్యోగ కల్పన కల్పించాలని ఆలోచన లేదని, మద్యం దుకాణాలు, ఫిష్ మార్కెట్ లో ఉద్యోగాలంటూ నిరుద్యోగ యువతను మోసం చేశాడని, స్కిల్ డెవలప్మెంట్ అంటే అర్థం తెలియని వైసిపి ఎమ్మెల్యేలు మంత్రులు చంద్రబాబుపై విమర్శలు



చేస్తున్నారని, స్కిల్ డెవలప్మెంట్ అభివృద్ధిలో ఎటువంటి అవతకతవకలు అవినీతులు జరగలేదని ఇప్పటికే స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ ఎలాంటి అవకతవకలు జరగలేదని స్కిల్ డెవలప్మెంట్ ద్వారా రెండు లక్షల యువతకి శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించామనిపేర్కొన్నారని, 45 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో ఎటువంటి అవినీతి మచ్చలేని చంద్రబాబుపై అవినీతి మరక అంటించాలని దురుద్దేశంతో పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా ఉన్నట్లు వ్యవహరిస్తున్నా దని రాబోయే కాలంలో రాష్ట్ర ప్రజలు సైకో సీఎంను చెంచులగూడ జైలుకు సాగన%శీ%పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. నగర మహిళలు మాట్లాడుతూ తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు దోచుకుని, ఆ అవినీతి సొమ్ముతో పార్టీ పెట్టి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసపూరిత మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నేడు చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించి వారిని కూడా దోషి చేయాలని ప్రయత్నంలోనే ఉన్నాడని, చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులు తొలగించే వరకు తమ నిరసనను నిరాహార దీక్ష రూపంలో ప్రభుత్వానికి తెలిపి తాడేపల్లి ప్యాలెస్ వణికే విధంగా ఉద్యమాన్ని చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, నగర మహిళలు మల్లిపూడి నాగ దీపిక, చిక్కాల సత్యవతి, తుమ్మల సునీత, సంఘాన్ని సూర్యావతి, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపి
# కలిసి పోటీచేస్తాం..

మొదటి పేజీ తరువాయి

అందరూ పొలిటికల్ గేమ్ ఆడితే రాష్ట్రం నాశనమై, అరాచకం ప్రబలుతుంది. వైసీపీ వాళ్లు బూతులు తిడితే విశాఖలో మా వాళ్లు బయటకు వచ్చి నిరసన తెలిపారు, దీనికి మా వాళ్లపై హత్యాయత్నం కేసులు పెట్టారు.

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు సంతకం ఫైల్ పై ఉందా రుజువు చేశారా అధికారులను ఎందుకు బాధ్యులను చేయలేదు.. ఇది ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపేనని పవన్ విమర్శించారు. చంద్రబాబు అరెస్టును సంపూర్ణంగా ఖండిస్తున్నానని ఈ ములాఖాత్ ఏపీకి చాలా అవసరమని నేను ఇప్పటికీ ఎన్డీఏలో ఉన్నా, ఇప్పుడు ఎన్డీఏ పెద్దలు ఏం నిర్ణయం తీసుకుంటారో తెలీదుకానీ మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానని పవన్ కళ్యాణ్ అన్నారు.

**నేను ఈ రోజు నిర్ణయం తీసుకున్నా..**

జనసేన, టీడీపీ వచ్చే ఎన్నికల్లో కలిసి వెళ్తాయి.పవన్ ఈ రోజు నేను నిర్ణయం తీసుకున్నాను వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపి కలసి పోటీచేస్తాయని ఇది మా భవిష్యత్ కు సంబంధించింది కాదని రాష్ట్ర భవిష్యత్ కు సంబంధించిన అంశమని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రకటించారు.బిల్ గేట్స్, బిల్ క్లింటన్ లాంటి వ్యక్తులను రాష్ట్రానికి తీసుకొచ్చి చంద్రబాబు అభివృద్ధి చేశారని.చంద్రబాబు నేరస్తుడు కాదని జగనే ఆర్థిక నేరగాడని కోనసీమకు రెండు వేల మంది క్రిమినల్స్ ను పంపించాడన్నారు. వైసీపీకి మద్ధతుగా ఉండే క్రిమినల్స్ ను కూడా హెచ్చరిస్తున్నా మా గుంపులో దూరి అరాచకం చేస్తే నాజీ ఆర్మీని యూదులు వెంటబడి ఏ విధంగా బోనులోకి లాక్కొచ్చారో వైసీపీ అరాచకాలకు మద్దుతు తెలిపే వారిని కూడా అలాగే లాక్కొస్తాం.రాయి వేసేటప్పుడు మీరు ఆలోచించండి ఏ ఒక్కరినీ వదలం.ఏపీ భవిష్యత్ బాగుండాలనేదే నా ఆకాంక్ష. వైసీపీ పాలనతో విసిగిపోయాం. రాజకీయాల్లో పట్టువిడుపు ఉంటుంది.రాజశేఖర్ రెడ్డికి అది ఉంది. చంద్రబాబుకు వర్తించిందే డీజీపీ,ఇతరులకు కూడా ఉంటుంది. ఇది అధికారులందరూ గుర్తుంచుకోవాలి. 20 ఏళ్ల క్రితం జరిగిన అక్రమాలను కూడా తిరగదోడవచ్చు.జగన్ సొంత చెల్లి, తల్లిని బయటకు పంపాడు. బాబాయ్ ని చంపిన వ్యక్తిని వెనకేసుకువచ్చాడు. జగన్ ను అధికారులు నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లే ఉంటుందని.అడ్డగోలుగా పోలీసులు వ్యవహరిస్తే మేము కూడా మాట్లా డాల్సి వస్తుంది. రాష్ట్రంలో సివిల్ వార్ జరుగుతోంది. పోలీసులు బానిసత్వంతో ఉంటే ఇక ఎవరూ ఏమీ చేయలేరు.ప్రజలే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారని పవన్ హెచ్చరించారు.జగన్ నీకు ఇక ఆరు నెలలే. జగన్ మద్దతు దారులు కూడా ఆలోచించుకోవాలి. నన్ను, చంద్రబాబును ఎంత ఆపినా మీకు ఇక ఆరు నెలలే సమయం. మీకు యుద్ధమే కావాలంటే యుద్ధమే ఇస్తాం.సివిల్ వార్ తప్పదు. జగన్ ను నమ్ముకున్న వైసీపీ నేతలు ఆలోచించుకోవాలి. మీ మద్దతు జగన్ కు ఇవ్వాలా వద్దా ఆలోచించుకోవాలి. ఏ ఒక్కరినీ వదలం.ఇసుక, మైనింగ్, బెల్ట్ షాపులతో సహా బయటకు తీసుకొస్తాం. మాజీ సీఎంను రిమాండ్ లో పెట్టినప్పుడు మిమ్మల్ని మేము ఎందుకు పెట్టాలని పవన్ కళ్యాణ్ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ కలిసిపోటీ చేస్తున్నాయని మాతో బీజేపీ కలిసి వస్తుందని ఆశిస్తున్నామన్నారు.జగన్ గురించి మోడీకి తెలియంది కాదు.ఆయనకున్న యంత్రాంగం ద్వారా అన్నీ తెలుసు. అందుకే వీటిని చెప్పడానికి నేను మోడీ టైం వేస్ట్ చేయను.రాష్ట్రంలో జరిగే పరిస్థితులన్నీ మోడీకి తెలుసు.151 సీట్లతో వైసీపీని ప్రజలు గెలిపించారు.జగనే



కనుక అద్భుతంగా పాలిస్తే హాట్సాఫ్ చెప్పే వాడిని కానీ ఆయన ప్రజాకాంక్షకు విరుద్ధంగా పాలిస్తున్నాడు.మాకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఉంటుంది.చంద్రబాబు ఆరోగ్యం గురించి అడిగాను.మీకు ఈ పరిస్థితి రావడం నాకు బాధగా ఉందన్నాను. వ్యక్తి గతంగా నాకు మీతో నాకు ఏమీలేదని చంద్రబాబు తోనే నేరుగా చెప్పానన్నారు. అధికారులను కూడా చంద్రబాబు ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నా చంద్రబాబుకు నా సంపూర్ణ మద్ధతు ఉంటుందని చెప్పానని కోట్లాది రూపాయల ఆదాయం తీసుకొచ్చే హైటెక్ సిటీ నిర్మించిన వ్యక్తికి ఈ దుస్థితి ఏంటా అని అనిపించింది.రేపటి నుండే జనసేన-టీడీపీ ఉమ్మడి కార్యాచరణతో ముందుకెళ్తాయని లోకేష్, బాలకృష్ణ కూడా వారి కమిటీలను ఏర్పాటు చేస్తారని పోటీ చేసే అంశాన్ని కేంద్రానికి కూడా తెలియజేస్తామని. ప్రస్తుతం ఐక్యంగా ఏం చేయాలో ఆలోచిస్తాం ఏ విధంగా పోటీ చేయాలో త్వరలో నిర్ణయిస్తాం.మేము ప్రజల కోసమే కలుస్తున్నామని పవన్ తెలిపారు.సీఎంను, సాక్షి వాళ్లను అడుగుతారా ప్రెస్ మీట్ పెట్టండని సీఎంను ప్రశ్నించే పరిస్థితి ఫోర్త్ ఎస్టేట్ మీడియాకే లేదు. వైసీపీని ఎలా నడపాలో మేము చెబుతున్నామా వారి మాటలు లోపల పెట్టుకోవాలి.ఎన్నిసీట్లలో పోటీ చేయాలో వాళ్లు మాకు చెప్పాలా నేను రాజశేఖర్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడాను కానీ ఆయన చనిపోయినప్పుడు నాకు బాధనిపించిందన్నారు. జగన్ 16 నెలలు జైల్లో ఉన్నప్పుడు నేనేమీ సంతోషించలేదు. చంద్రబాబుకు జైల్లో భద్రత చాలా కీలకం నాకు ఎలాగో భద్రత లేదు.నేను అడగను.గతంలో చంద్రబాబు చాలా సమస్యలు ఎదుర్కొన్న వ్యక్తి అందుకే ఆయనకు భద్రత కావాలి. ఏపీ తాలూకూ అనిశ్చితి ఏర్పడితే దేశంపై ప్రభావం చూపుతుంది. దీన్ని మోడీ, అమిత్ షా దృష్టికి తీసుకెళ్తామని చంద్రబాబు అరెస్టుపై బీజేపీ కుట్ర ఉందన్న అంశంపై నేను నమ్మడం లేదు. ప్రతి అంశానికీ బీజేపీ పెద్దలు స్పందించాలనడం కరెక్టు కూడా కాదు. వైసీపీ వాళ్లు జంతువులు కాబట్టి సింగిల్ గా రమ్మనండి.మేము మనుషులం కాబట్టి కలిసే వెళ్తామని పవన్ కళ్యాణ్ వివరించారు. ఆయన వెంట తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నందమూరి బాలకృష్ణ,జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# భవననిర్మాణ కార్మికుల అరెస్టులు

**-అక్రమ అరెస్టులను ఖండించిన సిఐటియు**

**-మంత్రి దాడిశెట్టి ఆదేశాలతోనే పోలీసులు లాఠీచార్జి-సిఐటియు**

**కాకినాడ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**

భవననిర్మాణ కార్మికులు తలపెట్టిన సామూహిక రాయబారం ఉద్రిక్తకు దారితీసింది. ఆంధ్రప్రదేశ్ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంఘం నాయకులను బుధవారం సాయంత్రం, గురువారం తెల్లవారున గృహనిర్బంధాలు చేశారు. జిల్లా నలుమూలల నుండి తుని వస్తున్న కార్మికులను ఎక్కడికక్కడ రహదారులపై నిర్బంధించారు. పోలీసుల వలయాన్ని ఛేదించుకుని తుని రాజా గ్రౌండ్ వద్దకు చేరుకున్న కార్మికులు ర్యాలీగా బయలుదేరడంతో తుని రూరల్ సిఐ సన్యాసిరావు ఆధ్వర్యంలో పోలీసులు లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టేందుకు ప్రయత్నించారు. పోలీసులను తోసుకుని మంత్రి ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నించగా అరెస్టులు చేసి తునిటౌన్, రూరల్ స్టేషన్, కోటనందురు, తొండంగి స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం పథకాలను పునరుద్ధరించాలని, 2019 నుండి పెండింగులో పెట్టిన పరిహారాలు కార్మికులకు చెల్లించాలని, ఇతర రాష్ట్రాలతో అమలుచేస్తున్న అన్ని పథకాలను ఆంధ్రప్రదేశ్ లో కూడా అమలుచేయాలని పెద్దఎత్తున నినాదాలు ఇచ్చారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జిని అరెస్టుచేసి పెదపూడి స్టేషన్ కి తరలించారు, కాకినాడ నగర అధ్యక్షులు పలివేల వీరబాబును ఇంద్రపాలెం స్టేషన్ , సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు షేక్ పద్మ కోటనందురు స్టేషన్ కి తరలించారు, కుంచె చిన్న, కరణం విశ్వనాధం, గడిగట్ల సత్తిబాబులను ముందస్తు గృహనిర్బంధం చేశారు.అరెస్టులు ఖండిస్తూ సిఐటియు ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ,ప్రభుత్వంపై భారం లేకపోయినా, లేబర్ సెస్సు ద్వారా కార్మికుల దాచుకున్న సొమ్ము నుండి పరిహారాలు చెల్లించకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నాలుగేళ్ల నుండి భవననిర్మాణ కార్మికులకు అన్యాయం చేసిందని విమర్శించారు మరోవైపు రాజశేఖర్ రెడ్డి హయాం నుండి అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తూ 1214 మెమో ద్వారా స్వయానా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిలుపుదల చేసి కార్మికులను వెన్నుపోటు పొడిచారన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు క్యాబినెట్ మంత్రులకు శాంతియుతంగా వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తున్న భవన నిర్మాణ కార్మికులపై నిర్బంధానికి పాల్పడడం, అక్రమ అరెస్టులు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, తక్షణం అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం వచ్చినప్పటి నుంచి ప్రజా నిరసనలపై నిర్బంధాన్ని విధిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. సంక్షేమ బోర్డు పథకాలు సాధించేంతవరకు పోరాటాలు చేస్తూనే ఓటు ద్వారా కార్మిక వ్యతిరేక జగన్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దారపురెడ్డి క్రాంతి, మేడిశెట్టి వెంకటరమణ, మాగాపు నాగు, చెక్కల రాజ్ కుమార్, నక్కెళ్ల శ్రీనులపై కేసు నమోదు చేసి సొంత పూచికతపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు నిట్ల శ్రీను, ఉపాధ్యక్షులు దేగల సత్యన్నారాయణ, చింతల సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఆదిత్య విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

**గండేపల్లి సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల లో ఇఇఇ ద్వితీయ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పవర్ గ్రిడ్ 765/400 కె వి జి.ఐ.ఎస్.(భౌగోళిక సమాచార వ్యవస్థ) సబ్‌స్టేషన్,వేమగిరి,గండేపల్లి మండలం పవర్ గ్రిడ్‌లో ఎ.హెచ్.వి.కుమార్, చీఫ్ మేనేజర్, పర్యవేక్షణ లో సెప్టెంబర్ 12నుంచి 14,వరకు పారిశ్రామిక సందర్శన నిర్వ హించారని విభాగాధి పతి డా. వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రభుత్వ యాజ మాన్యం లో ఉంది అని పవర్ సిస్టమ్ ఆపరేషన్ కార్పొరేషన్ ద్వారా నిర్వహించ బడుతుంది.అని చీఫ్ మేనేజర్ తెలిపారు.417.68 (జి. డబ్ల్యూ)గెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో వ్యవస్థాపించిన ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాచరణ సమకాలిక గ్రిడ్‌లలో ఒకటి. అని విద్యార్థులకువివరించారు. పారిశ్రామిక సందర్శన విధ్యార్థులలో ప్రత్యక్ష పరిజ్ఞానం పొందడం వల్ల ఉద్యోగాలలో ఎంతో ఉపకరిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయపడ్డారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యం

**జగ్గంపేట సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యం అని జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు, గురువారం జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమం సెకండ్ ఫేజ్ ద్వారా 343 లబ్ధిదారులకు వివిధ సామాజిక పింఛన్లు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ కుల,మత,ప్రాంత,పార్టీ రహితంగా జగనన్న ప్రతి ఒక్క అర్హుడికి పారదర్శకంగా, అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, లబ్ధిదారులు ఈ విషయం గుర్తించి పేదలకు మేలు చేస్తున్న జగనన్నను భవిష్యత్ లో కూడా మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, జగ్గంపేట ఎంపీడీఓ వసంత కుమార్ , వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్యనేతలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మంజూరైన కొత్త పింఛన్లు పంపిణీ

**మామిడికుదురు. సెప్టెంబర్14 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలంలో రాజోలు నియోజకవర్గ పరిధిలోని ఏడు గ్రామాలు,ఎనిమిది సచివాలయాలకు చెందిన లబ్ధి దారులు 187 మందికి కొత్తగా మంజూరైన రూ.5,64,000 లు పింఛన్లను మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు కుసుమ వనజకుమారి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జడ్పిటీసీ కశిరెడ్డి ఆంజనేయులు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అరవై సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ పార్టీలకు అతీతంగా కుల,మత,జాతి,వర్గ బేధాలు లేకుండా పింఛన్లు మంజూరు చేస్తున్నారని ఇటువంటి ముఖ్యమంత్రి కి ఎల్లప్పుడూ అండగా నిలిచి తమ ఆశీస్సులు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సూరిశెట్టి బాబి,పిఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్,సర్పంచ్లు గౌస్ మొహిద్దీన్, చుట్టుగుల్ల లక్ష్మి, వలవల సత్యవాణి,ఎంపీటీసీ వర్ధినేని తులసీరాం,మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్, నైనాల రామకృష్ణ,మండల పరిషత్ ఎ.ఒ. కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



గురువారం విజయవాడ బెంజి సర్కిల్ వద్ద తెలుగుమహిళ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న దృశ్యం

# విజయవాడలో 'తెలుగుమహిళ'ల ఆందోళన

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ విజయవాడ బెంజి సర్కిల్ వద్ద తెలుగు మహిళ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.బెంజి సర్కిల్ దగ్గర గురువారం భారీగా చేరుకున్న తెలుగ మహిళలు చంద్రబాబును ఏ మాత్రం ఆధారాలు లేకుండా, ప్రాథమిక పరిశోధక నివేదిక(ఎఫ్ఐఆర్)లో పేరులేకున్నా,ఆయనపై ఉద్దేశ పూర్వకంగా కేసు పెట్టి అరెస్ట్ చేసారని వారు ఆరోపించారు."ఇదేక్కడి న్యాయం,జగన్ రౌడీ రాజకీయం" అంటూ నినాదాలు చేసారు.పలు నేరాల్లో నిందితునిగా ఉండి, విచారణను ఎదుర్కొం టున్న జగన్ ఉద్దేశపూర్వకంగా చంద్రబాబును అవమాన పరిచేందుకు చంద్రబాబును అరెస్ట్ చేయించాడన్నారు. చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేయిస్తే జనం తిరగబడతారని భయపడి విదేశాలకు వెళ్లి చక్రం తిప్పాడని తెలుగుమహిళా నాయకురాలు ఆచంట సునీత ఒక ప్రకటనలో ఆరోపించారు. చంద్రబాబు అరెస్ట్‌కు జగన్ తగినమూల్యం చెల్లించు కుంటాడని నందిగామ మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య ఆరోపించారు.ఈ దశలో బెంజీ సర్కిల్‌లో మోహరించిన ఉన్న పోలీసులు వారినిఅక్కడి నుంచి పంపించేసారు.

ఈ సందర్భంలో కొద్ది సేపు ఆందోళన కారులకు. పోలీసులకు వాగ్వాదం జరిగింది. తరువాత పరిస్దితి సద్దుమణించింది. అనంతర ఈరోజు సీఐడీ కోర్టులో ఆయన బెయిల్‌కోరుతూ చంద్రబాబు న్యాయవా దులు బెయిల్ పిటిషన్ వేసారు.ఈ సందర్భంలో కోర్టు బయట తెలుగు మహిళా నాయకులు వియ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేసారు.

# జనసేన 'ప్యాకేజి'

≫ శ్రీనివాస్, కొడాలి నాని,పేర్నినాని,రాష్ట్ర ప్రణాళిక సంఘం వైఎస్ చైర్మన్ మల్లాది విష్ణు, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను.శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్,డాక్టర్ మొండితోక జగన్మోహన రావు,కొక్కిలగడ్డ రక్షణనిధి,సింహాద్రి రమేష్, కైలా అనిల్‌కుమార్,దూలం నాగేశ్వరరావు.ఎంఎల్‌సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్‌కుమార్,డొక్కా మాణిక్యవరప్రసాద్.పోతుల సునీత,విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి,విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌లు ఏద్దేవా చేసారు.జనసేన, టిడిపిపొత్తు నిర్ణయం ఇప్పుడే తీసుకున్నానని పవన్ అంటున్నారని,నమ్మే పిచ్చోళ్లు ఎవరులేరని వారు వ్యాఖ్యానించారు. ఈ విష యంలో జనసైనికులు ఆలోచించాలన్నారు. ఊళ్లో పెళ్లికి కుక్కల హడావిడిలా ఉందన్నారు. చంద్ర బాబుకు దత్తపుత్రుడుని పవన్ తనచేష్టలతో రుజువు చేసారన్నారు.తనకు విపరీతంగా ప్యాకేజీలు ఇచ్చి పెంచి పోషిస్తున్న దత్తతండ్రి జైలులోకి వెళ్ళేసరికి ఆయన తట్టుకోలేక పోతున్నాడన్నారు.చంద్రబాబు అవినీతిలో పవన్, బాలకృష్ణకి వాటా ఉందా? చంద్రబాబు ఆర్థిక నేరస్తుడు, బిజెపితో వివాహం, టిడిపితో కాపురం చేస్తున్నాడని వ్యాఖ్యానించారు.

# కృత్రిమమేధ వృద్ధికి చర్యలు

≫తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్ధులు ఉన్నట్లు అధికారులు సిఎం జగన్ దృష్టిలో ఉంచారు.8వ తరగతి విద్యార్థులకు ఈ ఏడాది రెండో విడుత ట్యాబులు ఇచ్చేందుకు సిద్ధం కావాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు.గ్రామ,వార్డు సచివాలయాల్లో డిజిటిల్ అసిస్టెంట్లుతో డివైజ్ వినియోగంపై బడిపిల్లలకు క్లాసులు ఇప్పించాలన్నారు.తొలివిడుతగా నిర్దేశించుకున్న మేరకు ఇప్పటికి 4,804 పాఠశాలల్లో 30.,213 ఐఎఫ్‌సీలు బిగించామంటూ అధికారులు అందజేసిన నివేదికలపట్ల సీఎం జగన్ సంతృప్తిని వ్యక్తం చేసారు.ఇంకా మెరుగైన ఫలితాలు సాధిస్తే బాగుండేదన్నారుఏ.6,515 పాఠశాలల్లో స్మార్ట్ టీవీలు ఏర్పాటు పూర్తి చేసినందుకు అధికారులన అభినందించారు.వారందించిన సమాచారాన్ని అనుసరించి ఐఎఫ్‌సీ. స్మార్ట్ టీవీల వినియోగంపై టీచర్లుకు శిక్షణను ఇచ్చినందున ఆ దిశలో కార్యచరణ చేపట్టాలన్నారు. మొదటి ఫేజ్‌లో నాడు,నేడు పూర్తి చేసుకున్న స్కూళ్ళకు డిసెంబర్ నాటికి ఐఎఫ్‌పీ,స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు.ప్రతి పాఠశాలల్లో బ్రాడ్ బ్యాండ్/ 4జీ ఇంటర్నెట్ కనెక్టవిటీ ఇవ్వాలన్నారు.ఐఎఫ్‌సీ ఫ్యానెల్స్ ఉన్నచోట రెండు రకాల సర్వీసులు అందుబాటులో ఉన్నాయన్న అధికారులను ఆయన ప్రశంసిస్తూ,ఇదే రీతిలో ఆఫీషియల్స్ శ్రద్ద తీసుకోవాలన్నారు,మొదటి ఫేజ్‌లో నాడు,నేడు పూర్తిచేసుకున్న స్కూళ్లకు డిసెంబర్ నాటి ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీలు ఏర్పాటు కావాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు.వచ్చే డిసెంబరు కల్లా ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీల మొదటి దశ నిర్దేశిత పాఠశాలలల్లో రావాలన్నారు.ఆగస్టులో నిర్వహించిన మొదటి అసిస్మెంట్ పరీక్షల్లో రాసారని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.,మన బడి నాడు,నేడు పనులను గురించి సీఎం జగన్ అధికారులను ఆరా తీసారు. రాష్ట్రంలోని 679 మండలాల్లో 473 మండలాల్లో ప్రభుత్వ బాలికలు, కో-ఎడ్యుకేషన్ కాలేజీలు అందుబాటులోకి తీసుకుని వచ్చే విధంగా కార్యచరణను అమలు చేస్తున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.కేవలం రెండు మండలాల్లో బాలికలకు కాలేజీలు లేవన్నారు.206 మండలాల్లో కో ఎడ్యుకేషన్ జూనియర్ కాలేజీలు లేవన్నారు.కేవలం బాలికల కోసం జూనియర్ కాలేజీలు ఉన్నాయనాపని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.అక్కడున్న ఉన్నత పాఠశాలలను జూనియర్ కాలేజీలుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సిఎం జగన్ దృష్టిలో పెట్టారు. ఐఎప్‌పీ సహా సౌకర్యాలు ఈ కళాశాలల్లో ఉండాలని సీఎం జగన్ ఆదేశించారు.మన ప్రభుత్వం వచ్చిన తరువాత బడి పిల్లలకు అందించే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధపెట్టామన్నారు.గతంలో ఎప్పుడు లేని విధంగా డబ్బు ఖర్చు చేస్తున్నామన్నారు.గోరుముద్దలో మోనూను మార్చి పిల్లలకు రుచికరమై, పౌష్టికాహారాన్ని అందిస్తునా న్నమన్నారు.రాగి జావను కుడా ప్రవేశ పెట్టామన్నారు.ఎట్టి పరిస్థితుల్లోను క్వాలిటీ తగ్గుతాయన్నారు.నాణ్యతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ప్రతి రోజు కుడా పిల్లలకు అందిస్తున్న ఆహారంపై పర్యవేక్షణ ఉండాలన్నారు.దీని వల్ల నాణ్యత ఎప్పటికి నిలిచి ఉంటుందన్నారు.ఇందుకు అనుగుణంగా ఎస్ఓపీ ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.,ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బలహీనంగా ,రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలపై శ్రద్ధపెట్టాలన్నారు.వారికి మంచి పౌష్టికాహారం,మందులు అందే విధంగాతగినచర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్ధుల ఆరోగ్యంవిషయంలో నిరంతరం దృష్టిపెట్టాల న్నారు. వారికి తరచు ఆరోగ్య కార్యకర్తలు వైద్యపరీక్షలు,సమీప ప్రాథమిక వైద్యఆరోగ్య కార్యకర్తలు శ్రద్ధపెట్టి చేయాలన్నారు.వారికి వ్యాయమవిద్యా అందించడం, క్రీడల పట్ల విద్యతో పాటు సమాంతర ప్రాధాన్యతను కల్పించాలన్నారు. ప్రభుత్వ విద్యార్ధులకు అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభకు గీటురాళ్ళుగా ఉండాలన్నారు, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ,విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కవితకు మళ్లీ ఇడి నోటీసు

≫మళ్లీ తెరపైకి రావటం కలకలం రేపుతుంది. ఇప్పటికే కవిత ఓసారి ఈడీ విచారణకు వెళ్లి వచ్చారు. ఈ కేసులో మార్చి 16,20,21 తేదీల్లో ఢిల్లీలో కవితను విచారించిన ఈడీ... తాజాగా మరోసారి నోటీసులు జారీ చేసింది. సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత ఇప్పటికే పలుమార్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ ఎదుర్కొన్నారు. మార్చి నెలలో ఢిల్లీలోని ఇడవి కార్యాలయంలో అధికారులు ఆమెను సుదీర్ఘంగా విచారించారు. ఆమె పాత ఫోన్లనూ పరిశీలించారు. కవిత కొన్ని నెలల్లోనే 10 ఫోన్లు మార్చారని... ఈ ఫోన్లను ధ్వంసం చేశారని ఇడి తన చార్జ్‌షీట్‌లో పేర్కొంది. మద్యం కేసు ఆధారాలున్న ఫోన్లను ధ్వంసం చేశారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడించింది. ఈ క్రమంలో ఆ 10 ఫోన్లను ఇడి అధికారులకు అప్పగించారు. కవిత విచారణ ముగిసింది అనుకుంటున్న సమయంలో మళ్లీ విచారణకు పిలవటం బిఆర్ఎస్ పార్టీలో చర్చనీయాంశం అయింది.



భారీ వరదలతో తీవ్ర నష్టానికి గురైన లిబియాలోని డెర్నా నగరం

# కంపించిన టాలీవుడ్

## ●మళ్లీ డ్రగ్స్ ప్రకంపనలు ●'బేబీ' సినిమా బృందానికి నోటీసులు ●డ్రగ్స్ కేసులో నవదీప్, అరెస్ట్ కోసం పోలీసుల గాలింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్14:** చిన్న సినిమా అయినా బాక్సాఫీస్ వద్ద బంపర్ హిట్ అందుకున్న బేబి మూవీకి కొత్తచిక్కులు ఎదురవుతున్నాయి. ఈమూవీపై హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్‌ను ప్రోత్సహించేలా సినిమాలో సీన్లు ఉన్నాయని, డ్రగ్స్‌ను ఏవిధంగా ఉపయోగించాలనే సన్నివేశాలనుచూపించారన్నారు. మాదాపూర్‌లోని ఫ్రెష్ లివింగ్ అపార్ట్ మెంట్‌లో దాడులునిర్వహించిన సమయంలోని కొన్ని సన్నివేశాలు 'బేబి' సినిమాలో యథాతథంగా పొందు పరిచారని సిపి తెలిపారు. కాగా, సినిమా బృందానికి ఈ విషయంలో నోటీసులు ఇవ్వనున్నట్లు సీవీ అనంద్ చెప్పారు. అలాంటి దృశ్యాలను చిత్రీకరించొద్దని సినిమా రంగానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఇప్పటి నుంచి ప్రతి సినిమాపై పోలీసుల నిఘా ఉంటుందని సిపి హెచ్చరించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సన్నివేశాలు ఉంటే ఊరుకునేది లేదు' అనితెలిపారు. 'బేబీ' సినిమాలోని అభ్యంతరకర సన్నివేశాలను ప్లే చేసి మరీ సిపి వివరించారు. బేబీ సినిమాచూసే నిందితులు పార్టీచేసుకున్నారు. సినిమాలలో సన్నివేశాలు పెట్టి కనీసం హెచ్చరికకూడా చేయకుండా డైరెక్ట్‌గా ప్లేచేశారు. మేముహెచ్చరించిన తర్వాత యూనిట్ 'హెచ్చరిక' లైన్ వేశారు. తాజాగా ఈ డ్రగ్స్ కేసులో టాలీవుడ్‌లో ఉన్నవారు సైతం బయటకు వస్తున్నారు. తాజాగా మాదా పూర్‌లో నార్కోటిక్ టీమ్ భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. ఈ డ్రగ్స్ కేసులో ఓ హీరో, మరో సినీనిర్మాత అడ్డంగా బుక్కయ్యారు. ఈకేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ గురువారం మీడియాకు వెల్లడించారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేయడంతో పాటు వారివద్ద నుంచి డ్రగ్స్‌నుస్వాధీనం చేసుకున్నామని, నిందితుల ఫోన్లను కూడా సీజ్ చేసినట్లు వివరించారు. ఈ కేసులో మొత్తం డ్రగ్స్ బెంగుళూరు నుంచి వచ్చిందని తెలిసిందని, ఓ ప్రత్యేక ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న వారిలో వరంగల్‌కు చెందిన వ్యక్తి ఉన్నారని గుర్తించామని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా డ్రగ్స్‌విక్రయాలు జరుపుతున్నారని, ఇదే కేసులో మాజీ ఎంపీ కుమారుడు దేవరకొండ సురేష్‌రావును అరెస్ట్ చేశామని ఆయన వివరించారు. మాదాపూర్ డ్రగ్స్ కేసు విచారణలో హీరో నవదీప్ కూడా డ్రగ్స్ వాడుతున్నట్లు గుర్తించామని, నవదీప్ పరారీలో ఉన్నారని, నవదీప్ స్నేహితుడు కొల్లి రాంచంద్‌ను అదుపులోకి తీసుకున్నామని, రాంచంద్‌ద్వారా నవదీప్ డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. షాడో ప్రొడ్యూసర్ రవి ఉప్పలపాటి కూడా పరారీలో ఉన్నట్లు వివరించారు. నిర్మాత అనుగు సుశాంత్‌రెడ్డి మాదాపూర్ డ్రగ్స్ కేసులో ఉన్నట్లు తేలింది. డ్రగ్స్ కేసులో నవదీప్ పరారీలో ఉన్నాడనే వార్తలు ప్రచారం కావడంతో కొన్ని టీవీ ఛానల్లు హీరో నవదీప్ డ్రగ్స్ కేసులో ఇరుకున్నారని ప్రచారం చేశాయి.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:14/09/23

| DAY - SINGAM SERIES Dr No:204 | DAY - KUIL SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 593124 | 1st Prize Rs.100000/- 774705 |
| 2nd Prize Rs.7000/- 86710 | 2nd Prize Rs.7000/- 96501 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21642 43405 43764 56645 66253 | 00289 19100 38109 40647 43231 |
| 75907 77021 80040 88580 93693 | 51961 66225 68619 83112 98347 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0082 0423 0623 1925 2611 4537 4794 | 2143 2884 3359 3785 6936 7584 7968 |
| 5731 6218 9847 | 8434 9629 9872 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0936 1429 1556 4910 7143 8563 9279 | 0954 1617 2259 2842 3747 5848 6797 |
| 9299 9798 9857 | 7382 7505 8967 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0035 1348 2446 3660 5163 6729 8581 | 0051 1387 2886 4582 6143 7847 8734 |
| 0079 1379 2564 3679 5274 6894 8848 | 0183 1476 3025 4634 6145 7867 8960 |
| 0179 1415 2683 4009 5295 6981 9360 | 0224 1636 3105 4803 6178 8019 9328 |
| 0249 1562 2688 4063 5376 6995 9382 | 0326 1834 3376 5086 6641 8032 9373 |
| 0300 1677 2728 4099 5459 7063 9394 | 0434 1890 3770 5123 6832 8149 9379 |
| 0380 1704 2734 4460 5724 7067 9649 | 0668 1980 3808 5370 7005 8179 9498 |
| 0518 1780 2933 4593 6086 7204 9655 | 0697 2079 3842 5445 7062 8209 9663 |
| 0539 1791 2935 4643 6099 7662 9827 | 0716 2174 3941 5511 7111 8266 9666 |
| 0568 1904 2981 4760 6142 7969 9837 | 0728 2236 4106 5664 7151 8327 9728 |
| 0690 1956 3010 4808 6214 8057 9842 | 0950 2249 4134 5682 7157 8493 9822 |
| 0742 1995 3325 4873 6330 8135 | 1218 2340 4136 5769 7456 8494 |
| 0879 2022 3390 4989 6353 8330 | 1254 2642 4224 5814 7608 8576 |
| 1204 2073 3435 5018 6502 8479 | 1273 2673 4331 5864 7635 8636 |
| 1231 2188 3485 5084 6675 8484 | 1326 2680 4504 6074 7673 8638 |
| 1347 2321 3584 5136 6695 8566 | 1348 2728 4505 6119 7731 8704 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:14/09/23

| DAY - ROSA SERIES Dr No:204 | DAY - DEAR SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 818480 | 1st Prize Rs.100000/- 435616 |
| 2nd Prize Rs.7000/- 06813 | 2nd Prize Rs.7000/- 68105 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00677 18428 22026 28572 50828 | 13283 20263 24225 34486 59412 |
| 72653 90441 91610 99430 99619 | 61871 76830 78857 92476 99755 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0446 0694 0714 3689 6143 6443 6693 | 1025 3271 3483 4402 5197 5450 718 |
| 7137 9094 9744 | 7663 8026 8103 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0554 1617 2273 3468 4022 4592 6642 | 1205 2440 2997 4073 6041 7759 824 |
| 7864 8078 8427 | 9030 9715 9794 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0073 1155 2805 4424 5648 7422 8873 | 0058 1475 3289 4133 5568 6955 867 |
| 0158 1343 2843 4723 5803 7431 8924 | 0162 1581 3306 4266 5588 7070 871 |
| 0195 1571 2859 4803 5947 7563 8929 | 0166 1590 3396 4374 5653 7074 898 |
| 0231 1574 3233 4825 5997 7613 9029 | 0174 1650 3396 4417 5872 7083 933 |
| 0305 1575 3240 5012 6045 7801 9105 | 0202 1699 3424 4419 5889 7135 939 |
| 0353 1641 3288 5082 6288 7920 9256 | 0611 2111 3428 4450 5946 7292 943 |
| 0382 1903 3339 5089 6323 8035 9320 | 0825 2264 3538 4613 5954 7566 943 |
| 0456 2086 3382 5110 6439 8114 9373 | 0938 2267 3576 4913 6139 7607 957 |
| 0521 2150 3703 5158 6578 8294 9543 | 0954 2472 3593 4925 6422 7622 967 |
| 0572 2229 3824 5284 6591 8344 9645 | 1190 2477 3647 4955 6432 7835 973 |
| 0593 2565 3920 5292 6682 8470 | 1223 2544 3684 5075 6481 7941 |
| 0740 2599 3979 5452 6907 8614 | 1353 2900 3791 5106 6504 8086 |
| 0748 2635 4119 5481 6958 8643 | 1411 2932 3802 5536 6595 8268 |
| 0857 2783 4277 5487 6968 8697 | 1450 2999 4018 5540 6845 8552 |
| 0962 2803 4289 5565 7342 8710 | 1455 3219 4026 5541 6871 8627 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:14/09/23

| DAY - THANGAM SERIES Dr No:204 | DAY - VAIRAM SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.100000/- 384852 | 1st Prize Rs.50000/- 948631 |
| 2nd Prize Rs.7000/- 18058 | 2nd Prize Rs.7000/- 40929 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10771 18143 23750 28748 31752 | 04140 04216 31196 34994 36984 |
| 48751 57996 68558 83345 94638 | 59793 69528 70180 75998 99017 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0400 1476 3075 3772 4380 4419 5137 | 0295 1116 1382 1526 1836 2103 3920 |
| 6199 6853 7530 | 4908 6258 9073 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0722 1566 1844 4797 4950 5482 6679 | 1020 1481 1905 3447 6118 6302 6661 |
| 6995 8154 9120 | 6942 7786 9363 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0036 1318 2709 4731 5258 7556 8836 | 0329 1493 3255 4360 6265 7888 9293 |
| 0133 1390 2725 4817 5532 7657 9011 | 0368 1653 3425 4708 6399 8130 9352 |
| 0247 1405 2873 4844 5643 7808 9113 | 0449 1805 3437 4832 6703 8200 9494 |
| 0345 1477 2985 4855 5998 7859 9186 | 0643 1831 3525 5125 6799 8342 9525 |
| 0359 1707 3054 4857 6016 7889 9207 | 0797 2056 3580 5150 6923 8419 9643 |
| 0387 1765 3230 4878 6047 7893 9547 | 0846 2374 3608 5192 6998 8439 9720 |
| 0484 1966 3471 4929 6169 7947 9640 | 0847 2469 3671 5245 7168 8482 9904 |
| 0785 2024 3486 4999 6184 8197 9836 | 0964 2473 3686 5512 7263 8620 9922 |
| 0924 2134 3646 5002 6312 8293 9914 | 1125 2497 3831 5519 7360 8630 9941 |
| 1005 2169 3790 5013 6383 8376 9917 | 1154 2584 3918 5626 7366 8691 9983 |
| 1065 2171 3901 5114 6750 8497 | 1202 2673 3956 5651 7384 8726 |
| 1090 2260 4013 5182 6864 8607 | 1206 2995 3999 5863 7465 9003 |
| 1113 2322 4196 5234 7047 8620 | 1214 3008 4029 5976 7809 9117 |
| 1269 2669 4466 5249 7318 8746 | 1451 3098 4218 5981 7838 9143 |
| 1299 2688 4476 5253 7507 8781 | 1489 3237 4240 6167 7867 9204 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:14/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:204 | DAY - MANI SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 673137 | 1st Prize Rs.50000/- 315974 |
| 2nd Prize Rs.7000/- 17533 | 2nd Prize Rs.7000/- 21990 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01281 18343 35929 45722 49940 | 02848 03442 07523 24795 29657 |
| 62452 71241 76650 80375 88907 | 34837 57697 60301 84714 97556 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3520 3746 4023 4708 5062 5132 6495 | 0057 0309 1286 2663 3242 4685 6632 |
| 8067 8747 9924 | 8257 8927 9470 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0010 2270 2833 3016 3262 5496 6674 | 0120 0519 0624 1675 2847 4893 6290 |
| 7126 8090 8478 | 7121 7271 9785 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0195 1048 2178 4287 5825 7280 8911 | 0209 1442 3355 4537 5935 7327 9112 |
| 0249 1311 2195 4411 5902 7319 8922 | 0250 1456 3411 4545 6072 7638 9280 |
| 0370 1355 2465 4477 5997 7328 8929 | 0291 1467 3485 4547 6297 7652 9292 |
| 0387 1609 2469 4767 6088 7487 9243 | 0343 1554 3649 4554 6373 7733 9465 |
| 0413 1683 2748 4860 6242 7536 9314 | 0482 1772 3654 4580 6507 7821 9619 |
| 0531 1723 2893 4924 6261 7544 9482 | 0573 1801 3691 4674 6521 7940 9682 |
| 0573 1903 3153 4972 6284 7737 9644 | 0735 2002 3731 4850 6586 8109 9712 |
| 0596 1968 3201 4994 6416 7830 9867 | 0816 2119 4011 5097 6668 8224 9735 |
| 0690 1995 3364 5026 6694 7904 9941 | 0841 2143 4025 5312 6690 8245 9782 |
| 0777 2032 3484 5060 6730 7968 9969 | 0988 2145 4219 5428 6694 8287 9897 |
| 0859 2035 3536 5112 6849 8102 | 1080 2367 4342 5589 6696 8347 |
| 0883 2067 3584 5201 7025 8209 | 1108 2515 4377 5735 6804 8730 |
| 0988 2076 3824 5368 7077 8406 | 1157 2535 4455 5770 7076 8753 |
| 0989 2082 4121 5424 7112 8521 | 1207 2953 4480 5775 7238 8867 |
| 1017 2126 4216 5632 7187 8799 | 1403 2973 4525 5918 7274 8979 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:14/09/23

| DAY - KUMARAN SERIES Dr No:204 | DAY - VISHNU SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.50000/- 432522 | 1st Prize Rs.50000/- 234546 |
| 2nd Prize Rs.7000/- 28700 | 2nd Prize Rs.7000/- 42911 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02120 06192 15429 16481 19541 | 25223 48538 51415 57283 59965 |
| 56007 70622 75857 77526 83825 | 76115 84486 85011 90557 90569 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1169 2874 5627 5805 6098 6811 7016 | 1432 1551 1773 3192 4315 5469 7531 |
| 7184 7796 8843 | 8328 9219 9866 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0925 1578 1982 2118 6086 6772 7191 | 0506 1133 1292 1426 1496 2489 3100 |
| 8621 8673 9119 | 4020 7269 8275 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0103 2358 4625 5917 6953 8027 9281 | 0044 1250 2841 4225 5763 7048 9114 |
| 0186 2689 4962 5933 6954 8039 9297 | 0050 1281 2882 4243 5988 7341 9154 |
| 0295 2775 5044 5961 7144 8162 9318 | 0400 1306 3058 4366 5989 7523 9505 |
| 0485 2926 5090 5983 7207 8289 9470 | 0418 1371 3059 4640 6006 7618 9507 |
| 0695 3082 5130 6033 7308 8416 9501 | 0600 1376 3296 4641 6097 7761 9777 |
| 0805 3237 5145 6178 7332 8419 9768 | 0664 1437 3307 4672 6219 7777 9805 |
| 1176 3274 5244 6198 7401 8576 9843 | 0776 1825 3384 4782 6223 7839 9882 |
| 1408 3311 5387 6276 7417 8617 9881 | 0822 2209 3406 4872 6368 7872 9928 |
| 1564 3500 5515 6297 7501 8707 9893 | 0892 2258 3458 4950 6411 7914 9929 |
| 1716 3684 5712 6393 7520 8759 9939 | 0897 2487 3712 5034 6572 7951 9968 |
| 1750 3771 5722 6521 7578 8845 | 0925 2622 3730 5095 6605 8472 |
| 1995 3895 5750 6529 7704 8866 | 1049 2629 3804 5275 6646 8582 |
| 2015 4343 5810 6625 7779 9056 | 1054 2630 3860 5335 6728 8672 |
| 2126 4347 5825 6742 7859 9134 | 1209 2752 3862 5373 6858 8765 |
| 2294 4473 5904 6791 7958 9255 | 1246 2822 4048 5606 7036 8782 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:14/09/23

| SWARNALAXMI SERIES Dr No:204 | DAY - LION SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 638245 | 1st Prize Rs.50000/- 948810 |
| 2nd Prize Rs.7000/- 62344 | 2nd Prize Rs.7000/- 94102 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16747 27600 38438 49205 51113 | 15111 26464 37189 37656 48254 |
| 51619 62813 73479 84645 95573 | 49171 59673 61877 72520 83474 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0116 0214 1304 2638 2990 4274 6248 | 0122 1836 5048 5378 5525 6412 7149 |
| 8699 9042 9735 | 7433 7635 9430 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2463 3184 3195 4794 4816 5093 6199 | 2978 3238 3905 4477 5393 6004 6932 |
| 6863 8425 8655 | 7507 8296 8528 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1611 2867 4022 5911 7055 8651 | 0013 1998 3493 4458 5728 7329 8988 |
| 0122 1710 2997 4256 5940 7090 8673 | 0160 2024 3622 4540 5939 7496 8994 |
| 0172 1779 3174 4298 5985 7228 9496 | 0165 2075 3681 4544 5952 7517 9190 |
| 0302 1974 3209 4324 6200 7239 9581 | 0406 2182 3727 4718 6319 7612 9566 |
| 0478 2008 3257 4368 6309 7454 9700 | 0414 2409 3731 4963 6445 7809 9683 |
| 0607 2275 3283 4383 6362 7512 9714 | 0596 2597 3786 4970 6497 7985 9723 |
| 0734 2351 3341 4470 6380 7558 9724 | 0714 2820 3916 5144 6508 8142 9752 |
| 0757 2397 3429 4508 6472 7610 9888 | 0719 2821 3958 5192 6556 8156 9764 |
| 0788 2434 3477 4823 6481 7648 9906 | 0869 2832 4001 5207 6574 8176 9777 |
| 0846 2451 3513 4904 6640 7826 9916 | 1213 2898 4016 5260 6600 8334 9845 |
| 0964 2478 3515 5105 6672 7836 | 1287 3080 4198 5270 6966 8599 |
| 0971 2593 3624 5106 6808 8033 | 1426 3186 4205 5297 6996 8614 |
| 1013 2623 3872 5253 6890 8153 | 1427 3341 4211 5334 7281 8660 |
| 1494 2636 3896 5574 6959 8223 | 1518 3422 4304 5349 7289 8668 |
| 1556 2692 3976 5705 7044 8366 | 1834 3451 4449 5521 7309 8960 |

# టిడిపి, జనసేన పొత్తుకు సై

≫ చేసారు. వాటిని మన రాష్ట్రంలోనూ ప్రాతిపదికనే అమలు చేసారు.తప్పులు జరిగితే సందందిత వ్యక్తులను విచారించాలి.కోట్లాది రూపాలయలు ఆదాయం వచ్చే సైబరాబాద్ నిర్మించిన వ్యక్తిని రూ.371 కోట్లు అక్రమాలు జరిగాయని అభియోగం మోపి జైల్లో పెట్టడం సమంజసం కాదన్నారు. అక్రమాలు జరిగితే ఇడి కాదా విచారించాలి.ప్రభుత్వం ఎందుకు ఇలా చేస్తోంది?.ఈ కేసులు పెట్టిస్తున్న జగనే పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని ఆరోపించారు.చంద్రబాబుతో గతంలో విభేదాలున్నది కేవలం విధానపరంగానే.ఈ రోజు చంద్రబాబుపై అభియోగాలు మోపిన వ్యక్తి లాల్ బహుదూర్ శాస్త్రినా లేక వాజ్‌పేయినా అని ప్రశ్నించారు. జగన్‌పై ఈడీ అభియోగాలు మోపింది. విదేశాలకు పోవాలంటే కోర్టు అనుమతి కావాలి.జగన్ రాజ్యాంగ ఉల్లంనలకు పాల్పడుతున్నారు.ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని,వలంటీర్ల ద్వారా డేటా చోరీ చేస్తున్నాడంటే రాజ్యాంగ ఉల్లంగనే అన్నారు.రాష్ట్రంలో ఉపాధి కల్పన,అభివృద్ధి ఉందా,సిపిఎస్ రద్దు, మద్యాన్ని నిషేదించాడా,2,3 లక్షల ఉద్యోగాలిస్తానని ఎన్నికల ముందు చెప్పాడు.ఉచ్చాడా? ఏ హామీ నిలబెట్టుకోని వ్యక్తి ఉప్పుడు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నాడని,మద్యంలో మూడవ వంతు లాభం వారి ఖాతాలోకే వెళ్తుందని విమర్శించారు.ఆంతిభద్రతల గరించి ఎవరూ ప్రశ్నించకూడదా?ప్రజలకు సంబందించి అందరితో విభేదిస్తా..నన్ను రాష్ట్ర సరిహద్దుల్లో ఆపేసారు.రోడ్డు మీద తిరగకుండా ఇంట్లోనే కూర్చోవాలని కండీషన్లు పెడుతున్నారని,అధికారులు కూడా ఆలోచించుకోవాలని పవన్ సూచించారు. వైఎస్సార్సీ పాలన భరించలేకే వైఎస్సార్సీ వ్యతిరేక ఓటును చీలనివ్వనని 2021లో చెప్పా. వైఎస్సార్సీ ప్రభుత్వం పరిపాలన సరిగా చేస్తే బాలకృష్ణ,లోకేష్‌ల మధ్య ఇలా నిలబలాల్సిన పనిలేదన్నారు.నేను ఇలా నిలబడేలా వైఎస్సార్సీయే పరిస్థితులను క్రియేట్ చేసిందన్నారు.వివేకానందరెడ్డి హత్య జరిగితే అన్ని వేళ్లూ సిఎం ఇంటివైపే చూపించాయి,కానీ ఒక్కర్ని కూడా అరెస్టు చేయలేదు.వైఎస్సార్సీ నేతలు అరాచకాలు, హత్యలు చేస్తుంటూ కేసులు పెట్టడంలేదు.ముంద్రా పోర్టులో రూ.21 వేల కోట్లు విలువైన 3 వేల కేజీల హెరాయిన్ దొరికితే దాని మూలాలు విజయవాడలోని ఈసీ ట్రేడింగ్ కంపెనీలో ఉన్నాయని తేలితే ఇక్కర్ని కూడా పట్టుకోలేదన్నారు.ఆ కేసును సాక్షి మీడియా ఎందుకు బయటకు తీసుకురావడంలేదు.అందరూ పొలిటికల్ గేమ్ ఆడితే రాష్ట్రం నాశనమై,అరాచకం ప్రభలుతుందన్నారు.వైసీపీ వాళ్ళు బూతులు తిడితే మావాళ్ళు బయటకు వచ్చి నిరసన తెలిపితే మావాళ్ళపై హత్యాయత్నం కేసులు పెట్టారన్నారు.స్కిల్ డవలప్‌మెంట్ కేసులో ఫైల్‌పై చంద్రబాబు సంతకం ఉందా?రుజువు చేసారా?అధికారులను ఎందుకు భాద్యులను చేయలేదు? ఇది ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపేనని పవన్ విమర్శించారు.చంద్రబాబు అరెస్టును సంపూర్ణంగా ఖండిస్తున్నానని,ఈ ములాఖత్ ఏపీకి చాలా అవసరమని,నేను ఇప్పటికీ ఎన్డీయేలో ఉన్నా,ఎన్డీయే పెద్దలు ఏం నిర్ణయం తీసుకుంటారో తెలియదుగాని మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానని పవన్‌కల్యాణ్ అన్నారు.వైసీపీ అరాచకాలు,దోపిడీ, దౌర్జన్యాలు అడ్డుకోవాలంటే విడిగా పోటీ చేస్తే సరిపోదు. మేము విడిగా పోటీ చేస్తే దశాబ్దాల పాటు రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతుందన్నారు.నాలాంటి వాడు బయటకు రావాలంటే 2 వేల మంది పోలీసులు కావాలా,ఇక సామాన్యుడు ఎలా బ్రతుకుతాడు.ఆ దుష్టపాలనను సమిష్ఠిగా ఎదుర్కొంటామని పవన్‌కల్యాణ్ తెలిపారు.

**నేను ఈరోజు నిర్ణయం తీసుకున్నా...జనసేన, టిడిపి వచ్చే ఎన్నికల్లో కలిసే వెళ్తాయి :**

ఈరోజు నేను నిర్ణయం తీసుకున్నాను.వచ్చే ఎన్నికల్లో జనసేన,టిడిపి కలిసే పోటీచేస్తాయని,ఇది మా భవిష్యత్‌కు సంబందించిన విషయం కాదని, రాష్ట్ర భవిష్యత్‌కు సంబందించిన అంశమని జనసేనాని పవన్‌కల్యాణ్ ప్రకటించారు.బిల్‌గేట్స్,బిల్‌క్లింటన్ లాంటి వాళ్ళను రాష్ట్రానికి తీసుకువచ్చి చంద్రబాబు అభివృద్ధి చేసారని,చంద్రబాబు నేరస్తుడు కాదని, జగనే ఆర్థిక నేరగాడని, కోనసీమ ప్రాంతానికి రెండువేల మంది క్రిమినల్స్‌ను పంపించాడన్నారు.వైసీపీకి మద్దతుగా ఉండే క్రిమినల్‌ను కూడి హెచ్చరిస్తున్నా.మాగుంపులో చేరి అరాచకం చేస్తే నాజీ ఆర్మీని యూదులు వెంటబడి ఏవిదంగా బోనులోకి లాక్కొచ్చారో వైఎస్సార్సీ అరాచకాలకు మద్దతు తెలిపేవారిని కూడా అలాగే లాక్కొస్తాం.రాయి వేసేటప్పుడు మీరు అలోచించుకోండి.ఏ ఒక్కరినీ వదలం.ఏపీ భవిష్యత్ బాగుండాలనే నా ఆకాంక్ష. వైఎస్సార్సీ పాలనలో విసిగిపోయాం. రాజకీయాల్లో పట్టువిడుపు ఉంటుంది.రాజశేఖర్‌రెడి డకి అది ఉంది.చంద్రబాబు వర్తించిందే డీజీపీ, ఇతరులకు కూడా ఉంటుంది.ఇది అధికారులందరూ గుర్తించుకోవాలి.20 ఏళ్ల క్రితం జరిగిన అక్రమాలు కూడా తిరగదోడవచ్చు.జగన్ సొంత చెల్లిని,తల్లిని బయటకు పంపాడు.బాబాయ్‌ని చంపిన వ్యక్తిని వెనకేసుకువచ్చాడు.జగన్‌ను అదికారులు నమ్మితే కుక్కతోక పట్టుకుని గాదారి ఈదినట్లు ఉందన్నారు. రాష్ట్రంలో సివిల్‌వార్ జరుగుతోందని,పోలీసులు బానిసత్వంతో ఉంటే ఎవరూ ఏమీ చేయలేరని,ప్రజలే చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారని పవన్ హెచ్చరించారు.జగన్ నీకు ఇక ఆరునెలలే..జగన్ మద్దతుదారులు కూడా ఆలోచించుకోవాలి.నన్ను,చంద్రబాబు ఎంత ఆపినా మీకు ఇక ఆరునెలలే సమయం.మీకు యుద్ధమే కావాలంటే యుద్ధమే ఇస్తాం..సివిల్‌వార్ తప్పదు.జగన్‌ను నమ్ముకున్న వైసీపీ నేతలు ఆలోచించుకోవాలి.మా మద్దతు జగన్‌కు ఇవ్వాలా?వద్దా? ఆలోచించుకోవాలి.ఎ ఒక్కరినీ వదలం.ఇసుక, మైనింగ్ బెల్ట్‌షాపులతో సహా బయటకు తీసుకొస్తాం.మాజీ సీఎంను రిమాండ్‌లో పెట్టినప్పుడు మిమ్మల్ని మేమెందుకు పెట్టకూడదన్నారు.వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపి కలిసే పోటీ చేస్తున్నాయని,మాతో బిజెపి కలిసి వస్తుందని ఆశిస్తున్నామన్నారు. మాకు బిజెపి సంపూర్ణ మద్దతుంటుంది.చంద్రబాబు ఆరోగ్యం గురించి అడిగానని,మీకు ఈ పరిస్థితి రావడం బాధగా ఉందని,వ్యక్తిగతంగా నాకు మీతో ఏమీలేదని చంద్రబాబుతో నేరుగా చెప్పానన్నారు. రేపటినుండి జనసేన. టిడిపి ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్తాయని,లోకేష్,బాలకృష్ణలు కూడా వారి కమిటీలను ఏర్పాటు చేస్తారని,కలిసి పోటీచేసే అంశాన్ని బిజెపికి తెలియజేస్తామన్నారు.ప్రస్తుతం ఐక్యంగా ఏమి చేయాలో ఆలోచిస్తామని,ఏ విదంగా పోటీ చేయాలో నిర్ణయిస్తామని, మేము ప్రజల కోసమే కలుస్తున్నామని పవన్ తెలిపారు.సీఎంను,సాక్షి మీడియాను అడుగుతారా ప్రెస్‌మీట్ పెట్టండని,సీఎంను ప్రశించే పరిస్థితి ఫోర్త్ ఎస్టేట్ మీడియాకేలేదన్నారు.వఐసీపీ వాళ్ళు జంతువులు కాబట్టి సింగిల్‌గా రమ్మనండి.మేము మనుషులం కాబట్టి కలిసే వెళ్తామని పవన్ కల్యాణ్ వివరించారు.ఆయన వెంట బాలకృష్ణ,లోకేష్, జనసేన నాయకులు ఉన్నారు.

## వారం - వర్జ్యం

15-9-2023 శుక్రవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం

అమావాస్య: ఉ.7.09; ఉత్తర పూర్తి

వర్జ్యం: మ.12.54-2.41

దుర్ముహూర్తం: ఉ.8.23-9.11

మరల మ.12.27-1.16

శుభ సమయం: లేదు

రాహుకాలం: ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** గృహాలంకరణకు ప్రాముఖ్యత నిస్తారు. శుభ కార్యాలకు సంబంధించిన నిర్ణయాలు అమలు పరుస్తారు.

**వృషభం:** నిష్ణాతుల నుండి సలహాలు తీసుకుంటారు. విద్యా, వైద్య రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది.

**మిథునం:** నూతన ఫైనాన్షియల్ స్కీమ్స్‌లో సభ్యత్వం తీసుకుంటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**కర్కాటకం:** మీ భావాలను మిత్రులతో పంచుకుంటారు. భూమి, గృహ సంబంధమైన విషయాలు సానుకూలం.

**సింహం:** రహస్య వ్యూహాలు అమలు. రాజకీయ పరపతి పెంచుకుంటారు. వ్యాపార దక్షత కనబరుస్తారు.

**కన్య:** ఉన్నత స్థాయి వారి నుండి వాగ్దానాలు తీసుకుంటారు. ఖర్చులు అధికం. వాహన యోగం.

**తుల:** ప్రకటనలు లాభిస్తాయి. వ్యాపార విస్తరణకు సమాయత్తమవుతారు. వివాదాస్పదమైన అంశాలు పరిష్కారం.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. రాయబారాలు సాగిస్తారు.

**ధనుస్సు:** ఉన్నత విద్యావకాశాలు కలిసి వస్తాయి. ప్రయోజనం ఆశించి చేసే అన్ని పనుల్లో లబ్ధి పొందుతారు.

**మకరం:** పంచాయితీలు లాభించవు. కుటుంబంలో మితిమీరిన ఇతరుల జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు.

**కుంభం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించండి.

**మీనం:** సంఘసేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న దొంగలను పట్టుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రారంభోత్సవానికి సిద్ధమౌతున్న శ్రీనివాస సేతు


శ్రీనివాస సేతు తుది దశ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ హరిత

**తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబరు 14, ప్రభాత వార్త:** ఈ నెల 18వ తేది సోమవారం ప్రారంభోత్సవానికి సిద్ధమౌతున్న శ్రీనివాససేతు పనులను గురువారం పోలీస్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత పరిశీలించారు.

ఈ సందర్భంగా నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీనివాస సేతు పనులన్నింటిని పూర్తి చేసుకుని సోమవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న శ్రీనివాస సేతు తుది దశ పనులు పూర్తి చేసేందుకు అదే విధంగా ప్రారంభోత్సవం రోజున చేయాల్సిన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. అలాగే శ్రీనివాస సేతును ప్రారంభించిన అనంతరం గంగమ్మ గుడికి వెళ్లేందుకు ముఖ్యమంత్రి ప్రయాణించే రోడ్లలో పరిశుభ్రత చక్కగా ఉండాలని అన్నీ పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు, ఆప్కాస్ సంస్థ నిర్వాహకులకు కమీషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు.

ఆమెతో పాటు తిరుపతి అదనపు ఎస్పి కులశేఖర్, ఈస్ట్ డిఎస్పి సురేంద్ర రెడ్డి, ట్రాఫిక్ డిఎస్పి నరసప్ప, మున్సిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఆప్కాస్ రంగస్వామి, ఏయికామ్ ప్రతినిధి బాలాజీ పాల్గొన్నారు.


డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌కు గాడిచర్ల అవార్డును ప్రదానం చేస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

## డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్‌కు ప్రతిష్టాత్మక
# గాడిచర్ల సర్వోత్తమరావు అవార్డు ప్రదానం

**విజయవాడ.సెప్టెంబరు14, ప్రభాతవార్తప్రతినిధి:** గ్రంథాలయాలు సామాజిక చైతన్యాలయాలని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. జాతీయోద్యమ కాలంలో గ్రంథాలయాలు ప్రాముఖ్యంగా వ్యవహరించాయన్నారు. ఆంధ్రాలో గ్రంథాలయ ఉద్యమాన్ని అత్యంత ఉత్తేజ పూరితంగా ముందుకు తీసుకుని వెళ్లిన ఘనత స్వర్గీయ గాడిచర్ల సర్వోత్తమరావుదన్నారు. ఆయనను ఆంధ్రా బాలగంగాధర్ తిలక్‌గా అభివర్ణించారు. వందే మాతరం ఉద్యమంలో చురుగ్గా పాల్గొని అరెస్ట్ కావడంద్వారా ఆయనకు ఈ గుర్తింపు లభించిందన్నారు. గురువారం స్థానిక కృష్ణా విశ్వవిద్యాలయంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు 140వ జయంతిని ఆయన స్మారకార్థ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉత్తేజపూరితంగా ప్రసంగిస్తూ జాతీయవాది, సంఘ సంస్కర్త, బహుభాషా కోవిదుడు, పాత్రికేయుడు, రాజకీయవేత్త, నాటకరచయిత ఇలా బహుముఖ పాత్ర పోషించిన గాడిచర్ల ఆదర్శనీయ వ్యక్తిత్వం నేటి తరాలుకు స్ఫూర్తి కావాలన్నారు. గాడిచర్ల పేరిట ఏర్పాటు చేసిన అవార్డును అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులు, గాంధేయవాది డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌కు అందజేసారు. విశిష్ట వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి పేరట ఏర్పాటు చేసిన పురస్కారాన్ని భాషాభిమాని డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌కు అందించడం సంతోషదాయకంగా ఉందన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు కె.హేమ చంద్రారెడ్డి, గాడిచర్ల ఫౌండేషన్స్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ కల్కూరా, రావి శారద, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.జ్ఞాన మణి, రిజిస్ట్రార్ డాక్టర్ బ్రహ్మాచారి, రెక్టర్ ఆచార్య సూర్యచంద్రరావు, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ ప్రశాంతి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిఎం జగన్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు
## మంత్రి జోగిరమేశ్



**తిరుమల,సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉన్నారని, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని మంత్రి జోగిరమేశ్ అన్నారు. తప్పుచేసిన వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. గురువారం ఉదయం తిరుమలకువచ్చిన మంత్రి రమేశ్ శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# పోలేరమ్మ జాతరలో విఐపి పాసుల జారీకి స్వస్తి


కౌన్సిలర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న నేదురుమల్లి

## సామాన్య భక్తులకోసం సంచలన నిర్ణయం తీసుకున్న వైఎస్సార్సీ
## పార్టీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

**వెంకటగిరి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** అక్టోబర్ 4,5 తేదీల్లో జరగబోవు గ్రామశక్తి పోలేరమ్మ జాతరలో సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా దర్శనాలు చేయించేందుకు వీఐపీ పాసులు ఎత్తివేస్తున్నట్లు వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రపండుగగా గుర్తించినందుకు రాష్ట్రంలోనే అందరూ గుర్తించే విధంగా చేస్తామని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి జాతరలో సామాన్య భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం సక్రమంగా లేదని అందరూ తన దృష్టికి తీసుకొచ్చినట్లు చెప్పారు. వీఐపీలందరూ మంచి మనసుతో సామాన్య భక్తులకు దర్శనాలు కల్పించేందుకు సహకరించాలని తెలిపారు. భక్తులుకూడా జాతరలో సహకరించాలన్నారు. జాతరలో సాంప్రదాయబద్ధంగా చేస్తున్నట్లుతెలిపారు. జాతరలో టికెట్లుద్వారా దర్శనాలు కల్పిస్తున్నట్లుచెప్పారు. జాతర రెండురోజులపాటు ఉదయం, సాయంత్రం రెండు పూటలా తాగునీటిని విడుదల చేయాలని సూచించారు. సమావేశంలో ఛైర్‌పర్సన్ నక్క భానుప్రియ, వైస్‌ఛైర్మన్ ఉమామహేశ్వరి, బాలయ్య, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు, వైసీపీ జిల్లా కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, కౌన్సిలర్లు ధనియాల రాధా, పూజారి లక్ష్మి, గోపాలకృష్ణ, కృష్ణమూర్తి, విజయలక్ష్మి, శ్రీనివాసులురెడ్డి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# వెంకన్న సేవలో ఎల్లావేంకటేశ్వరరావు

**తిరుమల,సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** మృదంగం విద్వాంసుడు యల్లావేంకటేశ్వరరావు గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆయన ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# జగన్మోహనరెడ్డిని ప్రజలు క్షమించరు

## తెలుగునాడు అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత

**జగ్గయ్యపేట, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి చేస్తున్న కుట్రల గురించి ప్రజలు సుస్పష్టంగా తెలుసుకుంటున్నారని, తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని తెలుగునాడు అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. చంద్రబాబును నిరసిస్తూ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ పర్యవేక్షణలో జగ్గయ్యపేట పట్టణంలో గురువారం టిడిపి కార్యకర్తలు జగ్గయ్యపేట, వత్సవాయిల్లో నిరాహార దీక్ష చేపట్టారు. పట్టణంలోని విజయవాడ రోడ్‌లో గల యలమంచిలి రాఘవేంద్ర కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దీక్షా శిబిరాన్ని ఉదయం పార్టీ నాయకులు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ నేతృత్వంలో ప్రారంభించారు. సాయంత్రం దీక్షలను తెలుగునాడు అంగన్‌వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని, చట్టవిరుద్ధంగా నేడు చేస్తున్న కుట్రలు, అక్రమ కేసులకు పాల్పడుతున్న పాలకులు, అధికారులు బాధ్యతవహించాల్సి వుంటుందన్నారు.

# బిజెపి స్పందించలేదని టిడిపితో పవన్ పొత్తు

## పవన్ కల్యాణ్ మొదటి నుంచి టిడిపితో ఉన్నాడు
## గతంలో కూడా అన్ని జెండాలకు ఎదురొడ్డి పోరాడాం: మంత్రి పెద్దిరెడ్డి



**అనంతపురం, సెప్టెంబరు 14 ప్రభాతవార్త బ్యూరో :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మొదటి నుంచి టిడిపితో ఉన్నాడు. ఇప్పుడు కొత్తగా చెప్పేదేముంది. పొత్తుపై బిజెపి వాళ్లు సరిగా స్పందించలేదేమో.. ఇప్పుడు టిడిపితోనే జనసేన పొత్తు ఉంటుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేసినట్లు ఉన్నాడు. ఎన్ని జెండాలు కలిసినా మా జెండా ఒక్కటే. గతంలో కూడా అన్ని జెండాలను ఎదురొడ్డి పోరాడాం. ఇప్పుడు సినీ నటుడు బాలకృష్ణ, వాళ్ల అల్లుడు వచ్చినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీ విజయం తథ్యమని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అనంతపురంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హోదాలో జిల్లా సాగునీటి, వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జిల్లా మంత్రి ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులతో జిల్లా పరిషత్ సమావేశంలో సమీక్ష నిర్వహించారు. రాప్తాడు శాసనసభ నియోజకవర్గ సమస్యలు కూడా చర్చించారు. జిల్లా కలెక్టర్ గౌతమి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్‌తో పాటు ఎమ్మెల్యేలు ఎంపిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్‌స్కాంకు సంబంధించిన పత్రాలుపై సంతకాలు చేశారు. ఆధారాలున్నాయి. అందుకే సిఐడి పోలీసులు చంద్రబాబును అరెస్టు చేశారు అని మంత్రి తెలిపారు. గతంలో తమ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడా సచివాలయంకు ఒక్కసారి కూడా రాకపోయినా గతంలో అరెస్టు చేశారు అని చెప్పారు.

# వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు చంద్రబాబుకు ఉంటాయి

## త్వరలో జైలునుండి బయటకు రావాలని ప్రార్థించా: టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల



**తిరుమల,సెప్టెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** అహర్నిశలు ప్రజలకోసం, ప్రజల బాగోగుల కోసం ఆలోచన చేసి పరితపించే మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. స్వామివారి ఆశీస్సులు, అనుగ్రహం ఆయనపై ఉంటుందని తెలిపారు. చంద్రబాబు త్వరలో జైలునుండి బయటకు వస్తారని, స్వామివారే కరుణించాలని వేడుకున్నానన్నారు. చంద్రబాబు కోసం ప్రత్యేక పూజలు చేసినట్లు చెప్పారు. గురువారం ఉదయం తిరుమలకు వచ్చిన పయ్యావుల కేశవ్ విఐపి బ్రేక్ సమయంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# చదువుల 'గురువు'కు దండాలు, వరాలకై బాబాకు పూజలు


శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తికి హారతులిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు. కాగా పట్టణంలోని కర్నాల వీధి, మద్రాసు రోడ్డులోని షిరిడి సాయిబాబా ఆలయాల్లో బాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు చేపట్టారు. ఉదయం నుంచి ఆలయాలు భక్తులతో కిట కిట లాడగా ఆధ్యాత్మిక చింతన చోటు చేసుకుంది. గురువుకు దండాలు పెడుతూ వరాలకై భక్తులు, విద్యార్థులు మొకరిల్లారు. చదువుల రేడు గురుదక్షిణామూర్తి అంటారు. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్షేత్రపాలకుడుగా గురుదక్షిణామూర్తి వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. గురువారం ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పాఠశాలల పునఃప్రారంభం కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంత మాత్రంగానే ఉన్నారు.

**ఆకట్టుకున్న అలంకారాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్, ఎపిఆర్‌ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

# వైఎస్సార్సీలోకి నెల్లూరు నగర మేయర్ పునరాగమనం


వైఎస్సార్సీ నేతలతో మేయర్ పోట్లూరి స్రవంతి

**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 14,ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డిని శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతి, యువ నాయకులు పోట్లూరి జయవర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో మేయర్ దంపతులు భేటీ అయ్యారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మద్దతులో వైఎస్సార్సీ అభ్యర్థిగా మేయర్ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. అనూహ్య పరిణామాలతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైసీపీని వీడి టిడిపిలో చేరడంతో మేయర్ స్రవంతి సైతం వైఎస్సార్సీకి దూరంగా ఉంటూ వచ్చారు. శ్రీధర్ అన్న వెంటే తన రాజకీయ జీవితం అని బహిర్గతంగానే ప్రకటించారు. ఈ సమయంలోనే మేయర్ స్రవంతికి వైఎస్సార్సీ కార్పొరేటర్లతో వివాదాలు చెలరేగాయి. ఈ సందర్భంలోనే ఎవరి ఊహాకు అందని విధంగా మేయర్ స్రవంతి స్థానిక ఎమ్మెల్సీ సహకారంతో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిశారన్న వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఎట్టకేలకు మేయర్ స్రవంతి తిరిగి వైఎస్సార్సీ గూటికి చేరుకున్నారు.

# భక్తులకు సౌకర్యవంతంగా గ్యాలరీలు

## వాహనసేవలు వీక్షించేలా సదుపాయాలు
## సౌలభ్యంగా ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు
## గరుడసేవరోజు సంతృప్తికర వాహనదర్శనం



**తిరుమల, సెప్టెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి మూడురోజుల్లో ప్రారంభమవుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులు సౌకర్యవంతంగా వాహనసేవలవీక్షణకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటు జరిగిందని, సదుపాయాలు కల్పిస్తున్నామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ప్రతి భక్తుడు వాహనసేవలు దర్శించుకుని సంతృప్తిచెందేలా సౌలభ్యంగా ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా ఐదవరోజురాత్రి (సెప్టెంబరు 22న శుక్రవారం)జరిగే గరుడవాహనసేవ వీక్షణకు తరలివచ్చే లక్షలాదిమంది భక్తులు సాఫీగా స్వామిని దర్శించుకునేందుకు మరింత అదనపు ఏర్పాట్లు ఉంటాయన్నారు. గరుడసేవ దర్శనం కోసం ఆ రోజు పూర్తిగా ఇన్నర్‌రింగ్‌రోడ్డు, ఔటర్‌రింగురోడ్లలో వేచి ఉండే భక్తులను సుపథం, దక్షిణమాఢవీధి కార్నర్, గోవిందనిలయం ఉత్తరపశ్చిమగేట్, తూర్పుమాడ వీధి గేట్ల ద్వారా గ్యాలరీల్లోకి అనుమతిస్తామన్నారు. గరుడవాహనాన్ని 22న రాత్రి 7గంటలకు ప్రారంభించి ప్రతి భక్తుడు ప్రశాంతంగా స్వామివారి సేవను వీక్షించేలా అర్ధరాత్రి 2గంటల వరకైనా నెమ్మదిగా ముందుకు తీసుకెళతామని ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు. ఆదివారం నుండి మొదలుకానున్న వెంకన్న సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తులకు సదుపాయాలపై గురువారం తిరుమలలోని ఆలయం, మాడవీధుల్లో, గ్యాలరీలను టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహ కిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, తిరుమల అదనపు ఎస్పి మునిరామయ్య, తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డితో కలసి ఇఒ ధర్మారెడ్డి తనిఖీలుచేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 18వతేదీ నుండి 26వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యే మొదటిరోజు 18వతేదీ సోమవారం సాయంత్రం ధ్వజారోహణం, అదేరోజు సిఎం జగన్మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తున్నారన్నారు. అందుకు తగ్గట్లు భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు దర్శనం, బస, భద్రత, పారిశుధ్యం తదితర ఏర్పాట్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేపట్టినట్టు చెప్పారు. అనంతరం ఆలయం వద్దనుండి వాహనమండపం, మాఢవీధులు, బేడి ఆంజనేయ స్వామిఆలయం, సుపథం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 2 ప్రాంతాలనుతనిఖీ చేశారు.

# శ్రీవారి సేవలో తమిళనటుడు విశాల్



**తిరుమల,సెప్టెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనటుడు విశాల్ గురువారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# నేడు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం



**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం శుక్రవారం జరగనుంది. ఈ సమావేశంలో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జూలై 5వ తేదిన ఇచ్చిన అంశాలను పొందుపరచారు. 15 అంశాలతో అజెండాను అధికారులు సిద్దం చేసారు. మూడు నెలలకు సంబంధించి సభ్యుల ఆలోచనలను ఇతర అంశాలను 'టేబుల్ అజెండా'గా చేర్చనున్నారు.

**నెల నెలా జరగాల్సిన సమావేశాలు మూడు నెలలకొక మారు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో అభివృద్ధికి సంబంధించి నిర్ణయాలకు సంబంధించి నెల నెలా సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రస్తుత ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు గత సమావేశంలోనే కోరారు. అంతేకాక పలు అంశాలకు సంబంధించి, అంతర్గత బదిలీలకు సంబంధించి ధర్మకర్తల మండలి దృష్టికి తెచ్చి చేయాలని మరో తీర్మానం చేసారు. కానీ మూడు నెలల్లో ఆ తీర్మానం అమలు జరగలేదు. ఇక అధికారులు, ధర్మకర్తల మండలి మధ్య సమన్వయం లేదు. ఆలయంలో దళారుల ఆటకట్టించాలనే ఆలోచన సమావేశాలకే పరిమితమౌతున్నాయి. ఏ నెల కా నెల సమావేశాలు జరిగితే లోటు పాట్లనుచర్చించుకొనుటకు చేపట్టాల్సిన పనులపై, జరుగుతున్న పనులకు సంబంధించి చర్చించి నిర్ణయాలు తీసుకొనుటకు అవకాశం ఉంటుంది. కానీ ఛైర్మెన్ అభ్యర్థన ఇచ్చిన రెండున్నర నెలకు సమావేశం ఏర్పాటు చేయటం గమనించదగ్గ విషయం.

# జగన్ కళ్లల్లో ఆనందం చూడాలని ఆ ఇద్దరి తాపత్రయం

**హైదరాబాద్ లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌కు వెళ్లి ప్రెస్‌మీట్ పెట్టటం రాజకీయమే -సంజయ్, పొన్నవోలు చెప్పిందాంట్లో ఒక్కటీ నిజం లేదు - ఎక్కడి నుంచి ఎవరి ద్వారా చంద్రబాబుకు డబ్బులు వచ్చాయో సిఐడి, జగన్‌రెడ్డి బయటపెట్టాలి - మీడియా సమావేశంలో తెదేపా నేత ధూళిపాళ్ల నరేంద్ర సూటిప్రశ్నలు**

**అమరావతి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు, సిఐడి చీఫ్ విజయ్‌లు జగన్ సొంత పత్రిక రిపోర్లకంటే ఎక్కువగా అత్యుత్సాహం చూపుతున్నట్టుగా అన్పిస్తోంది, ఎంతో తపన పడుతున్నారని తెదేపా సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. గురువారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎక్కడో హైదరాబాద్‌లో లేక్‌వ్యూ గెస్ట్ గౌస్ నుంచి జగన్‌రెడ్డి కళ్లల్లో ఆనందం చూడటానికి వీరిద్దరూ పోటీపడి మరీ నటించారని నరేంద్ర ఎద్దేవా చేశారు.. పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, సంజయ్‌లకు హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.. సంజయ్ ప్రభుత్వ అధికారా? వైకాపా కార్యాకర్తా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు ఇమేజ్‌ను దెబ్బతీయాలన్న పాలకుల కుట్రలో భాగంగానే వీరిదనదరూ హైదరాబాద్‌లో అసత్యాలు చెప్పుకొచ్చారన్నారు.. చంద్రబాబు హయాంలో తీసుకొచ్చి ఐటి సాంకేతిక పరిజ్ఞానం వల్ల లబ్దిపొందిన యువత నిన్న హైదరాబాద్‌లో టిడిపి అధినేతను జైలుకు పంపటం అన్యాయం, అక్రమమని నిరసించారని, దాంతో ఎపి ప్రభుత్వానికి చెమటలు పట్టాయన్నారు.. దీంతో పొన్నవోలుని, సంజయ్‌ను హైదరాబాద్‌కు పంపించి, ఇక్కడ చెప్పిందే అటు ఇటు మార్చి మాట్లాడించారన్నారు.. అసత్యాలు, అవాస్తవాలు చెప్పటం నిన్న సంజయ్ వల్ల కాలేదని, ఇవాళ పొన్నవోలును అతనికి జతచేశారన్నారు. మీడియా ముందు వారు పడుతున్న బాధలు చూస్తుంటే జాలివేస్తోందన్నారు.. ఏదో పొడిచేస్తామని, 10 అంశాల మీద క్లారిటీ ఇస్తామని చెప్పినవారు ..తీరా విలేకరులు ప్రశ్నలు అడిగితే సమయానికి దుకాణం కట్టేశారన్నారు.



జీవో నెం 4లోని సమాచారం పూర్తిగా తెలుసుకోకుండా సంజయ్ తనకు అవసరమైవే చెప్పుకొచ్చారు.

జీవో నెం 4పై సంజయ్ అసత్యాలు మాట్లాడారని అన్నారు. దానిలో చాలా స్పష్టంగా పాయింట్ నెం6లో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు సంబంధించి సంతకాలు పెట్టాల్సిన డాక్యుమెంట్స్ ప్రభుత్వానికి ఇచ్చారని స్పష్టంగా పేర్కొన్నారని, ఆ సమాచారం నాలుగు కళ్లున్న సిఐడికి కన్పించలేదన్నారు. సునీత, ప్రేమచంద్రారెడ్డి గారితో కలిసి నవంబర్ 5మరియు 6, 2015లో గుజరాత్ రాష్ట్రానిన సందర్శించి అక్కడ ఈ ప్రాజెక్టు అమలవుతున్న ప్రదేశాలను సందర్శించి అక్కడి ప్రభుత్వ కార్యదర్శులతో మాట్లాడి 3 విషయాలు రాశారన్నారు.

గుజరాత్ వెళ్లిన కమిటీలో, డబ్బు చెల్లింపుల్లో ప్రేమచంద్రారెడ్డి పాత్ర సుస్పష్టం:

కానీ సంజయ్ ఎకనకడా ఆయన పేరు ఎందుకు ప్రస్తావించలేదు?

ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, డిజైన్ టెక్, సీమెన్స్ సంస్థలు కలిసి సంతకాలు చేసిన అండర్ టేకింగ్ ఒప్పందంలో డబ్బులు ఎలా ఇవ్వాలో స్పష్టంగా ఉందని, దానిలో ప్రేమచంద్రారెడ్డి సంతకం కూడ ఉందన్నారు. దానిలోసాక్షిగా గంటా సుబ్బారావు పేరు ఉందన్నారు. ఈకేసులో ఇంతకుముందు సాక్షిగా ఉన్న సుబ్బారావుని విచారించిన సిఐడి కీలకవ్యక్తి అయిన ప్రేమచంద్రారెడ్డిని వదిలేసిందన్నారు.

ఎందుకంటే ఆయన వైకాపా ప్రభుత్వంలో జగన్‌కు నమ్మిన బంటుగా పనిచేస్తున్నారు కాబట్టే అన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు మదింపు బాధ్యతను కేంద్ర ప్రభుత్వం సంస్థ అయిన సెంట్రల్ టూల్ డిజైనింగ్‌కు (సిఐటిడీ) అప్పగించారని,సదరు సంస్థను మదింపు చేయమని కోరిందని, మదింపు తర్వాత ఆ సంస్థకు ఫీజుగా రూ.30లక్షలు ప్రేమచంద్రారెడ్డే చెల్లించారని అన్నారు. దాని డైరెక్టర్ జనరల్ హోదాలో ఆయన ఇచ్చిన సర్టిఫికెట్‌ను 8 సంవత్సరాల తర్వాత కాదటే అది చెల్లుతుందా? అని అన్నారు. సిఐటీడీ సర్టిఫికెట్ తీసుకున్న, మరియు నిధులు విడుదల చేసిన ప్రేమచంద్రారెడ్డి పేరు ఎఫ్ఐఆర్‌లో లేకపోవటం, ఆ విషయాన్ని కప్పిపుచ్చుకోవటానికి సంజయ్, ప్రభుత్వ పెద్దలు పడుతున్న తంటాలు చేస్తుంటే జాలి వేస్తోందన్నారు. ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవహారాల్లో అవకతవకలు జరిగితే కంపెనీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని, భాగస్వామ్య సంస్థలకు నోటీసులివ్వాలని , అది చేయకుండా నిధులు పక్కదారి పట్టాయని చంద్రబాబు కాజేశారని చెప్పటం కక్షసాధింపు కాక మరేంటని అన్నారు. జగన్‌రెడ్డి అండతో ఏమీ లేని దానిలో నిప్పు రాజేసిన అధికారులు చివరకు అదే దావానలంలో మాడి మసైపోవటం ఖాయం అన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా 'బాబుతో నేను' రిలేనిరాహార దీక్షలు

**- జనసేన, సిపిఐ, సిపిఎం, లోక్‌సత్తా, ఎమ్మార్పీఎస్, జైభీం పార్టీలు సంఘీభావం**

**- చంద్రబాబు విడుదల కోరుతూ ప్రత్యేకపూజలు, ప్రార్థనలు**

**అమరావతి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ అధ్యక్షుడ చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక తప్పుడు కేసుతోఅక్రమ అరెస్టు చేశారని పార్టీనేతలు నినదించారు.. ప్రభుత్వ వైఖరి నియంతృత్వ పోకడిగా ఉందని, నిరసిస్తూ నిరాహార దీక్షలకు శ్రీకారం చుట్టారు. రెండో రోజు గురువారం రాష్ట్రవ్యాప్తంగా జగన్‌రెడ్డి చర్యలను నిరసించారు.. చంద్రబాబు అవినీతి చేశారని అనేందుకు ఆధారాలు లేకుండాకేసులు పెట్టిపైశాచికఆనందం పొందుతున్నారని దుయ్యబట్టారు. పిచ్చోడి చేతిలో కత్త, జగన్ రెడ్డి చేతిలో అధికారం ఒక్కటేనన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగాకాశాలు పెంపొందించటమే లక్ష్యంగా చంద్రబాబు గతంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. రెండున్నర లక్షల మందికిశిక్షణ ఇచ్చి 80వేల మంది యువత మెరుగైన ఉద్యోగాలు పొందేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా జగన్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ అనేది లేకుండా చేసి చంద్రబాబుపై కక్ష సాధింపులకు దిగటం దుర్మార్గం అని నేతలు విమర్శించారు.. అవినీతి జరిగిందని ఆరోపించే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలనే గతంలో విశాఖ వేదికగా జరిగిన పెట్టుబడి దారుల సదస్సులో తమ ఆస్తిగా చూపించారని, అంతకుముందు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఏపి అగ్రస్థానంలో ఉందని, అది తమ ఘనతే అన్నట్టు భారీ ప్రకటనలు గుప్పించుకున్నారని పేర్కొన్నారు. అపుడు అవినీతి కన్పించలేదా? అని ప్రశ్నించారు..సీమెన్స్ కంపెనీ అసలు ఒప్పందమే చేసుకోలేదంటూ నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారనితెదేపా నేతలు జగన్‌రెడ్డికి సవాల్ విసిరారు. తెదేపా చేస్తున్న దీక్షలకు జనసేన, సిపిఐ, సిపిఎం, లోక్‌సత్తా, ఎమ్మార్పీఎస్, జైభీం పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.. దీక్షా శిబిరాల వద్ద ఏర్పాటు చేసిన 'బాబుతో నేను' బోర్డుపై సంతకాలు చేసి తమ మద్దతు తెలిపారు. చంద్రబాబు జైలు నుంచి త్వరగా బయటకు రావాలని కోరుతూ, పలు నియోజకవర్గాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు.. ఈ నిరసన దీక్షల్లో పొలిట్ బ్యూరో సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, నక్కా ఆనంద్‌బాబు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బొండాఉమామహేశ్వరరావు,పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, కిమిడి నాగార్జున, పల్లా శ్రీనివాసరావు. బుద్ధా నాగజగదీశ్వరరావు, జ్యోతుల నవీన్, రెడ్డి అనంతకుమారి, కెఎస్‌జవహర్, గన్ని వీరాంజనేయులు, కొనకళ్ల సత్యనారాయణ, నెట్టెం రఘురామ్, తెనాలి శ్రావణ్‌కుమార్, జివి ఆంజనేయులు, మల్లెల రాజశేఖర్ గౌడ్,బిటి నాయుడు, బికె పార్థసారథి, మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహ యాదవ్,పులివర్తి నాని, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్ నియోజకవర్గ, మండల నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, అభిమానులు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# దుర్గమ్మకు బంగారు గొలుసు - 2 వెండి గంగాళాలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 14, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు విజయవాడకు చెందిన డా॥నోరి రామకృష్ణ శాస్త్రి కుటుంబ సభ్యులతో సహా అమ్మవారికి కానుకగా 2కేజీల 145గ్రాముల బరువు గల 2 వెండి గంగాళములను అందచేశారు. అలాగే మహారాష్ట్ర, థానే, వర్తక్‌నగర్‌కు చెందిన ఉప్పుగుంటూరి ఎల్‌డిపి శ్రీనివాస్, సునీత కుటుంబ సభ్యులతో సహా కలసి అమ్మవారికి అలంకారం నిమిత్తం 24 గ్రాముల బరువు గల బంగారు చైన్‌ను ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాటుచేసి, దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి శేషవస్త్రం, ప్రసాదములు అందచేశారు.



**– దుర్గమ్మ సేవలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు ప్రముఖ నటి జోగిని శ్యామల స్వామి అమ్మవార్ల దర్శనార్థం రాగా ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు వారికి స్వామి అమ్మవార్ల దర్శన ఏరా ్వట్లు చేసి, దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా శేషవస్త్రం, ప్రసాదములు అందచేశారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే రైళ్ల స్టాపింగ్ కొనసాగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రస్తుతం రైల్వేశాఖ నడుపుతున్నపలు రైళ్లను, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తదుపరి ఉత్తర్వులు జారీ చేఏసే వరకు ప్రస్తుం ఉన్న తాత్కాలిక స్టాపింగ్(హాల్టింగ్)లను కొనసాగిస్తున్నట్లు దక్షిణ మధ్యరైల్వే తెలిపింది. సికింద్రాబాద్–దర్భాంగా–సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 17007/08 దర్భాంగ ఎక్స్‌ప్రెస్‌లను మహారాష్ట్రలోని వడ్స రైల్వే స్టేషన్‌లోను, బిలాస్‌పూర్–చెన్నై–బిలాస్‌పూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 12851/52 బిలాస్‌పూర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మహారాష్ట్రలోని నాగ్బిర్ రైల్వే స్టేషన్‌లలో కల్పించిన తాత్కాలిక స్టాపింగ్ (హాల్టింగ్)లను తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు యదావిధిగా కొనసాగిస్తున్నట్లు రైల్వే శాఖ తమ ఆదేశాల్లో పేర్కొంది.

# దెందులూరు పంచాయతీలో రూ 1.09 కోట్లు నిధులు స్వాహా

**నిధులు దుర్వినియోగంపై సర్పంచ్ పూర్వపు పంచాయతీ కార్యదర్శికి తాఖీదు: డిపిఓ**

**ప్రభాతవార్త-ఏలూరు** ప్రజల సొమ్ము సక్రంగా వినియోగించి ప్రజలకు సేవలందించాలి ్సన సర్పంచ్,కార్యదర్శి నిధులు పక్కదారి పట్టించి స్వాహా చేశారు.ఇంటి పన్నుల రూపంలో వసూలు చేసిన సొమ్మును ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు మళ్ళించారు.ఈ వ్యవహారం కాస్త కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో విచారణలో గుట్టు రట్టయ్యింది. ఏలూరు జిల్లా దెందులూరు గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని ఏలూరు డివిజనల్ పంచాయతీ అధికారి చంద్రశేఖర్ విచారణలో తేలింది.స్పందనలో ఇచ్చిన పిర్యాదు మేరకు జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాద్ విచారణ చేపట్టమని డిఎల్పిఓ చంద్రశేఖర్ ని ఆదేశించగా సుమారు రూ 1 కోటి 9 లక్షలు రూపాయలు దుర్వినియోగం అయ్యాయని విచారణలో తేలింది.ప్రజల నుంచి వసులు చేసిన ఇంటిపన్ను నగదును ప్రభుత్వ ఖాజానాకు కట్టకుండా స్వంతానికి వాడుకున్నట్టు అలాగే గ్రామ పంచాయతీ సాధారణ నిధులను సర్పంచ్ టి యేసమ్మ దెందులూరు పూర్వపు పంచాయతీ కార్యదర్శి యెహోసువా సొంత బ్యాంకు ఖాతాలోకి బదిలీ చేసినట్టు విచారణలో గుర్తించినట్లు తెలిసింది.కాగా దెందులూరు గ్రామ పంచాయతీలో రూ 1.09,36,044 కోట్లు నిధులు దుర్వినియోగం అయ్యాయని నివేదిక కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ దృష్టికి జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాద్ తీసుకురాగా సర్పంచ్ టి.యేసమ్మకు పూర్వపు పంచాయతీ కార్యదర్శి జి యెహోషువాకు వివరణ కోరుతూ తాఖీదులు జారి చేశారు.విచారణలో సర్పంచ్ 50.02.054 లక్షలు,కార్యదర్శి రూ 59,33,990 లక్షలు నిధులు దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలింది.దీంతో సర్పంచ్ యేసమ్మ కార్యదర్శి యెహోసువా నుంచి వివరణ తీసుకుని అనంతరం శాఖాపరంగా తుది చర్య చేపట్టడం జరుగుతుందని డిపిఓ తెలిపారు.పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసి అవినీతికి పాల్పడిన వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్‌లో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన, నిర్వహణ పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని రాయలసీమ ప్రాంతం మీదుగా తిరిగే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను శుక్రవారం నుంచి రద్దు చేసినట్లు రైల్లే వర్గాలు తెలిపాయి. హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 17 వరకు రద్దు చేశారు. విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి 18 వరకు, గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి 17 వరకు, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి 18 వరకు రద్దు చేశారు. గుంటూరు– ।సికిం ద్రాబాద్–గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 15 నుంచి 17 వరకు, మెదక్–కాచిగూడ–మెదక్‌ల మధ్య తిరిగే నెంబర్ 07578/77 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 16 నుంచి 18 వరకు, మచిలీపట్నం నుంచి మంత్రాలయం వెళ్లే నెంబర్ 07067 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16న, మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 17న రద్దు చేశారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు : జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** అభివృద్ధిపథంలో అనేక పథకాలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను విశేషమైన పరిశ్రమ చేస్తున్నారని అభినందిస్తూ యూరప్ మేయర్ చేన్ చిరుసత్కారం చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎంఎల్ఏ ఉదయభాను, ఆయన తనయుడు నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకున్న చేన్ జరుగుతున్న అభివృద్ధి పనులు, విద్యావ్యవస్థను నాడు నేడు కార్యక్రమాల ద్వారా ఆధునీకరిస్తున్న పనులను గమనించానని అంటూ ప్రశంశించారు. ఆర్‌బికే సెంటర్లు, హెల్త్ సెంటర్లు, గ్రామ వార్డు సచివాలయాల ఏర్పాటు అద్భుతమన్నారు. జగ్గయ్యపేట-చిల్లకల్లు రహదారిలో కొత్తగా ఏర్పాటుచేసిన ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణం చాలా బాగుందని అభినందించారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్నారు. పట్టణంలోని 14వ సచివాలయం 30వ వార్డులో యువనేత వెంకటకృష్ణప్రసాద్‌తో కలిసి గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉదయభాను పాల్గొన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీచేశారు. మధ్యాహ్నం మండల కేంద్రమైన చిల్లకల్లులో ఏర్పాటుచేసిన సభలో కూడా కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు ఉదయభాను పంపిణీచేశారు. 30వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం అందిస్తున్న పౌష్టికాహారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం సత్ఫలితాలను ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషణ కిట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణంలో గురువారం 44వ రోజు కొనసాగిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంలో పాల్గొని భోజనాల పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమాల్లో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్ హాఫీజున్నీసా, బాజీ, పి రోశయ్య, గింజుపల్లి వెంకటరామయ్య, నర్సింశెట్టి శ్రీను, మీసాల రవికుమార్, ఉలవలపూడి అప్పారావు, జలీల్, బాలకృష్ణ, ఎన్ రామ్మూర్తి, లాలా పుండరీనాథ్, పి సంసోన్, రాజు, రంజిత్, ఎం శ్రీనివాసగౌడ్, బజారు సాయి, కాసరగడ్డ సీతమ్మ, ధారావత్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానును సత్కరించిన యూరప్ మేయర్ చేన

# కుమ్మెర నుంచే ఆరంభమైన కెసిఆర్ పతనం

**మృతి చెందిన రైతు కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** కుమ్మెర నుంచే కెసిఆర్ పతనం ఆరంభమైందని, ప్రాజెక్టుల పేరుతో రైతుల నుంచి భూములు తీసు కొని వారికి నష్టపరిహారం చెల్లించకుండా వారి చావులకు ప్రభుత్వం కారణమ వుతోందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్వాసిత రైతు ఆత్మహత్యకు కారకులు నేటి బీఆర్ఎస్ పాలకులేనని, ముమ్మాటికి ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన హత్య నేనన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో పాలమూరు ప్రాజెక్టు పరిధిలో భూములు కోల్పోయి సరైన పరిహారం అందలేదని, ఆత్మ హత్యకు పాల్పడిన రైతు అనంత అల్లోజి మృతదేహానికి నివాళులర్పించారు. డికె అరుణ మాట్లాడుతూ ఈ ప్రాంతం బాగుపడుతుందని గొప్పగా ప్రచారం చేసిన ఈ ప్రభుత్వానికి రైతులు భూములు అప్పగిస్తే వారిని గడ్డిపూస లెక్క భావించి సరైన పరిహారం ఇవ్వకుండా వారి బతుకులను రాష్ట్ర ప్రభుత్వం చిత్త చేస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులు ఆత్మహత్యలకు పాల్పడటంలో మొదటి ముద్దాయి ముఖ్యమంత్రినని ఆమె గుర్తు చేశారు. అల్లోజి కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని, హైకోర్టుకు తప్పుడు పత్రాలు సమర్పించిన అధికారులు, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. అనంతరం జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ నిర్వాసిత రైతు కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తేనే అంత్యక్రియలు జరుగుతాయని, లేదంటే ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం తన 5 ఎకరాల భూమి అవసరం ఉంటే మిగతా 14 ఎకరాలు ఎవరి కోసం లాక్కున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండ మణెమ్మ, దీలిప్‌చారి, పార్లమెంట్ కన్వీనర్ బుసిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# 24 గంటల దీక్షను విరమించిన కిషన్‌రెడ్డి


**తెలంగాణ ప్రజల హక్కులను సిఎం కెసిఆర్ కాలరాస్తున్నారు: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**కిషన్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాన్ని అభినందిస్తున్నా: ఆయనకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేసిన కేంద్ర మాజీమంత్రి ప్రకాష్‌జావ్డేకర్**

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనేక ప్రజా సమస్యలపై బిజెపి అలుపెరగని పోరాటం చేస్తుందని, కానీ పోలీసుల సహాయంతో వీటన్నింటిన సిఎం కెసిఆర్ అణచివేయాలని చూస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.నిరుద్యోగులను దగా చేసిన బిఆర్ఎస్ సర్కారుకు వ్యతిరేకంగా కిషన్‌రెడ్డి 24గంటల దీక్ష గురువారం సైతం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కొనసాగించారు. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు 24గంటల పాటు ఈ దీక్షను కొనసాగించారు. గురువారం మాజీ కేంద్ర మంత్రి ప్రకాష్ జావడేకర్ కిషన్‌రెడ్డికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా జావడేకర్ మాట్లాడుతూ కిషన్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాన్ని అభినందించారు. ఈసందర్భంగా కార్యకర్తలు చూపిన తెగువను కూడా అభినందిస్తున్నానన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తే కెసిఆర్ సర్కారుకు సమస్య ఏమిటని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి దీక్షకు కెసిఆర్ భయపడ్డారని, అందుకే పోలీసులను పంపించి దీక్షను భగ్నం చేసేందుకు కుట్ర చేశారన్నారు. వంద రోజుల సమయం ఉందని, కెసిఆర్ అవినీతి, అక్రమాలను ప్రజలకు తెలియజేసే ఉద్యమాన్ని కొనసాగిద్దామన్నారు.

అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కులను కెసిఆర్ కాలరాస్తున్నాడన్నారు. నిరసన తెలిపే హక్కు అందరికి ఉందని, కానీ తెలంగాణలో మాత్రమే నిరసన తెలిపే హక్కు లేదన్నారు. నీలాంటి అవినీతి పరులు, నీలాంటి నియంతృత్వ శక్తులను సమాజం చాలామందిని చూసిందన్నారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ముందు ఇలాంటి వారంతా కనుమరుగైపోయారని, రానున్న రోజుల్లో నీ పరిస్థితి కూడా అంతే అన్నారు. శాంతియుతంగా ధర్నాచౌక్ వద్ద 24గంటల నిరాహార దీక్ష చేస్తే మీకు కలిగిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. తొమ్మిది సంవత్సరాలుగా మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చమంటే ఎందుకు ఉలిక్కిపడుతున్నారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో కూడా ఖాళీలు ఉన్నాయన్నారు. 17 పరీక్షలు పెడితే ఆ పరీక్షలు అన్ని లీక్ అయ్యాయన్నారు. ఈ రోజు ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో టైమ్‌బౌండ్ పెట్టుకుని నెలకు 80వేల ఉద్యోగ నియమక పత్రాలను అందిస్తున్నామన్నారు. ప్రతినెల నా చేతుల మీదుగా మూడు నుంచి నాలుగు వేల మంది అపాయింట్‌మెంట్ లెటర్‌లు ఇస్తున్నాన్నారు. రైతు కూలీలు, పేదరికంలో ఉన్న పిల్లలు ఎలాంటి రెకమండేషన్‌లు లేకుండా కేవలం వారి టాలెంట్ ఆధారంగా ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారని, నాపై కెటిఆర్ అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారడన్నారు. సకల జనుల సమ్మెకు రాకుండా పారిపోయిన మీ అయ్యను అడుగు కెటిఆర్ అంటూ వ్యాఖ్యానించారు. సాగరహారంలో పారిపోయాడన్నారు. తెలంగాణ కెసిఆర్ జాగీరు కాదని, నాలుగు కోట్ల మంది ప్రజలది అన్నారు. ప్రజల ఆశీస్సులు మాతోనే ఉన్నాయన్నారు. కార్యకర్తలు, ప్రజలే నా గురువుల అన్నారు. మేము అధికారంలోకి రాగానే ఉద్యోగాల క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. యుపిపిఎస్సీ తరహాలో మెరుగైన పద్ధతుల్లో తెలంగాణలో ఉద్యోగాలను పక్కాగా నిర్వహించి నిరుగ్యోగ యువతకు ఉద్యోగాలను అందిస్తామన్నారు. యువత ఆకాంక్షల అమలులో మనసా, వాచా చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No. 64863.